RNI.No. APTEL/2014/57702

Estd.: 2000

www.voodayam.com /voodayam /Voodayam




# వుదయం




Simultaneously published from Guntur, Hyderabad, Adilabad, Khammam, Karimnagar & Warangal

సంపుటి : 11 ‖ సంచిక : 69 ‖ గుంటూరు ‖ గురువారం, మే 09, 2024 ‖ VOODAYAM Telugu Daily ‖ వెల : రూ. 1.00 ‖ పేజీలు : 12

# కౌంట్‌డౌన్ మొదలైంది



- ఏపీలో అవినీతిపరులకు పక్కా ట్రీట్ మెంట్ ఇస్తాం
- పీలేరు నియోజకవర్గం కలికిరిలో కూటమి సభలో ప్రధాని నరేంద్ర మోదీ
- డబుల్ ఇంజిన్ సర్కారుతోనే అభివృద్ధి సాధ్యమని పునరుద్ఘాటన
- ఇసుక మాఫియా వల్లే అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయింది
- రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోంది
- మాఫియా కోసం జగన్ సర్కార్ పనిచేస్తోంది
- పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం
- ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉంది
- ఐదేళ్లలో రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారు

**అన్నమయ్య**

ప్రధాని నరేంద్ర మోదీ పీలేరు నియోజకవర్గం కలికిరిలో నిర్వహించిన కూటమి సభకు హాజరయ్యారు. నా ఆంధ్రా కుటుంబ సభ్యులందరికీ నమస్కారాలు అంటూ తెలుగులో ప్రసంగం ప్రారంభించారు. తిరుపతి వెంకటేశ్వరస్వామికి భక్తిప్రపత్తులతో ప్రణమిల్లుతున్నానని తెలిపారు. వాగ్గేయకారుడు అన్నమయ్యను ప్రస్తావిస్తూ తన ప్రసంగం కొనసాగించారు. మోదీ లక్ష్యం ఆంధ్రప్రదేశ్ వికాసం అంటూ తెలుగులో నినదించారు. "అనేక రకాల ఖనిజాలు కలిగి ఉన్న నేల రాయలసీమ. ఇక్కడ గనులు ఉన్నాయి. భవ్యమైన, దివ్యమైన దేవాలయాలు ఉన్నాయి. ఇక్కడ కష్టపడి పనిచేసే రైతులు ఉన్నారు, ప్రతిభావంతులైన యువత ఉంది. పర్యాటకానికి ఎన్నో అవకాశాలున్నాయి. ఇక్కడ అనేక సమస్యలు కూడా ఉన్నాయి... ఆ సమస్యలకు హద్దే లేదు. ఇప్పుడు నేను ఇక్కడికి మీ ఆశీర్వాదం కోసం వచ్చాను. రాయలసీమను సర్వతోముఖాభివృద్ధి చేయడం నా లక్ష్యం. రాయలసీమ... రాష్ట్రానికి అనేకమంది ముఖ్యమంత్రులను ఇచ్చింది. కానీ ఇక్కడి ప్రజలకు ఏం లభించింది? ఇక్కడ అభివృద్ధి జరగనే లేదు, సాగునీరు లేదు, పరిశ్రమలు లేవు, ఇక్కడి రైతులు ఆందోళనలో ఉన్నారు, ఉద్యోగ ఉపాధి కోసం ఇతర నగరాలకు వలస వెళ్లే పరిస్థితి నెలకొంది.

## నారా భువనేశ్వరి నా సోదరి

- ఆమెను వల్లభనేని వంశీ అవమానించాడు
- గన్నవరంలో వారాహి సభలో పవన్ కల్యాణ్
- వల్లభనేని వంశీకి పొరపాటును కూడా ఓటేయొద్దన్న పవన్ కల్యాణ్
- మా ఇద్దరి మధ్య గొడవ అందంగా ఉంటుంది: గన్నవరంలో పవన్ కల్యాణ్
- చింతమనేని ప్రభాకర్ తనకు ఇష్టమైన వ్యక్తి అని వ్యాఖ్యలు
- ఆయనతో తాను గొడవపెట్టుకున్నానని వెల్లడి



**గన్నవరం**

జనసేన పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గన్నవరం ఎమ్మెల్యే వల్లభనేని వంశీపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. ఈ మధ్యాహ్నం గన్నవరంలో జరిగిన వారాహి విజయభేరి సభలో పవన్ ప్రసంగిస్తూ, వల్లభనేని వంశీకి జనసేన మద్దతుదారులు పొరపాటును కూడా ఓటేయొద్దని, అతడు ఆడవాళ్లను అవమానించే వ్యక్తి అని వ్యాఖ్యానించారు. "2014లో నేను కూటమికి మద్దతు ఇచ్చినప్పుడు ఇక్కడ వల్లభనేని వంశీ ఏం చెప్పారో నాకు గుర్తుంది. మీరు ప్రచారం చేయడం వల్ల ఎప్పుడూ ఓట్లు పడని ప్రాంతాల్లో కూడా నాకు ఓట్లు పడ్డాయి అని వంశీ మనస్ఫూర్తిగా చెప్పారు. ఆయన మంచి నాయకుడు, ప్రజలకు అండగా నిలిచే వ్యక్తి అనుకున్నాను... కానీ ఆ తర్వాత ఆయన మారిపోయారు. విభేదాలు ఎవరికుండవు? నేను కూడా చంద్రబాబుతో విభేదించాను, చింతమనేని ప్రభాకర్ తో విభేదించాను. ఎక్కడా కూడా విధానపరంగానే విభేదించాం తప్ప, అంతకుమించి వ్యక్తిగతంగా ఒక్క మాట కూడా మాట్లాడలేదు. అయితే ఎంపీ



## విదేశాలకు వెళ్లాలి... అనుమతి ఇవ్వండి

- సీబీఐ కోర్టును కోరిన సీఎం జగన్
- ఈ నెల 17 నుంచి జూన్ 1 వరకు విదేశాల్లో సీఎం జగన్ పర్యటన
- బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ వెళ్లనున్న సీఎం జగన్
- బెయిల్ నిబంధనలు సడలించాలంటూ సీబీఐ కోర్టులో పిటిషన్
- కౌంటర్ దాఖలు చేయాలని సీబీఐని ఆదేశించిన న్యాయస్థానం

## ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట...



- సస్పెన్షన్ ను కొట్టివేసిన క్యాట్
- ఏబీ వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్ ఎత్తివేయాలంటూ ఏపీ ప్రభుత్వానికి క్యాట్ ఆదేశాలు
- వెంటనే విధుల్లోకి తీసుకోవాలని స్పష్టీకరణ
- సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా ఎలా సస్పెండ్ చేశారని క్యాట్ ఆగ్రహం

## ప్రధానిపై కాంగ్రెస్ చార్జిషీట్ విడుదల



- మీడియాకు విడుదల చేసిన ఏపీసీసీ ప్రెసిడెంట్ షర్మిల
- మోదీ పూజ చేసిన అమరావతి నిర్మాణం పదేళ్లయినా పూర్తికాలేదని విమర్శ
- దేశవ్యాప్తంగా ఏటా రెండు కోట్ల ఉద్యోగాలని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని ప్రధానిపై షర్మిల ఫైర్

**గుంటూరు**

పదేళ్ల పాలనలో దేశంలోని అన్ని వర్గాల వారినీ మోదీ మోసం చేశారంటూ ఏపీసీసీ ప్రెసిడెంట్ వైఎస్ షర్మిల మండిపడ్డారు. మతం పేరుతో దేశ ప్రజల మధ్య సోదరభావాన్ని దెబ్బతీసే ప్రయత్నాలు చేస్తున్నారని విమర్శించారు. ప్రధాని మోదీ ఏపీ పర్యటన నేపథ్యంలో కాంగ్రెస్ పార్టీ తరఫున షర్మిల చార్జిషీట్ విడుదల చేశారు. ప్రధానిగా మోదీ పది ఫెయిల్యూర్లను ఎత్తిచూపుతూ దీనిని రూపొందించినట్లు చెప్పారు. తిరుమల సాక్షిగా ఇచ్చిన హామీని మరిచి ఏపీ ప్రజలను మోసం చేశారని షర్మిల



## శరీర రంగును చూసి ప్రజలను అవమానిస్తారా?

- పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఫైర్
- దక్షిణాదివారు ఆఫ్రికన్లలా ఉంటారన్న శామ్ పిట్రోడా వ్యాఖ్యలపై ప్రధాని మోదీ ఆగ్రహం
- చాలామంది ప్రజల రంగు నలుపుగా ఉంటుందని వెల్లడి
- శ్రీకృష్ణుడి రంగు కూడా నల్లగానే ఉంటుందని వ్యాఖ్య
- శరీరం రంగు ఆధారంగా ప్రజలను అవమానిస్తే సహించేది లేదని హెచ్చరిక

## యువతను నిర్వీర్యం చేసేశారు



- ఐదేళ్లలో ఆంధ్రప్రదేశ్ లో విధ్వంసం సృష్టించారు: మాజీ సీఎం చంద్రబాబు
- జగన్ ఐదేళ్ల పాలనపై చంద్రబాబు తీవ్ర విమర్శలు
- పరిశ్రమలు, అమరావతిని, పోలవరం ప్రాజెక్టును నాశనం చేశారన్న బాబు
- సచివాలయాలను తాకట్టు పెట్టేశారన్న చంద్రబాబు

**గుంటూరు**

వైసీపీ ఐదేళ్ల పాలనలో ఆంధ్రప్రదేశ్ లో విధ్వంసం సృష్టించారని ఏపీ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ఆరోపించారు. రాజధాని అమరావతిని, పోలవరం ప్రాజెక్టుని, పరిశ్రమలను జగన్ పూర్తిగా నాశనం చేసేశారని చంద్రబాబు ధ్వజమెత్తారు. ఓ టీవీ చానల్ కు ఇచ్చిన ఇంటర్వ్యూలో జగన్ పరిపాలనపై చంద్రబాబు తీవ్ర విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్ లో యువతను నిర్వీర్యం చేసేశారని ఆరోపించారు. రాష్ట్రంలో ఎన్డీయే కూటమి అధికాంలోకి రాగానే రాష్ట్రాన్ని తిరిగి గాడిలో

# సంపాదకీయం

## ఔషధాల ధరలకు రెక్కలు

పేటెంట్ నిబంధనలకు ఇటీవల చేసిన సవరణ జెనరిక్ ఔషధ ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టించింది. తద్వారా పేటెంట్ హోల్డింగ్ కంపెనీలు ఎక్కువ కాలం పాటు గుత్తాధిపత్య ధరలను వసూలు చేయడానికి వీలు కల్పిస్తుంది. స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసో సియేషన్‌తో భారత ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిన ఐదు రోజుల తర్వాత, సవరించిన నియమాలు 15 మార్చి, 2024న నోటిఫై చేయబడ్డాయి. బహుళజాతి ఫార్మా కంపెనీలు పేటెంట్ కొరకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. హుళజాతి ఫార్మాస్యూటికల్ కంపెనీలు భారతీయ మార్కెట్‌లో అధిక ధరలకు అనేక ఔషధాలను సులభతరంగా అమ్మడానికి కేంద్ర ప్రభుత్వం తన పేటెంట్ నిబంధనలను సవరించింది. పేటెంట్ అనేది కొత్తగా కనిపెట్టిన ఉత్పత్తులపై పెట్టుబడిదారీ కంపెనీలు అనుభవిస్తున్న గుత్తాధిపత్యం ఒక రూపం. ఒక ఫార్మా కంపెనీ కొత్త ఔషధం కోసం పేటెంట్ పొందినప్పుడు, ఆ ఔషధాన్ని ఉత్పత్తి చేసి విక్రయించే ఏదైనా ఇతర కంపెనీ లేదా వ్యక్తి విక్రయించిన ప్రతి యూనిట్‌కు రాయల్టీ అని పిలువబడే రుసుమును పేటెంట్ హోల్డింగ్ కంపెనీకి చెల్లించాలి. అందువలన, పేటెంట్లు పెట్టుబడిదారీ కంపెనీలు సృష్టించే ఏదైనా కొత్త ఉత్పత్తిపై గుత్తాధిపత్యాన్ని కొనసాగడానికి ఉపయోగ పడుతాయి. విపరీతమైన ధరలను వసూలు చేయడం, సమాంతర దిగుమతులను నిషేధించడం (చట్టబద్ధంగా విదేశాల్లో ఉత్పత్తి చేయబడిన పేటెంట్ ఉత్పత్తిని దిగుమతి చేసుకోవడం), ప్రత్యేకమైన లైసెన్సింగ్ ఒప్పందాల ద్వారా సరఫరాను పరిమితం చేయడం, ఆవిష్కరణలను కనిష్టంగా సవరించడం ద్వారా అసలు పేటెంట్ జీవితకాలానికి మించి పేటెంట్లను కొనసాగించడం, పేటెంట్ హోల్డర్లు తమ గుత్తాధిపత్యాన్ని నిలుపుకోవడం కోసం సాధారణంగా చూసే పద్ధతులు. ఔషధ పరిశ్రమలో, ఇటువంటి పేటెంట్ విధానాలు ఔషధ తయారీదారులు దిగుమతి చేసుకున్న మందులకు అధిక ధరను వసూలు చేయడానికి వీలు కల్పిస్తాయి. వారు జనరిక్ ఔషధాల ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టిస్తారు. ఇది దేశంలో ఔషధాల ధరలకు దారితీసే అవకాశం ఉంది. పేటెంట్ జీవితకాలం ముగిసినప్పుడు, ఇతర తయారీదారులు వారి స్వంత సాంకేతికతను ఉపయోగించి అదే ఔషధాన్ని ఉత్పత్తి చేయవచ్చు. ఇటువంటి మందులను జెనరిక్ మందులుగా సూచిస్తారు, ఇప్పుడు ఉత్పత్తిపై గుత్తాధిపత్యం ఏ ఉత్పత్తిదారుడు కలిగి ఉండనందున చాలా చవకగా ఉంటాయి. పేటెంట్ నిబంధనలకు ఇటీవల చేసిన సవరణ జెనరిక్ ఔషధ ఉత్పత్తికి అదనపు అడ్డంకులను సృష్టించింది. తద్వారా పేటెంట్ హోల్డింగ్ కంపెనీలు ఎక్కువ కాలం పాటు గుత్తాధిపత్య ధరలను వసూలు చేయడానికి వీలు కల్పిస్తుంది. స్విట్జర్లాండ్, నార్వే, ఐస్‌లాండ్, యూరోపియన్ ఫ్రీ ట్రేడ్ అసోసియేషన్‌తో భారత ప్రభుత్వం స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందంపై సంతకం చేసిన ఐదు రోజుల తర్వాత, సవరించిన నియమాలు 15 మార్చి, 2024న నోటిఫై చేయబడ్డాయి. బహుళజాతి ఫార్మా కంపెనీలు పేటెంట్ కొరకు భారత ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నాయి. భారత దేశంలోని పేటెంట్ వ్యవస్థ ఏదైనా భారతీయ పౌరుడు, ఇతర దేశాల వారు కూడా పేటెంట్ మంజూరు కాకముందే వ్యతిరేకతను దాఖలు చేయడానికి అనుమతిస్తుంది. దీన్నే 'ప్రీ గ్రాంట్ ప్రతిపక్షం' అంటారు. బహుళజాతి ఫార్మా కంపెనీలు ముందస్తు మంజూరు వ్యతిరేకతను అనుమతించడం ఇష్టం లేదు. కొత్త పేటెంట్ నియమాలు ఈ నిబంధనను గణనీయంగా తగ్గించాయి. ప్రతి సంవత్సరం సమాచారాన్ని అందించడానికి బదులుగా, పేటెంట్ పొందిన వ్యక్తి దానిని మూడు సంవత్సరాలకు ఒకసారి మాత్రమే సమర్పించాలి. ఆర్జించిన ఆదాయంపై సమాచారం ఇవ్వాలనే నిబంధన పూర్తిగా తొలగించబడింది. అలాగే ఔషధం దిగుమతి చేసుకున్నదా అనే సమాచారం ఉంది. పేటెంట్ పొందిన వ్యక్తి భారత దేశంలో పేటెంట్ పని చేసిందో లేదో సూచించే పెట్టెను టిక్ చేయాలి. ఇది తప్పనిసరి లైసెన్సింగ్‌ను మరింత కష్టతరం చేస్తుంది. పేటెంట్ నిబంధనలలో ఇటీవలి సవరణలు భారతీయ ప్రజల ఖర్చుతో బహుళ జాతి కంపెనీల లాభాలను పెంచి మన దేశంలో అవసరమైన మందుల ధరలను గణనీయంగా పెంచే అవకాశం ఉంది.

# నిషేధానికి గురైన తొలి తెలుగు చిత్రం 'రైతుబిడ్డ'




తెలుగు సినిమా చరిత్రలో ప్రభుత్వం ఆంక్షలకు, నిషేధానికి గురైన మొట్ట మొదటి చిత్రం 'రైతుబిడ్డ'. ఆ రోజుల్లో జమీందారీ వ్యవస్థకూ, విధానాలకూ వ్యతి రేకంగా ఈ చిత్రం చేయడం ఒక రకంగా పెద్ద సాహసవే. ఈ చిత్రంలో జమీందార్ల దౌర్జన్యాలను కళ్ళకు కట్టినట్టుగా చూపించారు గూడవల్లి రామబ్రహ్మం. ఆనాటి జమీందారీ గ్రామాలలో సన్న కారు రైతులు అనుభవిస్తున్న కడగండ్లను, జమీందారుల అకృత్యాలను, ఈ సినిమాలో కళ్లకు కట్టినట్టుగా చిత్రీకరించాలని, ఈ విషయంలో ఎలాంటి అవాంతరాలు ఎదురైనా తట్టుకుని నిలబడాలని రామబ్రహ్మం ధృఢ నిశ్చయం చేసుకున్నారు. ఈ వాస్తవాన్ని జీర్ణించు కోలేని జమీందారులు ఆగ్రహించి, ప్రభుత్వం మీద ఒత్తిడి తెచ్చి చివరికి ఆయా జమీందార్ల ప్రోద్బలంతో నిషేధింప చేశారు. బొబ్బిలి రాజా, వెంకటగిరి రాజా సినిమా నిర్మాత మీద పరువు నష్టం దావా వేస్తామని బెదిరించారు. తెలుగు చలన చిత్రాల్లోని కథా గమనానికి కొత్త స్ఫూర్తినిచ్చిన ఈ చిత్రంను లక్ష రూపాయలకు పైగా వ్యయంతో మద్రాసులోని ఎం.పి.పి.సి. స్టూడియో ప్రాంతంలో నిర్మించి 27-8-1939న విడుదల చేశారు. 'గూడవల్లి రామబ్రహ్మం... 'దున్నే వాడిదే భూమి', 'జమీందారీ విధానాలు పోవాలి' లాంటి అంశాలను ప్రాతిపదికగా చేసుకుని 'రైతుబిడ్డ' కథ సిద్ధం చేశారు. తాపీ ధర్మారావు నాయుడు, త్రిపురనేని గోపీచంద్‌తో కలిసి 'రైతుబిడ్డ'కు మాటలు రాశారు. కొన్ని పాటలను తాపీ ధర్మారావు, సముద్రాల రాఘవాచార్య రాశారు. మల్లాది విశ్వనాధ కవిరాజు హాస్య సంభాషణలు సమ కుర్చారు. అప్పటికే రైతు ఉద్యమం మీద పాటలు రాసిన కొసరాజు రాఘవయ్య చౌదరిని రైతు ప్రతినిధి రామిరెడ్డి పాత్రకు ఎంపిక చేశారు. ప్రముఖ రైతు ఉద్యమ నాయకులు, నెల్లూరు. "జమీన్ రైతు' వార పత్రిక స్థాపకులు నెల్లూరు వెంకట్రామా నాయుడు గేయాలను, తుమ్మల సీతా రామమూర్తి పద్యాలను కూడా ఈ చిత్రంలో రామబ్రహ్మం వినియోగించుకున్నారు. కథానాయకుడైన రైతు పెద్ద నర్సిరెడ్డి పాత్రకు బళ్ళారి రాఘవను ఎంపిక చేసుకున్నారు. ఆయన భార్య పాత్రకు ప్రముఖ రంగస్థల నటి కొమ్మూరి పద్మావతి దేవి ఎంపికయ్యారు. ఆంధ్రకేసరి' టంగుటూరి ప్రకాశం పంతులు సోదరుని కుమార్తె 14 ఏళ్ల టంగుటూరి సూర్య కుమారిని రైతు కుమార్తె పాత్రకు తీసుకున్నారు. 1939 ఆగస్టు 27న 'రైతుబిడ్డ' ఆంధ్ర దేశంలో 11 కేంద్రాల్లో విడుదలైంది. అంతకు ముందే ఆ చిత్ర ప్రదర్శనను ఆపు చేయిం చాలని కొంత మంది జమీందార్లు న్యాయస్థానం ద్వారా 'స్టే ఆర్డర్' జారీ చేయించారు. కానీ, అప్పటికే సెన్సార్ బోర్డు వారు ఆ సినిమా ప్రదర్శనకు అనుమతి ఇవ్వడంతో సినిమా విడుదలకు ఎలాంటి ఇబ్బందీ కలగలేదు. వెంకటగిరి జమీందార్లు. 'రైతుబిడ్డ' చిత్రం ప్రింట్లు కొన్నింటిని తగలబెట్టించి ప్రదర్శనలను ఆపు చేయించడానికి ప్రయత్నించ డంతో అల్లర్లు చోటు చేసు కున్నాయి. జమీందారీ వ్యవస్థలను రద్దు చేయాలని ప్రభుత్వం బిల్లు పెట్టిన కొన్నేళ్లకు ముందే రామబ్రహ్మం 'రైతు బిడ్డ'ను తీసి దర్శకుడిగా తానెంత ముందు చూపు గల వాడినో నిరూపించు కున్నారు. అందుకే మదరాసు అసెంబ్లీలో టంగుటూరి ప్రకాశంగా బిల్లు ప్రవేశ పెట్టడానికి 'రైతు బిడ్డ' సినిమా ఎంత గానో తోడ్పడిందని అప్పట్లో చెప్పుకునేవారు. 'మాలపిల్ల' సినిమాతో తెలుగు సినిమా సంగీతాన్ని ఒక మలుపు తిప్పిన భీమవరపు నరసింహారావు 'రైతుబిడ్డ'తో మరోసారి తన సత్తా చాటుకున్నారు. అలాగే జమీందారు అనుచరుడిగా రైతులను పీడించే ఖాసా సుబ్బన్న పాత్రలో ఆయన నటించారు. కొసరాజు పాటలు రాసి, నటుడుగా కూడా ఆయనకు తన పాత్రకు సంబంధించిన పాటలను తానే పాడుకున్నారు. బళ్లారి రాఘవ కీర్తిని మరింత పెంచింది ఈ సినిమా. ప్రసిద్ధ నృత్య దర్శకుడు వేదాంతం రాఘవయ్య ఈ చిత్రానికి నృత్య సారథ్యం వహించడమే కాక, దశావతార నృత్య సన్నివేశంలో నటించారు కూడా. గూడవల్లి రామబ్రహ్మం కూడా ఈ చిత్రంలో పత్రికా సంపాదకునిగా నటించారు. ప్రముఖ ఆర్ట్ డైరెక్టర్ మాగోఖలే ఈ సినిమా ద్వారానే ప్రవేశించారు. మద్రాసు ప్రావిన్స్ ప్రధాన మంత్రిగా వున్న (1930-32) బొల్లిని ముని స్వామి నాయుడికి ఈ చిత్రాన్ని అంకిత మిచ్చారు. ఆయన రైతు పరిరక్షణకు తనవంతు సహాయ సహకారాలు అంద జేశారు. కొమ్మూరి పద్మావతీదేవి చెన్నై లో 1970 మే 9 తేదీన పరమపదించారు.

రామ కిష్టయ్య సంగన భట్ల...

# సంపన్నుల సంపద దేశాభివృద్ధికి దిక్సూచా?

ప్రపంచంలో 5వ అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా సుమారు 3.75 ట్రిలియన్ డాలర్లతో గత ఏడాది 2023లో భారత్ ఆవిర్భవించింది. అంతేకాకుండా 7.2% జిడిపి వృద్ధి కనపడుతుంది అని జాతీయ, అంతర్జాతీయ సంస్థల ఆర్థిక నివేదికలు చెబుతున్నాయి. అదే సమయంలో సుమారు ముప్పై కోట్ల మందికి మూడు పూటలా తిండి లేదు అని అనేక అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ఇటువంటి పరిస్థితుల్లో ఈ ఆర్థిక అభివృద్ధి సంపన్నుల అభివృద్ధే తప్ప, సామాన్య ప్రజల అభివృద్ధి కాదని గ్రహించాలి. కానీ నేటి కేంద్ర పాలకులు ఈ సంపన్నుల అభివృద్ధే దేశాభివృద్ధిగా చిత్రీకరిస్తూ, అతి త్వరలో భారత్ 3వ ఆర్థిక వ్యవస్థగా, 500 ట్రిలియన్ డాలర్లు వ్యవస్థగా రూపాంతరం చెందుతుంది అని చెబుతూ, ఈ ఘనత అంతా మాదే అని చెప్పడం హాస్యాస్పదంగా ఉంది. ఎందుకంటే, ఏ రంగంలో కానీ, ఏ అంశంలో కానీ అంతర్జాతీయ సంస్థలు ప్రకటించే ఏ సూచిక చూసినా, భారత్ అట్టడుగు స్థాయిలో ఉండుట జరుగుతున్నది.

పాలకులు చెబుతున్న మాటలకు, 143 కోట్ల భారత ప్రజల నిజజీవితాలకు ఉన్న అంతరం ఆకాశానికి %-% భూమికి మధ్య ఉన్నంత తేడా ఉంది. ప్రపంచ స్థాయిలో వివిధ అంశాల్లో దేశం సూచికలు పరిశీలిస్తే ఇట్టే అర్థమవుతుంది. ప్రపంచ ఆర్థిక అంతరాల సూచికలో 127 స్థానంలో, పేదరికం, ఆకలి కేకల్లో 111వ స్థానం, అవినీతిలో 93 స్థానం, సంతోష సూచీలో 126, మహిళా భద్రతలో 128, లింగ వివక్షలో 108, ప్రజాస్వామ్య సూచీలో 104, నిరుద్యోగంలో 86వ స్థానంలో, ఇంకా స్థూలంగా చూస్తే మానవాభివృద్ధి సూచికలో 134వ స్థానంలో నిలిచాం. ప్రతి సంవత్సరం లక్షల సంఖ్యలో విద్యార్థులు, వ్యాపారవేత్తలు విదేశాలకు వలసపోతున్నారు. నేటికీ అనేక చోట్ల సామాజిక వివక్షలు, వికసిత్ పేరుతో విభజన రేఖలు ఉంటున్నాయి. ఇవి అన్నియు కూడా భారత సామాన్య ప్రజల ఆర్థిక, ఆరోగ్య, సామాజిక పరిస్థితులకు నిదర్శనంగా కనపడుతున్నా దేశం అభివృద్ధి చెందింది అని చెప్పటం నిలువెల్లా మోసం చేయడమే. ముఖ్యంగా 1991 నూతన సరళీకరణ ఆర్థిక విధానాలు అమలులోకి వచ్చిన తర్వాత దేశంలో ఉన్న ప్రభుత్వరంగం ధ్వంసమయ్యాయి. ప్రభుత్వాలు ప్రైవేటీకరణకు పెద్ద పీట వేస్తూ కార్పొరేట్లుకు, బడా పారిశ్రామికవేత్తలకు రాయితీలు, ప్రోత్సాహకాలు అందిస్తూ వారివారి వ్యాపారాల అభివృద్ధికి పాలకులు అండదండలు అందించడం ద్వారా కోట్లాది రూపాయలు సంపాదించారు. ఇటువంటి సంపన్నుల ఆర్థిక అభివృద్ధే దేశాభివృద్ధిగా పాలకులు చెబుతున్న మాటలు. ఈ ధనవంతులు అభివృద్ధి చెందితేనే ప్రజలకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు వస్తాయి అని నమ్మపలుకుతున్నారు. అటువంటి సందర్భాలలో ఈ పాలకుల ఏలిక ఎందుకు? దేశానికి స్వాతంత్ర్యం వచ్చిన తర్వాత 1961లో ఒకే ఒక్క (1) బిలియనీర్ భారత్‌లో ఉండగా, 2022 నాటికి 162 మంది, నేటికీ 2024 మే నెల నాటికి 200 బిలియనీర్లు భారత దేశంలో ఉన్నట్లు 'ఫోర్బ్స్' పత్రిక వెల్లడించింది. కేవలం 1% ఉన్న బిలియనీర్ల వద్ద 40% శాతం దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. మొత్తం 13,223 మంది శత కోటీశ్వరులు వద్ద దాదాపు 60% దేశ సంపద కేంద్రీకృతమై ఉంది. అదే సమయంలో మధ్య తరగతి ప్రజల వద్ద ఉన్న దేశ సంపద కేవలం 6.5% ఉండుట గమనించదగినది. అందుకే ఇటీవల 'పికెట్టి' బృందం పైవిషయాలను పరిశీలించి 'దేశ సంపద పెరిగినంత మాత్రాన ప్రజల ఆదాయం పెరిగినట్లు కాదు' అని తెలిపింది. ముఖ్యంగా కరోనా కాలంలో పోగొట్టుకున్న ఉపాధి, ఉద్యోగ అవకాశాలు నేటికీ అందరికీ అందుబాటులోకి రాలేదు. ప్రైవేటీకరణతో అనేక మంది ఉపాధి అవకాశాలు కోల్పోతున్నారు. దీనికి తోడు 'ఆర్టిఫీషియల్ ఇంటిలిజెన్స్' అన్ని రంగాల్లో చొరబడుతూ నిరుద్యోగులకు మరింత నిరాశ కలుగచేస్తున్నది. ఈ సంవత్సరం 2024 జనవరి నుంచి మే మొదటి వారం వరకు వివిధ కంపెనీలు 1,15,000 ఉద్యోగాలను టెర్మినేట్ చేసింది. భవిష్యత్తులో సేవారంగం కూడా కుదేలు అయ్యే ప్రమాదం పొంచి ఉంది. కొన్ని సంస్థలు ఇప్పటికే టెర్మినేట్, లే ఆఫ్‌లు ప్రకటిస్తున్నారు. ఇదే సమయంలో పెట్రోల్, డీజిల్, గ్యాస్ ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయి. నిత్యావసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరిగి పేద, మధ్యతరగతి ప్రజల నడ్డి విరుస్తున్నాయి. దీంతో ప్రజల కొనుగోలు శక్తి రోజురోజుకు క్షీణిస్తున్నది. ప్రజల వాస్తవ ఆదాయం పెరగడం లేదు. ప్రభుత్వాలు అందరికీ అందించవలసిన విద్య, వైద్యం కూడా అందని ద్రాక్షవలే మారింది. ప్రైవేటీకరణ భారీ ఎత్తున ఈ రెండు రంగాల్లో పెరగడం వల్ల పేద, మధ్యతరగతి ప్రజల ఆదాయంలో దాదాపు 65% వీటి కొరకే ఖర్చు పెడుతూ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడుతున్న పరిస్థితి నెలకొంది. ప్రపంచంలోనే అత్యధిక యువత ఉన్న మన దేశంలో అందరికీ ఉపాధి లేకుండా అభివృద్ధి ఎలా సాధిస్తారు అని బిలియన్ డాలర్ల ప్రశ్న! ఇకనైనా దేశాభివృద్ధి అంటే ప్రజల అందరి అభివృద్ధి అని పాలకులు గ్రహించాలి. ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలి. కార్పొరేట్ ట్యాక్స్ పెంచాలి. సంపద వికేంద్రీకరణ చేయాలి. ప్రభుత్వ రంగం సంస్థలను బలోపేతం చేయాలి. భూ పంపిణీ చేయాలి. పేదరిక నిర్మూలనకు పటిష్టమైన చర్యలు తీసుకోవాలి. ప్రజాస్వామ్య భారతంలో సంక్షేమ రాజ్యస్థాపన జరగాలి. 'సంపన్నుల సంపద దేశాభివృద్ధి కాదని, సామాన్య ప్రజల అభివృద్ధే దేశాభివృద్ధి' అని పాలకులు గ్రహించాలి. 2047 దేశ స్వాతంత్ర్యం శతాబ్ది ఉత్సవాల నాటికైనా మన స్వాతంత్ర్య సమరయోధులు, రాజ్యాంగ నిర్మాతలు ఆశించిన ప్రజాస్వామ్య, లౌకిక, సామ్యవాద దేశంగా భారత్ ఆవిర్భవించాలని ఆశిద్దాం.

## ఐక్యతకు ప్రతీక యూరోపియన్ యూనియన్..!



డా: బుర్ర మధుసూదన్ రెడ్డి

యూరోపియన్ యూనియన్ (ఈయు) పౌర సమాజం 09 మే రోజున 'యూరోప్ దినోత్సవాన్ని (యూరోప్ డే)' ఘనంగా నిర్వహించుకోవడానికి యూరోప్ దేశాలు సిద్ధంగా ఉన్నాయి. యూరోప్ ప్రాంతంలో 44 దేశాలు ఉండగా, యూరోపియన్ యూనియన్‌లో జర్మనీ, ఫ్రాన్స్, స్పేయిన్, స్వీడెన్, డెన్మార్క్, బెల్జియమ్, బగ్గేరియా లాంటి 27 దేశాలు మాత్రమే సభ్యులుగా ఉన్నారు. 2002లో ఈయూ దేశాలు 'యూరో' కరెన్సీని ఆమోదించి అమలులోకి తేవడం ఓ గొప్ప విశేషం. యూరోప్ సమాజం అనేక స్థాయిల్లో సమావేశాలు ఏర్పాటు చేసుకొని, గతాన్ని విశ్లేషించుకొని రేపటి వెలుగుల కోసం ప్రణాళికలు సిద్ధం చేసుకోవడం జరుగుతుంది. ఈయూ పార్లమెంట్, కమీషన్, ఇతర ప్రముఖ సంస్థలతో పాటు ప్రపంచ పౌరసమాజం కూడా యూరోప్ దినం పాటించుట ఆనవాయితీగా వస్తున్నది. షూమన్ డిక్లరేషన్‌కు గుర్తుగా

యూరోప్‌లో రాజకీయ ఏకీకరణ కోసం 09 మే 1950 రోజున ప్రయత్నించిన 'రాబర్ట్ షుమన్' ప్రతిపాదించిన 'షూమన్ డిక్లరేషన్'కు గుర్తుగా 09 మే రోజున 'యూరోప్ డే'గా 1985 నుంచి నిర్వహించుట జరుగుతున్నది. షూమన్ ప్రతిపాదనలతోనే 'యూరోపియన్ యూనియన్' భావన మ్నెలకెత్తింది. యూరోప్‌లోని ఫ్రెంచ్, జర్మనీ దేశాలు బొగ్గు, స్టీల్ పరిశ్రమలను ఏకం చేసి "యూరోపియన్ కోల్ అండ్ స్టీల్ కమ్యూనిటీ' నీడన చేర్చి ఉత్పత్తులు చేయడం 18 ఏప్రిల్ 1951న ప్రారంభమైంది. యూరోప్ దినం వేదికగా యూరోపియన్ సమాజం చర్చలు, ఉపన్యాసాలు, నాటికలు, కచేరీలు, వేడుకలు లాంటి పలు కార్యక్రమాలను ఏర్పాటు చేస్తారు. ఆధునిక యూరోపియన్ సమాజం ముందున్న సవాళ్ళను విశ్లేషిస్తూ, ప్రజాక్షేమం వైపుకు ప్రగతి దారులు వేయుటకు కృషి చేయటం జరుగుతుంది. 29 జూన్ 1985న యూరప్ డే, యూరోప్ పతాకం కూడా అమోదించుట జరిగింది. యూరోప్‌లో శాంతి, ఐక్యత కోసం 'యూరోప్‌లో శాంతి, ఐక్యత (పీస్ అండ్ యునిటీ ఇన్ యూరోప్)' కోసం 05 మే రోజున 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్', 09 మే రోజున 'యూరోపియన్ యూనియన్' ఆవిర్భావ ఉత్సవాలు జరుపుకుంటారు. 05 మే 1949న 'కౌన్సిల్ ఆఫ్ యూరోప్' ఏర్పడిన తరువాత 1964 నుంచి 'యూరోప్ కౌన్సిల్ దినం' నిర్వహించబడుతున్నది. యూరోప్ డే వేడుకల్లో భాగంగా బ్రెజెల్స్, స్ట్రాస్‌బర్గ్ నగరాల్లోని ఈయూ సంస్థలను (యూరోపియన్ పార్లమెంట్, కౌన్సిల్ ఆఫ్ ఈయూ, యూరోపియన్ కమీషన్, యూరోపియన్ ఎకనమిక్ అండ్ సోషల్ కమిటీ, యూరోపియన్ కమిటీ ఆఫ్ ది రీజియన్) ప్రజల సందర్శనార్థం తెరిచి ఉంచుట జరుగుతుంది. ఈయూ సభ్యదేశాలు ఆధునికత వైపుకు కలిసికట్టుగా ఐక్యతా మంత్రంతో సమగ్రాభివృద్ధి, శాంతియుత సహజీవనం దిశగా అడుగులు వేస్తూ ప్రపంచ దేశాలకు ఆదర్శంగా నిలవాలని కోరుకుందాం.

# మంగళకరమైన మాసం వైశాఖం



సంవత్సరంలో రెండవ మాసమైన వైశాఖానికి ప్రత్యేకత ఉంది. వైశాఖ మాస ప్రాతఃకాల స్నానాచరణకాక, ఈ మాసంలో ఎన్నో జయంతులు జరపడం సనాతన సాంప్రదాయంగా వస్తున్నది. వైశాఖ శుద్ధ తదియ బలరామ జయంతి, పంచమి శంకర భగవత్పాదుల జయంతి, షష్టి రామానుజా చార్యుల జయంతి, ద్వాదశి పరశురామ జయంతి, చతుర్దశి నరసింహ జయంతి, వైశాఖ పూర్ణిమ బుద్ధ జయంతి, శరభ జయంతి, కూర్మ జయంతి, వైశాఖ బహుళ విదియ నాడు నారద జయంతిలు జరుపు కోవడం జరుగుతున్నది. వైశాఖ శుద్ధ పాడ్యమి మొదలుకుని నెల రోజుల పాటు ప్రాత:కాల స్నానం, నెల రోజుల పాటు రావి చెట్టుకు నీరు పోసి ప్రదక్షిణలు ఆచరించడం పరిపాటి. శుక్ల పక్ష తృతీయ అక్ష తదియగా సుపరిచితమైనది. ఆరోజే సింహాచలపతికి చందనో త్సవం నిర్వహిస్తారు. విష్ణుపూజ, త్రిలోచన గౌరీ పూజలు తృతీయ నాడే చేయడాన్ని పురుషార్థ చింతా మణి వివరిసున్నది. అక్ష తృతీయ నాడే నూట తొంభై ఆరు వేల మానవ సంవత్సరాల త్రేతాయుగ ప్రారంభ దినమని అమాదేర్ జ్యోతిష గ్రంథం తెలుపు తున్నది. గంగానది జహ్నుముని చెవినుండి సప్తమి నాడు పుట్టినట్లు చతుర్వర్గ చింతామణి కథనం. శుద్ధ ఏకాదశి మోహిన్యేకాదశిగా, బహుళ ఏకాదశి ఆపర ఏకాదశి గా చెప్ప బడింది. బహుళ చతుర్దశి శివపూజ, సావిత్రీ వ్రతాచారణ గావిస్తారు. ఈ మాసంలోనే నరసింహ నవరా త్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు. అలాగే అక్ష తృతీయ నాడు ఆంధ్ర కర్షకులు తాటి చెట్టును కేతనంపై నిలుపు కుని, ప్రధాన సాధనమైన నాగలిని ఆయుధంగా కలిగినన బలరాముని జయంతి రోజున తమ పొలాలలో, గృహస్థులు తమ ఇళ్ళలోని పెరళ్ళలో కూర పాదులు పాతడాన్ని ఆచరిస్తారు. అవి యథా కాలాన మెలకెత్తి, భరణి, కృతిక కార్తెలలో ఎండలను తట్టుకుంటూ నెమ్మదిగా ఎదుగుతూ ముంగిళ్ళు చల్ల బడడంతో ఏపుగా ఎదిగి ఆకర్షణీయంగా కాస్తాయి. కార్తీక మాఘమాసాల తర్వాత అంతటి మహత్యాన్ని కలిగి ఉన్న పుణ్యప్రద మాసం వైశాఖం. పూర్ణిమ తిథినాడు విశాఖ నక్షత్రం ఉండడం వల్ల ఈ మాసానికి వైశాఖ మాసం అనే పేరు ఏర్పడింది. ఆద్యాత్మికత, పవిత్రత, దైవశక్తి ఉన్న నెలల్లో వైశాఖ మాసానికి ప్రత్యేక స్థానం ఉంది. వసంత ఋతువులో రెండవ మాసం వైశాఖ మాసం. 'మాధవ' మాసమని పిలువబడే వైశాఖ మాసం లక్ష్మీ నారాయణుల ఆరాధనకు చాలా ప్రసిద్ధమైనది. శ్రీ కృష్ణుడు అక్షయ తృతీయ ప్రాముఖ్యత గురించి ధర్మరాజుకు జ్ఞానోదయం చేసినట్లు పౌరాణికులు చెపుతారు. వైశాఖంలో రకరకాల వ్రతాలు ఆచరిస్తారు. వైశాఖ మాసంలో సూర్యుడు మేష సంక్రమణంలో ఉండగా ప్రాత: స్నానం చేస్తే మంచి ఫలితాలు లభిస్తాయి. వైశాఖ మాసం దాన ధర్మాలకు ఎంతో పుణ్య ప్రదమైన మాసంగా పురాణాలలో చెప్పబడింది. మహా విష్ణువు కు ప్రీతి కరమైన ఈ వైశాఖ మాసంలో తులసి దళాలతో శ్రీ మహావిష్ణువు ను లక్ష్మీ దేవితో కలిపి పూజించిన ముక్తి దాయకం. అలాగే శివునకు ఈ మాసమంతా అభిషేకం చేస్తే అది ఆధ్యాత్మిక ఆది భౌతిక ఆదిదైవిక ఇబ్బందులను తొలగించి మనశ్శాంతినిస్తుంది. ఈ మాసం లో ఏక భుక్తం, నక్తం ఉత్తమంగా చెప్పబడింది. వైశాఖ మాసం అందరు దేవతలకు పూజనీయమైనది, యజ్ఞ యాగాదులకు, తపస్సులకు, పూజాదికాలకు, దాన ధర్మాలకు అత్యధిక ఫలమిచ్చి శాంతినిచ్చి కోరికలను తీరుస్తుంది. వైశాఖంలో ఉదకుంభ దానము...నీటితో కూడిన పాత్ర లేదా కుండ దానం చేయడం, దాహం తీర్చగల చలివేంద్రములు ఏర్పాటు చేసి మంచినీరు అందించడం పుణ్యప్రదం.

# ఉదార జాతీయ వాది... మితవాది గోఖలే

స్వాతంత్ర్య సమరంలో తెరముందు కనిపించి, పోరాట యోధులుగా, త్యాగ ధనులుగా, ప్రజా నాయకులుగా చరిత్ర పుటలకు ఎక్కిన వారు కొందరైతే, సమర నేపథ్యంలో తెర వెనుక నిశ్శబ్దంగా కార్యకలాపాలు సాగించిన వారెందరో. లక్ష్యం ఒకటే స్వాతంత్ర్య సాధన. మార్గాలు, కార్యాచరణ మార్గాలు వేరు. స్వాతంత్ర్య సమరంలో నిరంతరం కదలాడుతూ, గాంధీజీ, నేతాజీ, తిలక్, లాలాలజపతి రాయ్, టంగుటూరి ప్రకాశం లాంటి యోధులు ముందు వరుసలో ఉంటే, నిశ్శబ్దంగా, నిర్మాణాత్మకంగా, ఆచరణాత్మకంగా ఉద్యమాలకు ఊపిరిపోసి, లక్ష్య సాధనలో తమ జీవితాల్ని జాతికి ధారపోసి, తెర వెనుక నిలిచిన వారెందరో... అలాంటి తెర వెనుక కార్యసాధకులలో అగ్రగణ్యులు గోపాలకృష్ణ గోఖలే. ఆయన ఆంగ్లంలో నిష్ణాతుడవడమే మాకుండా పాశ్చాత్య రాజకీయాలను అవగాహన చేసుకున్నారు. పాశ్చాత్య తత్వ శాస్త్రాన్నీ ఆకళింపు చేసుకున్నారు. భారతీయ, పాశ్చాత్య సంస్కృతుల మధ్య సమన్వయకర్తగా నిలిచిన గోపాలకృష్ణ గోఖలేను అటు శ్వేత జాతి పాలకులు, ఇటు దేశీయ అధిక సంఖ్యాక నేతలు విశ్వసించారు. అలాంటి భిన్న వ్యక్తిత్వ కారణంగానే గాంధీ, ముహమ్మద్ అలీజిన్నా లాంటి వారిని ఆకట్టుకొని, వారిని తమ రాజకీయ 'గురువు' గా భావించేలా చేసింది. గోపాలకృష్ణ గోఖలే (మే 9, 1866 - ఫిబ్రవరి 19, 1915) మహారాష్ట్ర లోని రత్నగిరి జిల్లాలోని కోట్లుక్‌లో 1886 మే 9న ఒక సాంప్రదాయిక బ్రాహ్మణ కుటుంబంలో జన్మించారు. విశ్వవిద్యాలయ స్థాయి విద్యను అభ్యసించిన తొలితరం భారతీయులలో ఆయన ఒకరు. జస్టిస్ రణడే శిష్యరికంలో భారతీయ అర్ధశాస్త్రాన్ని అభ్యసించి, పూనాలోని ఫెర్గూసన్ కళాశాలలో చరిత్ర, రాజకీయార్థ శాస్త్ర ఆచార్యునిగా చేరారు. తరువాత ఆ కళాశాల ప్రిన్సిపాల్ అయ్యారు. ఆ సమయంలోనే ఆయన పదవికి రాజీనామా చేసి భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1900 సంవత్సరంలో బొంబాయి లెజిస్లేటివ్ కౌన్సిల్ సభ్యునిగా ఎన్నికైన గోఖలేకి అక్కడ ఫిరోజ్‌షా మెహతా సహచర్యం లభించింది. 1902 లో వైస్రాయ్ కౌన్సిల్ సభ్యులయ్యారు. ఆ సమయంలో అస్తవ్యస్తతమై ఉన్న భారత ఆర్థిక వ్యవస్థ గురించి గోఖలే ఉపన్యసించిన తీరు పలువురిని ఆకట్టుకుంది. ఆయనలోని ఆర్థిక వేత్తను ప్రపంచానికి పరిచయం చేసింది. 1905 లో బెనారస్‌లో జరిగిన కాంగ్రెస్ సమావేశాల్లో అధ్యక్షుడిగా ఎన్నికైనపుడు గోఖలే చేసిన ప్రసంగం నేటికీ అత్యుత్తమ ప్రసంగాలలో ఒకటిగా కీర్తించ బడుతోంది. 1902 నుంచి 1915లో మరణించే వరకు భారత శాసన మండలి సభ్యుడిగా ఉన్నారు. గొప్ప విద్యావేత్తగాను, పార్లమెంటేరియన్ గాను ఘనమైన చరిత్ర ఉంది. 1905లో సర్వెంట్స్ ఆఫ్ ఇండియా సొసైటీని ఏర్పాటుచేశాడు. బ్రిటీష్ వారి విధానాలను తీవ్రంగా వ్యతిరేకించ కున్ననూ భారతీయులలో జాతీయతా భావాన్ని పెంపొందించ డానికి విశేష కృషిచేశారు. విదేశాలలో వున్న భారతీయుల హక్కుల సాధన పట్ల శ్రద్ధ క్రమంలో, దక్షిణాఫ్రికాలో భారతీయుల హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమించిన గాంధీ పరిచయం అయ్యారు. అలా వారి పరిచయం గురుశిష్యుల బంధంగా అభివృద్ధి చెందింది. భారతదేశంలో రాజ్యాంగ సంస్కరణల ప్రక్రియకు ఊతం అందించిన మాంటెగ్ చెమ్స్‌ఫర్డ్ చట్ట రూపకల్పనలో, బెంగాల్ విభజన జరిగిన సందర్భంలో, భారత జాతీయ కాంగ్రెస్ చరిత్రలో, బ్రిటిష్ ఇండియా చరిత్రలో గోఖలే పాత్ర ఎన్నదగినది. (1905) కాశీలో జరిగినకాంగ్రెస్ వార్షిక సభలలో విదేశీ వస్తు బహిష్కరణ వంటి కీలక నిర్ణయం తీసుకున్న సభలకు అధ్యక్షునిగా గోఖలే ఉండడం గమనార్హం.

## ఉరుకొండ మండలం ఠాకూర్ తండాలో జోరుగా కాంగ్రెస్ ప్రచారం.



ఉరుకొండ ,మే 08(వుదయం ప్రతినిధి): లివంశీచంద్ రెడ్డి గెలుపు పాలమూరు అభివృద్ధికి బాట . నాగర్ కర్నూల్ జిల్లా ఊరుకొండ మండలం ఉరుకొండ పేట గ్రామ పరిధిలో పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా జడ్చర్ల నియోజకవర్గ MLA జనంపల్లి అనిరుద్ రెడ్డి ఆదేశాల మేరకు గడపగడపకు, మరియు ఉపాధి హామీ కూలీల వద్దకు వెళ్లి ప్రచారం నిర్వహించి కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో వివరించి కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి శ్రీ. చల్లా వంశీచంద్ రెడ్డి గుర్తుకు ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరిన కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

## కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది



పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాలవెంకట్రాంరెడ్డి. నడి కూడ. మే 8 ( వుదయం ప్రతినిధి) వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా నడి కూడమండలం రాయపర్తి, పులిగిల్ల,నర్సక్కపల్లె ,చర్లపల్లి గ్రామాలలో బూతు స్థాయి పార్లమెంటు సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ,కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పరకాల మాజీఎమ్మెల్యే మోలుగురి బిక్షపతి గార్లు పాల్గొన్నారు ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ విజయానికి బూతు స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని వారికి పలు సూచనలు చేశారు

## గడపగడప టీఆర్ఎస్ ప్రచారం



ఊరుకొండ ,మే 08(వుదయం ప్రతినిధి): నాగర్ కర్నూల్ జిల్లా ఉరుకొండ మండలం.ఊర్కోండ మండలం రామ్ రెడ్డిపల్లి & బొమ్మరాశిపల్లి గ్రామంలో ఇంటింటా ప్రచారానికి వెళ్లి.మహబూబ్ నాగర్ పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీ ఎంపీ అభ్యర్థి మన్నె శ్రీనివాస్ రెడ్డిమద్దతుగా కారు గుర్తుకు ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.జిల్లా. మండల. నాయకులు కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు

## చామల కిరణ్ కుమార్ రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించాలి. దైద రవీందర్



నకిరేకల్ టౌన్ మే 8 (వుదయం విలేకరి) నకిరేకల్ పట్టణంలో పాత కాటమయ్య బజారులో భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపుకై ఇంటింటి ప్రచారంలో పాల్గొని చేయి గుర్తుకు ఓటేయాలని కోరిన.దైద రవీందర్రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు ఈ కార్యక్రమంలో. 16 వార్డు కాంగ్రెస్ పార్టీ శాఖ అధ్యక్షులు కొండ శంకర్ గౌడ్ మాజీ వార్డ్ మెంబర్ ఎండీ అమజద్ షరీఫ్, ఎస్.కె షబానా, వెంకటలక్ష్మి,నర్సింగ్ సుగుణమ్మ, నాగమణి యాసారపు నాగరాజు, యాసారపు లక్ష్మి కొండ యాదమ్మ, ఏముల వెంకులు, భోళ్ళ కేశవులు, అలుముల శ్రీకాంత్ నేరెళ్ల శంకర్ కొమ్ము పుష్పలత, ఐటిపాముల కళ్యాణి, కొండ లింగయ్య, నాయకులు కార్యకర్తలు. తదితరులు పాల్గొన్నారు.

## కలకలం రేపుతున్న గుప్త నిధుల తవ్వకాలు

లింగాల ,మే 08(వుదయం ప్రతినిధి): నల్లమల అడవి అయినా లింగాల మండల పరిధిలోని అప్పాయిపల్లి గ్రామానికి అటవీ ప్రాంతానికి రెండు కిలోమీటర్ల దూరంలో బెల్లం తిప్ప అటవీ ప్రాంతంలో కొందరు గుర్తుతెలియని వ్యక్తులు యంత్రాల సాయంతో తవ్వకాలు జరిపారు. అటవీ శాఖ ఆధ్వర్యంలో ఊట కుంటల నిర్మాణం చేపట్టిన వ్యక్తులే కొత్త నిధుల తవ్వకాలకు పాల్పడవచ్చని ఈ ప్రాంత ప్రజలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. ఈ విషయంపై ఎఫ్ఆర్ఓ వీరేశాన్ని వివరణ కోరగా అక్కడి సిసి కెమెరాలను పరిశీలించి తవ్వకాలకు పాల్పడిన వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకుంటామన్నారు.

## మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకముకు సౌకర్యాలు పెంచి వ్యవసాయ రంగానికి వర్తింప చేయాలి.

బయ్యారం ,మే 08(వుదయం ప్రతినిధి): అఖిలభారత ప్రగతిశీల వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ఈజీఎస్ పనులపై బయ్యారం మండలం బయ్యారం గ్రామం, చెన్నంగల గడ్డ, కట్టు గూడెం, చర్లపల్లి, గ్రామాల్లో జిల్లా ప్రతినిధి బృందం సర్వే నిర్వహించింది. ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు కామ్రేడ్ బండపల్లి వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఆనాడు మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రిగా ఉన్నప్పుడు గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ సీజన్ లేనప్పుడు వ్యవసాయ కూలీలకు,




ఇతర కార్మిక వర్గానికి పని లేక అర్ధాకలితో ఉండటం చూసి ఈ పథకాన్ని అమలులోకి పెట్టడం జరిగింది. ఆనాడు సుమారు లక్ష కోట్లతో ఈ పథకానికి నిధులు కేటాయిస్తే ఈనాటి బిజెపి మోడీ ప్రభుత్వం 60 వేల కోట్లకు నిధుల్ని కుదించటం జరిగింది. క్రమేపి ఈ పథకాన్ని రద్దు చేసే కుట్ర బిజెపి ప్రభుత్వం చేస్తున్నది. అని అన్నారు. సంఘం జిల్లా ఉపాధ్యక్షుడు రాష్ట్ర కమిటీ సభ్యుడు కామ్రేడ్ ఉమ్మ గాని సత్యం మాట్లాడుతూ ఈ పథకాన్ని 200 రోజులకు విస్తరించాలన్నారు. అలాగేపని ప్రదేశంలో కూలీలు ఎండకు తాళలేక పోతున్నారు. వారికి టెంట్ సౌకర్యంతో పాటు మంచినీరు, మజ్జిగ ప్యాకెట్లు, అనుభవజ్ఞులచే మెడికల్ కిట్టును కూడా అందుబాటులో ఉంచాలన్నారు. అకౌంట్లు మారిన వారికి, బకాయి ఉన్నవారికి తక్షణమే చేసిన పనికి బిల్లులు చెల్లించాలన్నారు. ఈపథకాన్ని కేంద్ర ప్రభుత్వం రద్దు చేసే కుట్రను అడ్డుకోవాలంటే వచ్చే ఎన్నికల్లో బిజెపి ప్రభుత్వానికి ఓటు వేయకుండా ఓడించాలన్నారు. సిపిఐ (ఎంఎల్) మాస్ లైన్ బయ్యారం మండల కార్యదర్శి బిల్లా కంటి సూర్యం మాట్లాడుతూ పనిలో కొలతలు లేకుండా రోజు కూలి 600 రూపాయలు చెల్లించాలని,ప్రమాదంలో గాయపడ్డ వారికి పది లక్షల ప్రమాద జీవిత పథకాన్ని వర్తింపజేయాలని, అలాగే చనిపోతే 50 లక్షల ఇవ్వాలని అన్నారు.

## అబద్ధపు హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ కు ఓటుతో బుద్ధి చెబుదాం..

- కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు మోసపోవద్దు.
- ఖమ్మం నగరం 22 వి డివిజన్ లో గడపగడపకు బిజెపి విస్తృత ప్రచారం

ఖమ్మం వే 08 )వుదయం ప్రతినిధి):ఖమ్మం నగరం 22వ డివిజన్ లో బీజేపీ ఇంచార్జ్ బండ్ల రీగన్ ప్రతాప్ ఆధ్వర్యంలో గడపగడపకు విస్తృత ప్రచారం నిర్వహించారు . ఈ ప్రచార కార్యక్రమంలో పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు గెలుపు కోసం విస్తృతంగా ప్రచారం నిర్వహించడం జరిగింది .



ఈ ప్రచార కార్యక్రమంలో మాజీ రైల్వే బోర్డు మెంబర్ మట్టా దుర్గాప్రసాద్ రెడ్డి పాల్గొని ప్రసంగించారు. ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ గద్దెనెక్కిందని, కాంగ్రెస్ కల్లబొల్లి మాటలకు మోసపోవద్దని ఆయన సూచించారు. అభివృద్ధికి ఆటంకమే కాంగ్రెస్ పార్టీ అని, అవినీతికి అక్రమాలకు అబద్దాలకు మోసాలకు పుట్టినిల్లు కాంగ్రెస్ పార్టీ అని ఆయన ఎద్దేవా చేశారు. అవినీతికి కవల పిల్లలు కాంగ్రెస్ టిఆర్ఎస్ పార్టీలని ఆయన దుయ్య బట్టారు. ఈ కార్యక్రమంలో ఓబిసి రాష్ట్ర నాయకులు దొంతు జ్వాల నరసింహారావు స్థానిక డివిజన్ నాయకులు రామకృష్ణ , త్రివేణీ తదితరులు బిజెపి నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పెద్ద సంఖ్యలో ప్రచారంలో పాల్గొన్నారు.

## ఎటు చూసినా ప్రభం "జనం"

ఖమ్మం మే 08( వుదయం ప్రతినిధి):ప్రధాన రహదారులన్నీ జనంతో నిండాయి. కూడళ్ళ లో సందోహ%శీ% నెలకొంది. రొడ్లెంట నిల్చొని, డివైడర్లు ఎక్కి, డాబాలపై ఉండి.. సినీ హీరో వెంకటేష్ ను చూడడం కోసం.. అంతటా బారులు తీరారు. ఎటు చూసినా జనమే కనిపించారు. కాంగ్రెస్ ఖమ్మం లోక్ సభ అభ్యర్థి రఘురాం రెడ్డి భారీ మెజారిటీని కాంక్షిస్తూ.. రాష్ట్ర రెవెన్యూ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, రాజ్యసభ సభ్యురాలు రేణుకా చౌదరి తో కలిసి మంగళవారం రాత్రి ఖమ్మంలో రోడ్ షో ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించారు. మొదటి నుంచీ కుటుంబ కథా చిత్ర నాయకుడిగా పేరొ%శీ%దిన విక్టరీ వెంకటేష్ వస్తున్నాడని తెలిసి.. నగర ప్రజలతోపాటు, సమీప గ్రామాల నుంచి కూడా తండోపతండాలుగా తరలివచ్చారు. ఖమ్మం



మయూరి సెంటర్ నుంచి మొదలైన రోడ్ షో జెడ్పీ సెంటర్, ఇల్లెందు క్రాస్ రోడ్ మీదుగా ఐటీ హబ్ వరకు కొనసాగింది. ఈ క్రమంలో తొలి నుంచి.. చివరి వరకు దారి పొడుగునా కిక్కిరిసిన జనం ఘన స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి శీనన్న భారీ చిత్రాల ఫ్లెక్సీలతో అలంకరించిన.. ట్రాక్టర్ల ప్రభ బండ్లు ముందుకు సాగుతూ.. అందరినీఆకట్టుకున్నాయి.స్వచ్ఛందంగా తరలివచ్చిన మహిళలు, యువతులు రెట్టించిన ఉత్సాహంతో ముందుకు సాగారు. ఈ సందర్భంగా అందరినీ సినీ హీరో వెంకటేష్ ఆప్యాయంగా పలకరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. భద్రాచలం లో రామయ్య ఉన్నారని, ఖమ్మం ఎంపీ స్థానం పరిధి ప్రజల అభివృద్ధి కోసం పోటీలో ఉన్న రఘురామయ్య అండగా నిలుస్తారని అన్నారు. ప్రజాసేవ కోసం పోటీ చేస్తున్న రఘురాం రెడ్డిని గొప్ప మెజారిటీతో గెలిపించాలని కోరారు.

## రిజర్వేషన్లను ఎత్తేస్తే దేశం అగ్నిగుండమే..

**అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా**
**మా మనుగడ ప్రశ్నార్థకం అయితే మానవ బాంబులమవుతాం**
**నినదించిన బీసీ ల అఖిలపక్ష సమావేశం**



హైదరాబాద్ మే 8 : బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ అధ్యక్షతన "రాజ్యాంగ రక్షణ- రిజర్వేషన్ల పరిరక్షణ" పై అఖిలపక్ష సమావేశం జరిగింది. ఈ కార్యక్రమానికి పెద్దఎత్తున జాతీయ పార్టీలతోబాటు ప్రాంతీయ పార్టీల నాయకులు , విద్యార్థి నాయకులు రాజ్యాంగ నిపుణులు, మేధావులు, ఉద్యమకారులు , వివిధ సంఘాల నాయకులు పాల్గొన్నారు. ప్రముఖ జర్నలిస్టు తులసి శ్రీమాన్ ఈ కార్యక్రమానికి సంధాన కర్తగా వ్యవహరించారు.అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా అనే అంశం పై వివిధ పార్టీల కు చెందిన నేతలు మాట్లాడారు..రిజర్వేషన్ల ఎత్తివేత ఆరోపణలపై ప్రధాని స్పష్టత నివ్వాలి అనే విషయం పై వక్తలు మాట్లాడారు రాజ్యాంగాన్ని రద్దు చేస్తారన్న చర్చను ప్రతిపక్షాలు నేడు జాతీయవ్యాప్తంగా కొనసాగిస్తున్న నేపథ్యంలో బీసీ ఎస్సీ ఎస్టీలు ఆందోళన చెందుతున్నారనీ ఈ అంశంపై స్పష్టత ఇవ్వాల్సిన బాధ్యత కేంద్ర ప్రభుత్వంలో అధికారంలో ఉన్న బిజెపి పైన ఉన్నదని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేశ్ ప్రధాని మోదీని అప్పీల్ చేసారు.. రిజర్వేషన్లను ఎత్తేస్తే దేశం అగ్నిగుండం అవుతుందన్నారు..అట్టడుగు వర్గాలకు రాజ్యాంగ ఫలాలు అందకముందే రిజర్వేషన్లను ఎత్తేస్తే ఎలా అని ప్రశ్నించారు.. అట్టడుగు వర్గాల అవకాశాల్ని హరిస్తే చూస్తూ ఊరుకోమన్నారు ..మా మనుగడ ప్రశ్నార్థకం అయితే మానవ బాంబులమవుతామన్నారు.రాజ్యాంగం ద్వారా సిద్ధించాల్సిన రిజర్వేషన్ ఫలాలు నేటికీ బీసీలకు పూర్తిస్థాయిలో చెందకుండానే రిజర్వేషన్లను ఎత్తేయడం అమానుష చర్యగా అభివర్ణించారు. నేడు అస్తవ్యస్థంగా కొనసాగుతున్న రిజర్వేషన్ వ్యవస్థ వలన దేశంలోని బీసీలు ఎస్సీలు ఎస్టీలు పెద్ద ఎత్తున నష్టపోతున్నారని దాసు సురేశ్ ఆవేదన వ్యక్తం చేశారు.. బీసీలకు చట్టసభల్లో రిజర్వేషన్లు దక్కాల్సి ఉన్నా, మహిళా రిజర్వేషన్లలో బీసీ మహిళలకు సబ్ కోటా చెందాల్సి ఉన్నా ఇవేవీ అమలుకాకుండానే కేవలం అగ్రవర్ణాలకు మాత్రం %జుఔ% రిజర్వేషన్లను అమలు చేయడం ద్వారా బీసీలకు తీవ్రమైన నష్టం వాటిల్లుతున్నదని స్పష్టం చేసారు..బీసీల కంటే తక్కువ మార్కులు వచ్చిన అగ్రవర్ణ పేదలకు అలవోకగా నీట్,ఐఐటి,యూపీఎస్సీ లాంటి పరీక్షల్లో ఉద్యోగ నియామకాల్లో లబ్ధి చేకూరుతున్న విషయాలను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శాస్త్రీయంగా, సంఖ్యా పరంగా మాజీ ఎమ్మెల్యే , మినరల్ కార్పొరేషన్ చైర్మన్ ఈరావత్రి అనిల్ వివరించారు. తదనంతరం ఎంపీ అనిల్ కుమార్ యాదవ్, మాజీ ఎంపీ రాపోలు ఆనంద భాస్కర్ , రాజ్యాంగ నిపుణులు జస్టిస్ చంద్ర కుమార్ , ప్రముఖ రాజనీతి విశ్లేషకులు ప్రొఫెసర్ హరగోపాల్ , మాజీ బీజేపీ ఎమ్మెల్యే వన్నాల శ్రీరాములు, మాజీ కాంగ్రెస్ ఎమ్మెల్యే ఇరావత్రి అనిల్, సమాజ్వాదీ పార్టీ తెలంగాణ అధ్యక్షులు ప్రొఫెసర్ సింహాద్రి , సీపీఐ పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు బాలమల్లేష్ ,మాజీ ఎంబీసీ చైర్మన్ తాడూరి శ్రీనివాస్ , సామాజిక వేత్త వీజీఆర్ నారగొని, ప్రొఫెసర్ గాలి వినోద్, బీసీ రాజ్యాధికార సమితి మహిళా అధ్యక్షురాలు బోనం ఊర్మిళ ,హైదరాబాద్ యూనివర్సిటీ విద్యార్థి నాయకులు కిరణ్, ఉస్మానియా యూనివర్సిటీ నాయకులు బీజేపీ నాయకులు ఎనుగంటి రాజు , సిహెచ్ భద్ర, బీసీ రాజ్యాధికార సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు భండారు పద్మావతి ,, బీసీ నాయకులు జక్కే వీరస్వామి , సేనాపతి తదితరులు పాల్గొన్నారు..

## ఆరూరి రమేష్ ఫ్లెక్సీ చింపినకాంగ్రెస్ కార్యకర్తలు:



నడి కూడ మే 8 ( వుదయం ప్రతినిధి) వరంగల్ పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో భాగంగా నడికూడ మండలం వరి కోల్ గ్రామంలో బిజెపి అభ్యర్థి ఆరూరి రమేష్ ప్రచార రథం తిరుగుతుండగా కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకొని ఆరూరి రమేష్ ఫ్లెక్సీని చింపేశారు దీంతో కాంగ్రెస్ బిజెపి కార్యకర్తల మధ్య వాగ్వాదం చోటు చేసుకుంది. బిజెపి పార్టీ ప్రచారంలో కొందరు కాంగ్రెస్ కార్యకర్తలు అడ్డుకుంటూ చిల్లర పనులకు దిగజారుతున్నారని ఎన్నికల కోడునుఅతిక్రమించిన కణాల మధుకర్ పై తగు చర్యలు తీసుకోవాలని బిజెపి మండల అధ్యక్షుడు గోగులరాజిరెడ్డి పరకాల పోలీసులకు ఫిర్యాదు చేశారు వారి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసినట్టు ఎస్సై రమేష్ తెలిపారు

## పుట్టినరోజు వేడుకలలో హాజరైన చిన్నారిని ఆశీర్వదించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



రాయపర్తి మే 8 (వుదయం ప్రతినిధి): మండలం మైలారం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ జిల్లా ఉపాధ్యక్షులు గబ్బెట బాబు మనుమరాలు గబ్బెట పన్ని ప్రథమ పుట్టినరోజు వేడుకలలో ముఖ్యఅతిథిగా పాలకుర్తి నియోజకవర్గ శాసన సభ్యురాలు మామిడాల యశస్వినిరెడ్డి ఝాన్సీ రెడ్డి హాజరై చిన్నారి తో కేక్ కట్ చేసి మిఠాయి పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు జాటోత్ హమ్యా నాయక్, మండల పార్టీ అధ్యక్షులు ఈదులకంటి రవీందర్ రెడ్డి, మాచర్ల ప్రభాకర్, రెంటాల గోవర్ధన్ రెడ్డి, సిరికొండ కృష్ణారెడ్డి, ఉల్లెంగల యాదగిరి,మచ్చ నిలయ్య, లేత ఆకుల యాదవ రెడ్డి, మల్యాల నర్సింహమూర్తి ,కోతి కళ్యాణ్, ఎల్లారెడ్డి, చిర్ర శ్రీధర్, చెడుపాక యాకయ్య, చిర్ర రామ్మూర్తి,సత్తూరి నాగరాజు, కందుకూరి రవి, జలగం యాకయ్య, దేదవత్ రామ , గాడి పెల్లి సారయ్య తదితరులు పాల్గొన్నారు.

## కొప్పుల ఈశ్వర్ కు ఓటు వేయాలని ప్రచారం



జయశంకర్ భూపాలపల్లి మే 8(వుదయం ప్రతినిధి) పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పు ఈశ్వర్ కు ఓటు వేయాలని బిఆర్ఎస్ పార్టీ మహిళా విభాగం నియోజకవర్గ ఇన్చార్జ్ కేదారి గీతాబాయి పలిమేల మండలంలో బుధవారం ప్రచార కార్యక్రమం నిర్వహించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ టిఆర్ఎస్ పార్టీ మంథని నియోజకవర్గ ఇన్చార్జ్ పెద్దపెల్లి జిల్లా జడ్పీ చైర్మన్ పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు పలిమేల మండలంలోని పంకెనా, మోదేడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించినట్లు తెలిపారు బిఆర్ఎస్ పార్టీ నుండి ,పెద్దపల్లీ పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ ని భారీ మెజారిటీతో గెలిపించాలని ప్రజల కోరారు

## ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాసమ్యాన్ని కాపాడాలి

**రాచకొండ టాస్కోర్స్ అడిషనల్ డిసీపీ నంద్యాల నరసింహ రెడ్డి పిలుపు**



మెదక్ మే 8 ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాసమ్యాన్ని కాపాడాలని రాచకొండ టాస్కోర్స్ అడిషనల్ డిసీపీ నంద్యాల నరసింహ రెడ్డి కోరారు. మంగళవారం హైదరాబాద్ నుండి 100 కిలోమీటర్ దూరం లో గల తన స్వగ్రామానికి చెందిన మెదక్ రెవెన్యూ డివిజన్ కార్యాలయం లో పోస్టల్ బ్యాలెట్ ద్వార తన ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును వినియోగించుకుని ప్రజాసమ్యాన్ని కాపాడాలని కోరారు

## అకాల వర్షంతో పశమనం

లింగాల ,మే 08(వుదయం ప్రతినిధి): మండల కేంద్రమైన పరిసర గ్రామాల్లో మంగళవారం బుధవారం తెల్లవారుజామున ఉరుములు మెరుపులతో వర్షం కురిసింది. గత కొన్ని రోజుల నుంచి వేసవి ఎండల ఉష్ణోగ్రతలతో తల్లడిల్లిన ప్రజలకు వర్షంతో కొంత పశమనం కలిగింది. భారీ స్థాయిలో ఈదురుగాలులు ఈయటం వల్ల విద్యుత్ సరఫరాకు అంతరాయం తలెత్తింది. ఈ గాలులతో మామిడి చెట్లకు ఉన్న మామిడి పండ్లు పూర్తిగా రాలడంతో మామిడి రైతులు తీవ్ర నష్టాన్ని చవి చూడడం జరిగింది. ఈ అకాల వర్షాలకు దెబ్బతిన్న ఇండ్లకు పంటలకు ప్రభుత్వం ఆర్థికంగా సహాయాన్ని అందించాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

# అమలు చేయని హామీలతో ప్రజలను మభ్యపెడుతున్న పాలకవర్గాలు.

- వామపక్ష సామాజిక శక్తులను బలపరచాలి.
- ఎంసిపిఐ(యు) మద్దతు తెలిపిన అభ్యర్థులకు ఓటెయ్యాలి.
- నియోజకవర్గ విస్తృత సమావేశంలో ఎంసిపిఐ(యు) జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్.



నర్సంపేట ,మే 08(వుదయం ప్రతినిధి): నర్సంపేట పట్టణంలోని ఎం సి పి ఐ యు పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ విస్తృత సమావేశంలో జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ మాట్లాడుతూ ఎన్నికలలో లబ్ధి పొందేందుకు అమలు చేయని హామీలను గుప్పించి ప్రజలను మభ్యపెట్టి అధికారం చేపట్టాక ప్రజలపై సవారి చేస్తూ ప్రజాస్వామ్యాన్ని అపహస్యం పాలు చేస్తున్న పాలకవర్గాల అభ్యర్థులను ఓడించాలని, బిఎల్ఎఫ్, ఎంసిపిఐ(యు) బలపర్చిన అభ్యర్థులను ఆదరించి ఓటేయాలని తద్వారా వామపక్ష సామాజిక శక్తులను బలపరచాలని పిలుపునిచ్చారు. ఈరోజు భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య) నర్సంపేట నియోజకవర్గ స్థాయి ముఖ్య కార్యకర్తల సమావేశం కామ్రేడ్ కలకోట్ల యాదగిరి అధ్యక్షతన నర్సంపేటలోని ఓంకార్ భవన్ లో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన పెద్దారపు రమేష్ మాట్లాడుతూ కేంద్రంలోని ప్రభుత్వం గతంలో ఇచ్చిన హామీలను విస్మరించి కొత్త హామీలతో ప్రజలను ఇబ్బందుల పాలు చేసేందుకు ప్రయత్నిస్తున్నదని అలాగే బిజెపికి ప్రత్యామ్నాయం కాంగ్రెస్ అంటూ పాత పద్ధతుల్లోనే పెట్టుబడుదారి పాలనకు బాటలు వేస్తున్నారని ఇలాంటి పరిస్థితుల్లో భవిష్యత్తులో వామపక్ష పార్టీలు సామాజిక శక్తులు ఐక్యంగా సమస్యల పరిష్కారం కోసం ఐక్యంగా ముందు సాగాలని తద్వారా ఎర్రజెండా ఉనికి నిలబడి భవిష్యత్తుకు బాటలు వేస్తుందని అందులో భాగంగా మహబూబాబాద్ పార్లమెంటు స్థానానికి ఎంసిపిఐ(యు) మద్దతు పోటీ చేస్తున్న ఆదివాసి ప్రజా సంఘాల నాయకుడు మాజీ ఎమ్మెల్యే మాజీ ఖమ్మం జడ్పీ చైర్మన్ వివాద రహితుడు చందా లింగయ్య గారి కత్తెర గుర్తుకు ఓటు వేసే విధంగా పార్టీ శ్రేణులు కృషి చేయాలని విస్తృత ప్రచారం నిర్వహించాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు కుసుంబా బాబురావు, నాగెల్లి కొంరయ్య, యూపీఎస్ఎం రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, పార్టీ డివిజన్ కార్యదర్శి మహమ్మద్ రాజా సాహెబ్, సహాయ కార్యదర్శి కొత్తకొండ రాజమౌళి, జిల్లా కమిటీ సభ్యులు జన్ను రమేష్, దామ సాంబయ్య, డివిజన్ కమిటీ సభ్యులు కుక్కల యాకయ్య, బండారి మల్లేష్, మోటం సురేష్, పెరబోయిన అయిలోని రాఘవయ్య, స్వరూప, ప్రమీల, రాజేష్, కాజా, దేవమ్మ, సుభద్ర, జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాసేవ అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆదరించాలే

## జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్



జయశంకర్ భూపాలపల్లి మే 8(వుదయం ప్రతినిధి) ప్రజాసేవ అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆదరించాలే అని పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్అన్నారు మంథని మండలం గుంజపడుగు గ్రామంలోనీ ఉపాధి హామీ పని జరుగుతున్న ప్రదేశాల్లో పెద్దపల్లి పార్లమెంట్ బీఆర్ఎస్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్కు మద్దతుగా ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల సమయంలో అనేక హామీలు ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత వాటి ఊసే ఎత్తడం లేదన్నారు. మళ్లీ పార్లమెంట్ ఎన్నికలు రాగానే ఆ పథకాలను అమలు చేస్తామంటూ మభ్యపెడుతున్నారని ఆయన ఎద్దేవా చేశారు. అసెంబ్లీ ఎన్నికల నుంచి మొదలు పార్లమెంట్ ఎన్నికల వరకు ఆరు గ్యారెంటీ పథకాల పేరుతో ఓట్లు దండుకోవాలని కాంగ్రెస్ కుట్రలుచేస్తోందని, నాడు పథకాల పేరుతో అగం చేసినోళ్లే మళ్లా ఆగం చేసేందుకు వస్తున్నారని, ఓట్ల కోసం వచ్చే నాయకులను ఆరు గ్యారెంటీ పథకాల అమలుపై ప్రజలు నిలదీయాలని అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే డిసెంబర్ 9న రుణమాఫీ చేస్తామని హామీ ఇచ్చిన ముఖ్యమంత్రి ఆ రుణమాఫీని పార్లమెంట్ ఎన్నికల్లో వాడుకుంటూ అగస్టు 15కి వాయిదా వేశాడని ఆయన ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారెంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పి ఇప్పటి వరకు ఏ ఒక్కటి పూర్తిస్థాయిలో అమలు చేయలేదన్నారు. గత ప్రభుత్వం అందించిన పథకాలనే కొనసాగిస్తున్నారని అన్నారు. ఆడబిడ్డలకు పథకాల ఆశ చూపి మోసం చేశారని, మహలక్ష్మి పేరున నెలకు రూ. 2500ఇస్తామని ఇప్పటి వరకు ఏ ఒక్కరికైనా అందించారా అని ఆయన ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజాసంక్షేమాన్ని కోరుకుందని, ఏనాడు ప్రజలకు పథకాల ఆశ చూపలేదని, ప్రజల అవసరాలను గుర్తించి పథకాలకు రూపకల్పన చేసిన చరిత్ర గత ప్రభుత్వం, మాజీ సీఎం కేసీఆర్దేనని ఆయన అన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్కు అధికారం ఇచ్చి అరిగోసపడుతున్నామని, మళ్లీ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్కు ఓటు వేస్తే ఆగమైపోతామని అన్నారు. పెద్దపల్లి పార్లమెంట్ అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ను ఆశీర్వదించాలని, గతంలో మంత్రిగా ఈ ప్రాంతానికి ఎనలేని సేవలు చేశారని, పేద వర్గాలకు అండగా నిలచే నాయకుడు కొప్పుల ఈశ్వర్ అని ఆయన అన్నారు. వారసత్వ రాజకీయాలకు స్వస్తి చెప్పాలని, ప్రజాసేవ, అభివృద్ధిని ఆకాంక్షించే ఈశ్వరన్నను ఆశీర్వించి ఆదరించాలని ఆయన కోరారు.

# కొత్తగూడెం అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించండి



ఖమ్మం మే 08 (వుదయం ప్రతినిధి):ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అందులో కొత్తగూడెం, ఖమ్మం ఉండాలంటే బిజెపి ఎంపీ ని గెలిపించాలని పలువురు వక్తలు కోరారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్, బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎంపీ అభ్యర్థి మధ్య మధ్యలో ప్రచార రథం దిగి దుకాణదారులను, ఇళ్లలోకు వెళ్లి ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్ మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో లోకల్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపి కి ఇవ్వాలని కోరారు. నా మిత్రుడు వినోద్ రావు కోసం ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చానని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఆయనను గెలిపించిన తర్వాత రెండేళ్లలోపు అర్హులైన ప్రతి ఇంట్లో కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ మీ ఇంటికి అందజేస్తారని తెలియజేశారు. కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలకు బిజెపి ఉజ్వల పథకం కింద రాయితీ గ్యాస్ అందించారన్నారు. ఎన్నికల సమయంలో అబద్ధపు వాగ్దానాలతో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులను మా రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లో ఒక్క ఓటు దెబ్బతో వారిని ఇంటికి పంపించారని అక్కడి ప్రజలను మెచ్చుకున్నారు. భారతదేశంలో ఎటువంటి సంక్షోభం వచ్చిన ప్రధాన మంత్రి మోడీ వెనక్కి తగ్గేది లేదని సరిహద్దుల్లో సైతం శత్రువులను గడ గడ లాడించారని, కరోనా సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ లేదని కాంగ్రెస్ వారికి సైతం ఉచితంగా కరోనా కట్టడి వ్యాక్సిన్ అందించినట్లు గుర్తు చేశారు. నా పేరు కమల్ అని పోలింగ్ రోజున కమలం పువ్వు గుర్తు బటన్ నొక్కితే నన్ను ఆశీర్వదించినట్లేనని ఇది బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుకు దోహదపడుతుందన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ... కొత్తగూడెం ప్రజల్ని చూస్తుంటే 1000 ఏనుగుల బలం వస్తుందన్నారు. మనతోపాటు మన ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ని అడిగి మంచి ఆసుపత్రి, ఐటీ హబ్, తెచ్చుకుందామన్నారు. కేటీపీఎస్ మూతపడుతుందని దాని పునర్ వైభవానికి కృషి చేస్తానని చెప్పారు. సింగరేణి కూడా విస్తరించాలన్నారు . ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చి రవాణా సౌకర్యం మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. దేశంలో సంక్షోభాలు, కరోనా సమస్య వచ్చిన ప్రధాని మోడీ ప్రజల మధ్యలో ఉండి పాలన చేశారని గుర్తు చేశారు. నా ఎన్నికల ప్రచారానికి వచ్చిన బస్తర్ మహారాజ్ కమలచంద్ర ఖమ్మం సమస్య ను వెంటనే ప్రధాన మంత్రి కార్యాలయం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారని చెప్పారుపార్టీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ మాట్లాడుతూ మే 13వ తేదీన ఈవీఎం బ్యాలెట్ నాలుగో నెంబర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కొత్తగూడెం ప్రజలను విజ్ఞప్తి వేశారు.సీనియర్ రాజకీయ నాయకులు జి వి కే మనోహర్ మాట్లాడారు. బొగ్గు పరిశ్రమ రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని, కేంద్ర ప్రభుత్వంతో దానిని రక్షించాలంటే బిజెపి ఎంపీ గెలవాలన్నారు. ఈ రోడ్ షోలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ ఘన విజయం సాధిస్తుంది

పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి, కూడా చైర్మన్ ఇనుగాలవెంకట్రాంరెడ్డి.

నడి కూడ. మే 8 ( వుదయం ప్రతినిధి) వరంగల్ పార్లమెంటు ఎన్నికలలో భాగంగా నడి కూడమండలం రాయపర్తి, పులిగిల్ల,నర్సక్కపల్లె ,చర్లపల్లి గ్రామాలలో బూతు స్థాయి పార్లమెంటు సన్నాహక సమావేశం జరిగింది ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ,కూడా చైర్మన్ ఇనగల వెంకట్రాంరెడ్డి ,టీపీసీసీ ఉపాధ్యక్షుడు దొమ్మటి సాంబయ్య పరకాల మాజీఎమ్మెల్యే మోలుగురి బిక్షపతి గార్లు పాల్గొన్నారు ఎమ్మెల్యే రేవూరి మాట్లాడుతూ కాంగ్రెస్ అభ్యర్థి ఘన విజయం సాధించడానికి ప్రతి ఒక్కరూ పనిచేయాలని పిలుపునిచ్చారు వెంకటరామిరెడ్డి మాట్లాడుతూ పార్టీ విజయానికి బూతు స్థాయి ఏజెంట్లు కృషి చేయాలని వారికి పలు సూచనలు చేశారు

# 15 లక్షల విలువైన 15 ద్విచక్ర వాహనాలు, ఓ ఆటో రికవరీ

మలక్పేట, ,మే 08(వుదయం ప్రతినిధి): జల్సాలకు అలవాటు పడి ద్విచక్ర వాహనాల దొంగతనంకు పాల్పడుతున్న పాత నేరస్థుడు గణేష్ (28)ను చైతన్యపురి క్రైమ్ విభాగం పోలీసులు అరెస్టు చేసి అతని వద్ద నుంచి 15 బైక్ లు, ఓ ఆటో రికవరీ చేశారు. ఎల్బీనగర్ ఏసీపీ కృష్ణయ్య మాట్లాడుతూ నల్గొండ వాసి గణేష్ గతంలో కూడా దొంగతనాలు చేసి జైలుకి వెళ్ళాడు. తిరిగి జైలు నుంచి వచ్చి కూడా ద్విచక్ర వాహనాల దొంగతనం పాల్పడుతూ పోలీసులకు పట్టుబడినట్లు ఏసీపీ కృష్ణయ్య వెల్లడించారు.

# రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకుండా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేసింది

## మంత్రి శ్రీధర్ బాబు



జయశంకర్ భూపాలపల్లి మే 8(వుదయం ప్రతినిధి):రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకుండా బిజెపి ప్రభుత్వం కుట్రలు చేసిందని రాష్ట్ర ఐటి పరిశ్రమలు శాసన సభ వ్యవహారల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు మంగళవారం రాత్రి మంథనిలోని వారి నివాసంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో వారు మాట్లాడుతూ. యాసంగిలో రైతులు పండించిన పంటను కొనుగోలు చేసి రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి చెప్పిన సమయము కంటే ముందే రైతుల ఖాతాల్లో డబ్బులను జమ చేసిందని అన్నారు ఈసి ఎలక్షన్ ని అస్రంగా చేసుకొని బీజేపీ రైతుల ఖాతాలో డబ్బులు జమ కాకుండా కుట్రలు చేసింది. బీజేపీకి రైతులన్న అన్నదాతలు అన్న అక్కసు ఆగ్రహం కేంద్రంలో నల్ల చట్టాలను తీసుకవచ్చా రైతులను నట్టేట్ట ముచ్చే కార్యక్రమం చేసింది. నల్ల చట్టలపై పోరాటము చేసిన రైతులను బీజేపీ పార్టీ ఇబ్బందులకు గురి చేసి పొట్టన పెట్టుకుందని తెలిపారు రాష్ట్రములో బిఆరెస్ ప్రభుత్వం ఉన్నప్పుడు ఆర్థిక వ్యవస్థను చిన్న భిన్నం చేసినప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం రైతులను ఆదుకోవాలని రైతు బంధు (రైతు బరోసా) తో రైతుల ఖాతాలల్లో డబ్బులను జమ చెయ్యడం జరిగింది. ఈసి ని అడ్డం పెట్టుకొని బీజేపీ పార్టీ రైతుల ఖాతాలో జమ అయినా సొమ్మును నిలిపివేసే కార్యక్రమం చేస్తుంది. బీజేపీ చేస్తున్న కుట్రలు రైతులు అందరూ గమనించాలి అని కోరారు రైతు బందు (రైతు భరోసా) డబ్బులు రైతులకు రైతుల ఖాతాలల్లో క్రమ క్రమంగా జమ చేస్తున్నాము. దీనిని ఈసి ఎందుకు నిలిపిసిందని బీజేపీ లో భాగంగానే కుట్ర అని చాలా స్పష్టంగా కనబడుతుందని అన్నారు బీజేపీ,బిఆరెస్ పార్టీ లు రైతు బంధు (రైతు భరోసా) నిధులను నిలుపుదల చేసి రెండు పార్టీ లు కుట్రలు చేసింది. రైతులకు ఈ రెండు పార్టీ లు రైతులకు సమాధానం చెప్పాలి. బీజేపీ, బిఆరెస్ పార్టీలకు రైతులు గట్టిగ బుద్ధి చెప్పాలి. ప్రజలను తప్పు దారి పట్టించే ప్రయత్నం చేస్తున్నారు. రైతులకు సంబందించిన ఎరువులు,పని ముట్ల కు ఎలాంటి సబ్సిడీ లేకుండా చేశారు. అని ఆవేదన వ్యక్తం చేసారు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఇచ్చిన హామీ ప్రకారం ఆరు గ్యారెంటీ లలో ఉచిత బస్ సౌకర్యం,500 గ్యాస్ సిలిండర్,200 యూనిట్ల ఉచిత కరెంట్,10 లక్షల రాజీవ్ ఆరోగ్య శ్రీ అమలు చేశాం. ఎలక్షన్ కోడ్ తర్వాత మిగిలిన హామీలను తప్పకుండ అమలు చేస్తాం. ప్రతి పేద వాడికి ఉపయోగపడే కార్యక్రమాన్ని ముందుకు తీసుకవేళ్తాము. అన్నారు కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం ప్రతి సంవత్సరం చదువుకున్న యువతకు 2 కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పడం జరిగింది. ఈ పది సంవత్సరం కాలం లో ఎంత మందికి ఉద్యోగాలు ఇచ్చారు. అని ప్రశ్నించారు ఎరువులు,డీజిల్,పెట్రోల్ ల ధరలు పెంచి రైతులకు అన్ని రకాలుగా నష్టం చేయడం జరిగింది. గిరిజనులకు,దళితులకు ఏ విధంగా మేలు చెయ్యడకుండా మమ్మల్ని అడిగే నైతిక హక్కు లేదు. అన్నారు బీజేపీ పార్టీ ఉపాధి కూలీల వద్దకు వెళ్లి ఓట్లు అడుగుతున్నారు కదా. సోనియా గాంధీ నాయకత్వంలో జాతీయ ఉపాధి హామీ పథకాన్ని మొదలు పెట్టింది కాంగ్రెస్ పార్టీ ఉపాధి కల్పించింది కాంగ్రెస్ పార్టీ. అదేవిదంగా సమాచార హక్కు చట్టాన్ని కూడా ప్రతి ఒక్కరి సమాచారం తెలియజేయాలనీ కొత్త చట్టాలను తీసుకవచ్చే కార్యక్రమం చేసింది కాంగ్రెస్ పార్టీ. గత కేంద్రం బడ్జెట్ లో ఉపాధి హామీ పథకాన్నీ నీరు గార్చే ప్రయత్నం చేశారు. రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన లాల్ శర్మ ని మేము అడుగుతావున్నాము. కేంద్రంలో బీజేపీ వస్తే రాజ్యాంగాన్ని మారుస్తాం అని చెప్పటం వస్తావమ కదా... బీసీ,ఎస్సి, మీ ఎస్టీ రిజర్వేషన్ లను మారుస్తాం అని చెప్పటం ప్రత్యేక్షముగా పరోక్షంగా చెప్పటం వాస్తవమ కదా.. అని మేము అడుగుతున్నాము అన్నారు డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో రాజ్యాంగాన్ని రచించి, రాజ్యాంగాన్ని స్ఫూర్తి సమానత్వాన్ని, ప్రతి ఒక్క వ్యక్తికి సమాన హక్కులు కల్పించి వ్యవస్థలను నిర్మాణం చేసేది రాజ్యాంగం స్ఫూర్తి. అని డాక్టర్ బాబా సాహెబ్ అంబేద్కర్ స్ఫూర్తి కి అనుగుణంగా 75 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బడుగు వర్గాలకు,బీసీ లకు,మైనారిటీ లకు మేలు చెయ్యాలని సమానత్వాన్ని తిసుకరావాలని ఆలోచన చేస్తున్న నేపథ్యం. అన్నారు బీజేపీ పార్టీ రాజ్యాంగాన్నీ తిరగరాసి ఎస్సి,ఎస్టీ,బీసీ రిజర్వేషన్ లు తీసివేయాలని బీజేపీ పార్టీ విధానాలు చూస్తే స్పష్టంగా కనబడతవుంది. సోనియా గాంధీ,రాహుల్ గాంధీ , మల్లికార్జున ఖర్గె, ఓబీసీ లకు కుల గణాన కార్యక్రమం రాష్ట్రము లో మొదలు పెట్టడం జరిగింది. జనాభా కుల గణన ప్రకారం బడ్జెట్ కేటాయింపు చేసుకొని రాహుల్ గాంధీ నాయకత్వంలో జనాభా ప్రతిపాదికన ఆ శాతం వారికీ ఆర్థికంగా,సామాజికంగా రాజకీయంగా హక్కులను కల్పియాలని ఆలోచన చేసిన రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి, కేబినెట్ లో నిర్ణయం తీసుకోని బీసీ లకు కుల విభజన ఒక విప్లవత్మకమైన అలోచన చేసి ముందుకు తిసుకెళ్తున్నాము. అన్నారు రాహుల్ గాంధీ ప్రధాన మంత్రి అయితే దేశ స్థాయిలో కూడా అన్ని వర్గాల వారికీ మేలు చేసే కార్యక్రమం చేస్తామని చెప్పడం జరిగింది. రాష్ట్ర విభజన సమయంలో ఇదే ప్రధాన మంత్రి రాష్ట్ర ప్రజలను,మనోభావాలను హేళన చేశారు. రాష్ట్ర మనోభావాలను దెబ్బ తియ్యడమే కాకుండా విభజన చట్టాలను అమలు చెయ్యకుండా రాష్ట్రనికి రావాల్సిన వ్యస్థలను రానీయకుండా అడ్డుకుంటూ బీజేపీ పార్టీ కి కి బిఆరెస్ పార్టీ వెనుక నుండి పూర్తిగా స్థాయిలో సపోర్ట్ చేస్తూ విభజన చట్టంలో ఉన్న విశ్వ విద్యాలయాలు,బయ్యారం ఉక్కు ఫ్యాక్టరి,ఐటీడిఏ,ఎన్టీపిసి,మైనింగ్ యూనివర్సిటీ గాని అనేక అంశాలు పక్కన పెట్టడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు నాయకులు ఉన్నారు.


# కొత్తగూడెం అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించండి



ఖమ్మం మే 08 (వుదయం ప్రతినిధి):ప్రధాన మంత్రి మోడీ నాయకత్వంలో భారతదేశం వేగంగా అభివృద్ధి చెందుతుందని అందులో కొత్తగూడెం, ఖమ్మం ఉండాలంటే బిజెపి ఎంపీ ని గెలిపించాలని పలువురు వక్తలు కోరారు. భద్రాద్రి జిల్లా కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ సెంటర్లోని అంబేద్కర్ విగ్రహానికి బస్తర్ మహారాజు, కాకతీయ వంశ వారసుడు మహారాజా కమలచంద్ర భంజ్ దేవ్, బీజేపీ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి తాండ్ర వినోద్ రావు, బిజెపి నాయకులు పూలమాలలు వేసి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు. ఎంపీ అభ్యర్థి మధ్య మధ్యలో ప్రచార రథం దిగి దుకాణదారులను, ఇళ్లలోకు వెళ్లి ఓట్ల అభ్యర్థించారు. ఈ సందర్భంగా జరిగిన రోడ్ షోలో బస్తర్ మహారాజ్ కమలచంద్ర భంజ్ దేవ్ మాట్లాడారు. గత పార్లమెంట్ ఎన్నికల్లో లోకల్ పార్టీలకు అవకాశం ఇచ్చారని ఈసారి బిజెపి కి ఇవ్వాలని కోరారు. నా మిత్రుడు వినోద్ రావు కోసం ప్రత్యేకంగా ఇక్కడికి వచ్చానని మీరు ఆశీర్వదించాలని కోరారు. ఆయనను గెలిపించిన తర్వాత రెండేళ్లలోపు అర్హులైన ప్రతి ఇంట్లో కేంద్ర ప్రభుత్వ స్కీమ్స్ మీ ఇంటికి అందజేస్తారని తెలియజేశారు. కట్టెల పొయ్యితో బాధపడుతున్న మహిళలకు బిజెపి ఉజ్వల పథకం కింద రాయితీ గ్యాస్ అందించారన్నారు. ఎన్నికల సమయంలో అబద్ధపు వాగ్దానాలతో ప్రచారం చేసిన కాంగ్రెస్ నాయకులను మా రాష్ట్రమైన ఛత్తీస్గఢ్లో ఒక్క ఓటు దెబ్బతో వారిని ఇంటికి పంపించారని అక్కడి ప్రజలను మెచ్చుకున్నారు. భారతదేశంలో ఎటువంటి సంక్షోభం వచ్చిన ప్రధాన మంత్రి మోడీ వెనక్కి తగ్గేది లేదని సరిహద్దుల్లో సైతం శత్రువులను గడ గడ లాడించారని, కరోనా సమయంలో ఆ పార్టీ ఈ పార్టీ లేదని కాంగ్రెస్ వారికి సైతం ఉచితంగా కరోనా కట్టడి వ్యాక్సిన్ అందించినట్లు గుర్తు చేశారు. నా పేరు కమల్ అని పోలింగ్ రోజున కమలం పువ్వు గుర్తు బటన్ నొక్కితే నన్ను ఆశీర్వదించినట్లేనని ఇది బిజెపి అభ్యర్థి తాండ్ర వినోద రావు గెలుపుకు దోహదపడుతుందన్నారు. బిజెపి ఎంపీ అభ్యర్థి తాండ్ర వినోద రావు మాట్లాడుతూ... కొత్తగూడెం ప్రజల్ని చూస్తుంటే 1000 ఏనుగుల బలం వస్తుందన్నారు. మనతోపాటు మన ప్రాంతాలు అభివృద్ధి జరగాలన్నారు. ప్రధానమంత్రి మోడీ ని అడిగి మంచి ఆసుపత్రి, ఐటీ హబ్, తెచ్చుకుందామన్నారు. కేటీపీఎస్ మూతపడుతుందని దాని పునర్ వైభవానికి కృషి చేస్తానని చెప్పారు. సింగరేణి కూడా విస్తరించాలన్నారు . ఎయిర్ పోర్ట్ తీసుకొచ్చి రవాణా సౌకర్యం మరింత మెరుగుపరుస్తానని తెలిపారు. దేశంలో సంక్షోభాలు, కరోనా సమస్య వచ్చిన ప్రధాని మోడీ ప్రజల మధ్యలో ఉండి పాలన చేశారని గుర్తు చేశారు. నా ఎన్నికల ప్రచారానికి వచ్చిన బస్తర్ మహారాజ్ కమలచంద్ర ఖమ్మం సమస్య ను వెంటనే ప్రధాన మంత్రి కార్యాలయం తో మాట్లాడి సమస్య పరిష్కారానికి కృషి చేశారని చెప్పారుపార్టీ జిల్లా అధ్యక్షుడు రంగా కిరణ్ మాట్లాడుతూ మే 13వ తేదీన ఈవీఎం బ్యాలెట్ నాలుగో నెంబర్ కమలం పువ్వు గుర్తుపై ఓటు వేయాలని కొత్తగూడెం ప్రజలను విజ్ఞప్తి వేశారు.సీనియర్ రాజకీయ నాయకులు జి వి కే మనోహర్ మాట్లాడారు. బొగ్గు పరిశ్రమ రోజురోజుకు నిర్వీర్యం అవుతుందని, కేంద్ర ప్రభుత్వంతో దానిని రక్షించాలంటే బిజెపి ఎంపీ గెలవాలన్నారు. ఈ రోడ్ షోలో పార్టీ రాష్ట్ర, జిల్లా, మండల పట్టణ నాయకులు పాల్గొన్నారు.


# మోడీ సభకి తరలివచ్చిన బిజెపి కార్యకర్తలు.





- ధర్మసాగర్ ,మే 08(వుదయం ప్రతినిధి): వరంగల్ పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా వరంగల్ పార్లమెంట్ నియోజకవర్గ అభ్యర్థి ఆరూరి రమేష్ కు మద్దతుగా ప్రచారం నిమిత్తం బుధవారం భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఓరుగల్లు జనసభకు విచ్చేయుచున్న సందర్భంగా సభ విజయవంతం చేయడం కోసం ధర్మసాగర్ మండల అధ్యక్షుడు చట్ల రాజు గౌడ్ ఆధ్వర్యంలో ధర్మసాగర్ మండల కేంద్రం నుండి 25 ఆటోలలో, ప్రైవేటు, ద్విచక్ర వాహనాలలో భారీగా జనం సభకు తరలి వెళ్లడం జరిగింది. ఈ సందర్భంగా రాజు గౌడ్ భారతీయ జనతా పార్టీ కమలం పువ్వు జండాను సభకు ఆటోలో వెళుతున్న జనాల వాహనాల ముందు ఊపి ప్రయాణం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు చిలుక విజయరావు, జిల్లా నాయకులు నాగవెల్లి యుగేందర్, ధర్మసాగర్ మాజీ మండల అధ్యక్షుడు చిల్పూర్ మండల ఇన్చార్జ్ గంకిడి శ్రీనివాస్ రెడ్డి, శ్రీరాముల విజయ్, మండల గ్రామ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ అభ్యర్థి కడియం కావ్యను గెలిపించుకోవాలి

## అధికార ప్రతినిధి బర్ల సహదేవి



వర్ధన్నపేట మే 8 (వుదయం ప్రతినిధి): ఇండియా కూటమి సిపిఐ సిపిఎం బలపర్చిన వరంగల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి కడియం కావ్య చేతి గుర్తుకు ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని వర్ధన్నపేట నియోజకవర్గం అధికార ప్రతినిధి బర్ల సహదేవ్ కోరారు. బుధవారం చెన్నారం గ్రామంలో లోకసభ ఎన్నికల ప్రచారంలో భాగంగా ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా వర్ధన్నపేట నియోజకవర్గ అధికార ప్రతినిధి సహదేవ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఆరు గ్యారంటీల్లో పథకాలు అమలవుతున్నాయన్నారు. ఆగస్టు 15న రైతులకు రుణమాఫీ చేస్తామన్నారు .దేశంలో మోడీ రావడం వల్ల యువతకు నష్టం తప్ప లాభం లేదన్నారు .మతాలకు అతీతంగా ఉండే ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వమని, బిజెపి అధికారంలోకి వస్తే మత కల్లోలాలు సృష్టిస్తారన్నారు. మణిపూర్ లో జరిగిన సంఘటన దీనికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో మండల యూత్ అధ్యక్షులు బర్ల సతీష్ గ్రామపట్టి అధ్యక్షులు కల్లెపు రాజు, మాజీ ఎంపీటీసీ బర్లబాబు, పెండాల బిక్షపతి, ఓదెలు, సారంగపాణి, బిక్షపతి, సుధాకర్ ,కుమారస్వామి, స్వామి, కొమ్మాలు, బాలయ్య, జన్ను కుమారస్వామి, కరుణాకర్, తదితరులు పాల్గొన్నారు.

# 10వ తేదీ వరకు పోస్టల్ బ్యాలట్ గడువు పొడిగింపు



గద్వాల మే 8 (వుదయం ప్రతినిధి) పార్లమెంటు ఎన్నికల విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కును పోస్టల్ బ్యాలెట్ ద్వారా వినియోగించుకునే విధంగా మరో రెండు రోజుల పాటు గడువును పొడిగిస్తున్నట్లు జిల్లా ఎన్నికల అధికారి/ కలెక్టర్ బి.యం. సంతోష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ఎన్నికల విధుల్లో పాల్గొనే ప్రభుత్వ ఉద్యోగులు ప్రతి ఒక్కరూ పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకొనే విధంగా మరో రెండు రోజుల గడువు పొడిగిస్తున్నట్టు వెల్లడించారు. ఐడిఓసి లో ఏర్పాటు చేసిన ఫెసిలిటేషన్ సెంటర్ లో ఈ నెల 10వ తేదీ వరకూ పోస్టల్ బ్యాలెట్లు సమర్పించ వచ్చని తెలిపారు. ప్రభుత్వ ఉద్యోగులు అందరు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని ఇప్పటి వరకు పోస్టల్ బ్యాలెట్ వినియోగించుకోని వారు తమ ఓటు హక్కును ఫెసిలిటేషన్ సెంటర్లో ప్రజాస్వామ్య బద్దంగా తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. గత వారంరోజులుగా కలెక్టర్ కార్యాలయంలో ప్రభుత్వ ఉద్యోగులు తమ ఓటు హక్కు వినియోగించుకునే విధంగా ఫెసిలిటేషన్ సెంటర్ ను ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన గుర్తు చేశారు.

# ప్రభుత్వం వెంటనే తడిసిన వరి ధాన్యాన్ని కొనుగోలు చేయాలి

## – తడిసిన వరి ధాన్యం ని పరిశీలించిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం మే వుదయం ప్రతినిధి : మండల కేంద్రంలో మంగళవారం సాయంత్రం కురిసిన అకాల వర్షానికి తడిసిన ధాన్యాన్ని మార్కెట్ యార్డులో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ మాట్లాడుతూ రైతులకు ట్రాన్స్ పోర్ట్ ఇబ్బంది లేకుండ చూసి వరి ధాన్యానికి ఎన్నికలలో ఇచ్చిన హామీ ప్రకారం మద్దతు ధరతో పాటు 500 రూపాయలు బోనస్ కచ్చితంగా ఇవ్వాలని డిమాండ్ చేశారు. రైతులు ఆరుకాలం పండించిన పంట వర్షానికి దారులే కొట్టుకపోడుతుందని దానిని వెంటనే కొనుగోలు చేయాలని లేని పక్షాన ప్రభుత్వ విధానాలను ఎండగడుతూ రైతుల పక్షాన పోరాటం చేస్తామని అన్నారు...

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ మామిడి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్య జిల్లా నాయకులు కోరె భిక్షపతి యాస ఇంద్రారెడ్డి స్థానిక ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి, బీసు ధనలక్ష్మీ, పుట్టనర్సిరెడ్డి, శ్రీనివాస్ రెడ్డి, కొల సత్తయ్య గౌడ్, రామ్ రెడ్డి,దారం ఆంజనేయులు ఉపేందర్ రెడ్డి, సత్తిరెడ్డి నాతి రాజు నాతి స్వామి ఎలగందుల విజయ్ మణికుమార్ టిఆర్ఎస్వి అధ్యక్షులు నాగరాజు సతీష్ విశాల్ వినయ్ మహేందర్ రెడ్డి గట్టు అశోక్ పాశం శేఖర్ మజ్జిగ రాంబాబు పాశం అశోక్ ఎలిమినేటి వెంకటేష్ మద్దెల సాయి రామ్ లోడి మధు కొమ్మరాజుల శ్రీను లోడి భిక్షపతి సైదులు కార్యకర్తలు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు



యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం మే వుదయం ప్రతినిధి : ఆత్మకూరు ఎం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం లోమండల పార్టీ ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి చైర్మన్ జాతీయ ఉత్తమ డిసిసిబి చైర్మన్ అవార్డు గ్రహీత గొంగిడి మహేందర్ రెడ్డి పుట్టినరోజు వేడుకలు కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు.

ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు బీసు చందర్ గౌడ్ సెక్రటరీ జనరల్ పంజాల వెంకటేష్ మామిడి శ్రీనివాస్ రెడ్డి మాజీ అధ్యక్షులు బాషబోయిన ఉప్పలయ్య జిల్లా నాయకులు కోరె భిక్షపతి యాస ఇంద్రారెడ్డి స్థానిక ఎంపీటీసీ యాస కవిత, మహిళా అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉపేందర్ రెడ్డి బీసు ధనలక్ష్మీ పుట్ట నర్సిరెడ్డి మామిడి శ్రీనివాస్ రెడ్డి కొల సత్తయ్య గౌడ్ రామ్ రెడ్డి దారం ఆంజనేయులు ఉపేందర్ రెడ్డి సత్తిరెడ్డి నాతి రాజు నాతి స్వామి ఎలగందుల విజయ్ మణికుమార్ టిఆర్ఎస్వి అధ్యక్షులు నాగరాజు సతీష్ విశాల్ వినయ్ మహేందర్ రెడ్డి గట్టు అశోక్ పాశం శేఖర్ మజ్జిగ రాంబాబు అశోక్ ఎలిమినేటి వెంకటేష్ మద్దెల సాయి రామ్ లోడి మధు శ్రీను లోడి భిక్షపతి కార్యకర్తలు నాయుకులు తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాల లలో జరుగుతున్న పనులను పరిశీలించిన డిఇఓ





కాసిపేట మే 8 (వుదయం విలేకరి) మండలంలోని వివిధ పాఠశాల లలో అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా జరుగుతున్న పనులను జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. యాదయ్య బుధవారం రోజు పరిశీలించారు కాసిపేట మండలంలోని ఎంపీపీ ఎస్ గోందుగూడా, మహేంద్ర బస్తి, చింతగూడ, గురువాపూర్ , కస్తూర్బా గాంధీ విద్యాలయం తెలంగాణ మోడల్ స్కూల్ పాఠశాల లలో జరుగుతున్న పనులను తనిఖీ చేశారు. ఈనెల 31 వ తారీకు లోపు పనులను పూర్తి చేయాలని అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల చైర్మన్ల ను ప్రధానోపాధ్యాయుల ను ఆదేశించారు. వారితో పాటు జిల్లా సెక్టోరల్ అధికారి చౌదరి ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పాఠశాలల చైర్మన్లు, సి సి ఓ రాంబాబు సిఆర్పి రమేష్ పాల్గొన్నారు

# జోరుగా సాగుతున్న బిఆర్ఎస్ ఇంటింటా ప్రచారం

## – ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు ఖాయం





యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం మే వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి క్యామ మల్లేష్ గెలుపు కోసం ఆత్మకూర్ మండల కేంద్రంలో ఇంటింటికి తిరుగుతూ కారు గుర్తుకు ఓటు వేసి పార్లమెంటు ఎన్నికలలో బిఆర్ఎస్ అభ్యర్థి క్యామ మల్లేష్ ను అత్యధిక మెజారిటీతో గెలిపించి పార్లమెంటుకు పంపించాలని బుధవారం ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షుడు బీసు చందర్ గౌడ్ స్థానిక ఎంపీటీసీ యాస కవిత మండల సెక్రెటరీ జనరల్ మామిడి శ్రీనివాస్ రెడ్డి జిల్లా నాయకులు కోరే బిక్షపతి మహిళా విభాగం అధ్యక్షురాలు సోలిపురం అరుణ ఉ పేందర్ రెడ్డి పట్టణ అధ్యక్షులు కోరే వెంకన్న సోషల్ మీడియా మండల కన్వీనర్ విజయ్ మండల నాయకులు నాతి స్వామి నాతి రాజు మజ్జిగ రాంబాబు పాశం శేఖర్ అశోక్ గట్టు అశోక్ అబ్బ సాయిలు తదితరులు పాల్గొన్నారు.



ప్రచారంలో భాగంగా పార్టీ గుర్తు చూపిస్తూ ఓటరు నీ ఓటు అడుగుతున్న టీఆర్ఎస్ మహిళా నాయకురాలు

# అయ్యప్ప స్వామి టెంపుల్ లో నామ నాగేశ్వరరావు పూజలు

ఖమ్మం మే 08 (వుదయం ప్రతినిధి)::బీఆర్ఎస్ ఖమ్మం పార్లమెంట్ అభ్యర్థి నామ నాగేశ్వరరావు విజయాన్ని కాంక్షిస్తూ బుధవారం ఉదయం ఖమ్మం నగరంలోని అయ్యప్ప స్వామి టెంపుల్ లో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రధాన అర్చకులు ఆలయ మర్యాదలతో నామ గారికి స్వాగతం పలికి, పూజా కార్యక్రమాలు నిర్వహించి, నామ గారిని ఆశీర్వదించి, దీవించారు. ఈ కార్యక్రమంలో ఆలయ పాలక మండలి చైర్మన్ చిల్లంచర్ల రాధాకృష్ణ, ప్రధాన కార్యదర్శి రాయపూడి వెంకట రమణ ( వెంకట్ బీ) , కోశాధికారి పసుమర్తి రంగారావు, ఉపాధ్యక్షులు మేళ్ళచెర్వు వెంకటేశ్వరరావు, అర్వపల్లి అశోక్ కుమార్, కటకం రఘు, పార్టీ రఘునాధపాలెం మండల అధ్యక్షుడు వీరూనాయక్, నామ సీతయ్య,మోరంపూడి ప్రసాద్, జి. వీరభద్రం, చీకటి రాంబాబు, ఆలయ పాలక మండలి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ ఉద్యోగుల ఓటెవరికో...?

## – కీలకంగా మారిన పోస్టల్ బ్యాలెట్ ఓట్లు




చండూరు, మే 08, (వుదయం ప్రతినిధి) : లోక్సభ ఎన్నికల్లో విధులు నిర్వహిస్తున్న ప్రభుత్వ ఉద్యోగులు పోస్టల్ బ్యాలెట్ ద్వార వారి ఓటు హక్కును వినియోగించుకుంటున్నారు. ఈ ఎన్నికల్లో వీరి మద్దతు ఎవరికి, ఏ పార్టీకి అనేది ఇంకా కూడా తెలియడం లేదు, జనాల్ని చైతన్యం చేయడంలో ఉపాధ్యాయులు, ఉద్యోగుల పాత్ర ఎంతో కీలకంగా మారనుందని, ఎన్నికల్లో వీరి ప్రభావాన్ని తక్కువ అంచనా వేయడానికి వీలు లేదని వివిధ పార్టీలకు చెందిన నాయకులు అంటున్నారు. ప్రలోభాలకు గురి కాకుండా ప్రజాస్వామ్య రక్షణకై ప్రతి పౌరుడు ఓటు హక్కుని వినియోగించుకోవాలని ఎన్నికల కమిషన్ అధికారులు కోరుతున్నారు.

# రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం.



మెదక్, ( 2024 మే 08 వుదయం ప్రతినిధి ) : రాష్ట్ర శాఖ పిలుపు మేరకు అంతర్జాతీయ రెడ్ క్రాస్ సంస్థ స్థాపకుడు జీన్ హెన్రీ డొనంట్ జన్మదినోత్సవం పురస్కరించుకొని అక్కన్నపేట్, ఝాన్సీ లింగపూర్ గ్రామపంచాయతిలలో మెడిసిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ల బృందం ఆరోగ్య శిబిరములను నిర్వహించి ప్రజలకు వివిధ పరీక్షలు చేశారు. రెడ్ క్రాస్ మెదక్ శాఖ నిర్వహించిన మెగా హెల్త్ క్యాంపులను పురస్కరించుకొని జీన్ హెన్రీ డూనంట్ సేవలను గుర్తు చేసుకొని, జన్మదినం సందర్భముగా ఘనంగా నివాళులను అర్పించారు. ఈ ఆరోగ్య శిబిరంలో అక్కన్నపేట్ లో 160 రోగులను పరీక్షించి, ఝాన్సీ లింగపూర్ లో 124 మందిని పరీక్షించిఉచితముగా మందులను పంపిని చేశారు. వివిధ ఆపరేషన్స్ కి ఎంపిక చేయబడిన వారికి మెడిసిటీ మేడ్చల్ ఆసుపత్రి కి 14 న రవాణా చేసి వివిధ ఓపెరషన్ల ను నిర్వహిస్తామని బాద్యులు నంజయ్, కుమారస్వామిలు తెలిపారు. అలాగే రెడ్ క్రాస్ చైర్మన్ తో సహా మేనేజ్మెంట్ సభ్యులు వైద్య శిబిరములను పర్యవేక్షించారు. ఈ కార్యక్రమంలో రెడ్ క్రాస్ మేనేజ్మెంట్ సభ్యులు పి.లక్ష్మణ్ యాదవ్, వి.దామోదర్ రావు, దేమే యాదగిరి, డి.జి.శ్రీనివాస శర్మ, టి.సుభాష్ చంద్ర బోస్, వంగరి కైలాసం, మద్దెల సత్యనారాయణ, మద్దెల రమేష్, డా.గోవింద్, హన్మకొండ శ్రీకాంత్ శర్మ, బి.లక్ష్మీ నర్సయ్య, దారం రమేష్, రాములు సార్, కరణం రవి, గణేష్ కుమార్, వి సతీష్ రావు, వేణు, గ్రామ పెద్దలు మనేగాళ్ల రామకిష్టయ్య, జంగం సిద్దిరాములు, ప్రభాకర్, పోలీస్ దేవేందర్, వార్డు సభ్యులు, గ్రామప్రజలు పాల్గొని వైద్య శిబిరములను విజయవంతం చేశారు.

# కాసిపేట మండల బిఆర్ఎస్ ఎంపీపీ కాంగ్రెస్ లో చేరిక





కాసిపేట మే 8 (వుదయం విలేకరి) కాసిపేట మండల ఎంపీపీ రొడ్డ లక్ష్మి బుధవారం కాసిపేట మండల ఇన్చార్జి గడ్డం జగన్నాథం కాసిపేట మండల అధ్యక్షుడు రత్నం ప్రదీప్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ లో చేరగా. వారికీ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ వెంకటస్వామి

ఈ కార్యక్రమం లో రాపర్తి శ్రీనివాస్ నర్సింగరావు పుష్కారి వంశీకృష్ణ కాసిపేట మాజీ జెడ్పిటిసి రౌతు సత్తయ్య తదితరులు పాల్గొన్నారు.

# నైతిక విలువలు భవితకు పునాదులు

## –హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ రాధికా గుప్త





హనుమకొండ ,మే 08(వుదయం ప్రతినిధి): హనుమకొండ శ్రీ రామకృష్ణ సేవా సమితి ఆధ్వర్యంలో గత నెల 28 నుండి నిర్వహింపబడుతున్న "బాల సంస్కార్–2024 వేసవి శిబిరం నేడు 10వ రోజు ముగింపు వేడుకలతో విజయవంతమైంది. ఈ వేడుకలకు హనుమకొండ జిల్లా అధనపు కలెక్టర్ రాధికా గుప్త ముఖ్య అతిథిగా హజరై దిశా దశ నిర్దేశం చేసారు. తాను ఓ మారుమూల గ్రామ బిడ్డగా యూపీఎస్సీ సాధించడానికి రెండు సవాళ్లు ఎదుర్కొన్నానని, తమ గ్రామంలో, పెద్దగా ఆడపిల్లలు చదువుకోలేదని ఆమె చెప్పారు. అయితే, తన తల్లి ప్రోత్సాహంతో తాను చిన్న తనం నుంచే కష్టపడి చదివానన్నారు. తన చదువు తర్వాత.. ఉద్యోగం వచ్చినా.. యూపీఎస్సీ కోసం ఆ ఉద్యోగానికి రాజీనామా చేశానన్నారు. అయితే.. తర్వాత మళ్లీ ఉద్యోగం వస్తుందో రాదో అనే కంగారు ఉండేదని.. ఆ సవాలును ఎదుర్కొనడానికి చాలా కష్టపడ్డానని చెప్పారు. దాదాపు రెండేళ్ల పాటు..కష్టపడి తాను యూపీఎస్సీ 18వ ర్యాంకు సాధించానన్నారు. రాధికా ఐఏఎస్ గారి స్ఫూర్తిని, సంకల్పాన్ని ఆదర్శంగా తీసుకొని మీ తల్లిదండ్రులు గర్వపడేలా నైతిక విలువలతో ఎదుగాలని సేవా సమితి అధ్యక్షులు కటంగూరు సత్యనారాయణ రెడ్డి బాలసంస్కార్ లో పాల్గొన్న చిన్నారులను కోరారు.జనగామ జిల్లా, దేవరుప్పుల మండలం, అప్పిరెడ్డి పల్లె వాస్తవ్యులు, 2024 పద్మశ్రీ పురస్కార గ్రహీత, చిందు కళాకారుడు గడ్డం సమ్మయ్య విశిష్ట అతిథిగా హాజరు కావడం ఓ ప్రత్యేకతను సంతరించుకుంది. వీరిది కూడా ఓ మారుమూల గ్రామం, నిరుపేద కుటుంబం, చిందు యక్షగానమే వృత్తి. చదివింది కేవలం ఆరో తరగతి. తండ్రి దగ్గరి నుంచి పునికి పుచ్చుకున్న యక్షగాణ కళను, 12 వఏట చిన్ని కృష్ణుడి వేషంతో మొదలు పెట్టినట్లు, సుమారు 50 ఏళ్లుగా ఆ కళామతల్లికి సేవ చేస్తున్నట్లు, ఇప్పటివరకు ఏకంగా 19 వేలకు పైగా ప్రదర్శనలు ఇచ్చినట్లు, ఆ రంగమార్తాండుడిని మెచ్చి పద్మశ్రీ పురస్కారం వెతుక్కుంటూ వచ్చి వరించినట్లు, అలాచిన్ని కృష్ణుడి నుంచి పద్మశ్రీ వరకు ఆయన ప్రస్థానం సాగిందన్నారు. ఇలా బాలసంస్కార్ ముగింపు వేడుకలో ఒకరు ఐఏఎస్, మరొకరు పెద్ద బాల శిక్ష తో కూడిన 6 వ తరగతి పరిజ్ఞానం. ఇద్దరూ మారుమూల గ్రామంనుండి ఎదిగినా నేటి బాలబాలికలకు ఆదర్శంగా ప్రత్యక్ష సాక్షులయ్యారని, సభ్యసమాజానికి అభినందనీయులయ్యారని ప్రశంసలు పొందారు. ఈ ముగింపు వేడుకలో సేవాసమితి బాధ్యులు, వాలంటీర్లు డా? రామకృష్ణ మహోదయ్, కేవిరావు, తిరుపతి రెడ్డి, సూర్య, పేట శ్రీనివాస్, బల్లా శ్రీనివాస్, విష్ణు, రాధిక, అనిత, పార్వతి, శిల్ప, వీణ, లక్ష్మమ్మ తదితరులు పాల్గొన్నారు.

# మల్దకల్ దేవాలయం దర్శించుకున్న పార్లమెంట్ అభ్యర్థి భరత్ ప్రసాద్



గద్వాల మే 8 (వుదయం ప్రతినిధి) ఆదిశిలా క్షేత్రం మల్దకల్ శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయాన్ని బుధవారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ బిజెపి అభ్యర్థి పోతుగంటి భరత్ ప్రసాద్ దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయన వెంట గొంగళ్ల రంజిత్ కుమార్, బిజెపి అధ్యక్షుడు రామచంద్రా రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు. అనంతరం ఆయనకు దేవాలయ చైర్మన్ పట్వారి ప్రహ్లాద రావు స్వామి వారి శేష వస్త్రం బహుకరించారు.

# బిజెపి కమలం పువ్వు గుర్తుకు ఓటేసి నన్ను గెలిపించండి

## – బీజేపీ ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్




యాదాద్రి భువనగిరి / ఆత్మకూర్ ఎం మే వుదయం ప్రతినిధి : భారతీయ జనతా పార్టీ భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ఆత్మకూరు మండలంలో ఓటర్లను కలిసి ఓటు అభ్యర్థిస్తున్న బూర నర్సయ్య గౌడ్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నరేంద్ర మోడీ నాయకత్వంలో అనేక సంక్షేమ పథకాలు చేపట్టి దేశాన్ని ప్రగతి ప్రదంలో నడిపిస్తున్న మోడీ గారు మన జిల్లాకు ఎయిమ్స్ హాస్పటల్ మంజూరు చేయడం పాస్పోర్ట్ కేంద్ర ఏర్పాటు చేయడం కేంద్ర విశ్వవిద్యాలయం జాతీయ రహదారులు మత శిశు ఆస్పటల్ చేనేత కార్మికులకు ఆసు యంత్రాలు హ్యాండ్లూమ్ కేంద్రాలు ప్రధానమంత్రి కిసాన్ సన్మానిధి అనేక సంక్షేమ పథకాలు మంజూరు చేయడం జరిగింది ప్రజలందరూ కూడా ఆలోచించి మోడీకి ఈసారి ఓటు వేసి బోనగిరి పార్లమెంట్లో నన్ను గెలిపించినట్లయితే ఈ ప్రాంత ప్రజల ఆశయాలను నెరవేరుస్తానని ధీమా వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గజరాజు కాశీనాథ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఉట్కూరి అశోక్ గౌడ్ మండల ప్రధాన కార్యదర్శి తవిటి రామిరెడ్డి రాష్ట్ర నాయకులు వట్టిపల్లి శ్రీనివాస్ గౌడ్ పడాల శ్రీనివాస్ బొట్టు అబ్బయ్య జిల్లా నాయకులు బొబ్బలి ఇంద్రారెడ్డి బొట్టు కృష్ణ దయ్యాల కుమారస్వామి బండారు సత్యనారాయణ అనంతుల పాండురంగారెడ్డి ఆంజనేయులు మేడి సాగర్ నరసింహ శెట్టిపల్లి కుమార్ లోడి వెంకటయ్య పరకాల రాంబాబు బబ్బూరు లింగస్వామి వీరస్వామి వెంకటయ్య ప్రశాంత్ ఏలూరు పవన్ రెడ్డి గడ్డం స్వామి గాద గాని కృష్ణమూర్తి వినోద్ గణేష్ రెడ్డి మధు మహేష్ గణేష్ సాయి తదితరులు పాల్గొన్నారు.

# చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా వైఎస్ఆర్ ఆధ్వర్యంలో ఎన్నికల ప్రచారం






యాదాద్రి భువనగిరి / మోటకొండూరు మే వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి కి మద్దతుగా ప్రభుత్వ విప్ ఆలేరు శాసన సభ్యులు బిర్లా ఐలయ్య మరియు యాదాద్రి భువనగిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అండెం సంజీవరెడ్డి ఆదేశాల మేరకు మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి ఆధ్వర్యంలో మోటకొండూరు మండలంలోని చందేపల్లి, వర్టూర్, గ్రామాల్లో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ నాయకులు, కాంగ్రెస్ పార్టీ మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,

మండల కమిటీ సభ్యులు, ప్రజా ప్రతినిధులు, మహిళ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, ఎన్ ఎస్ యు ఐ నాయకులు, గ్రామశాఖ అధ్యక్షులు ప్రధాన కార్యదర్శులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# బస్తీ దవాఖాన వద్ద రెడ్‌క్రాస్ రెడ్ క్రెసెంట్ దినోత్సవ వేడుకలు





జగిత్యాల మే 8( వుదయం ప్రతినిధి):ప్రపంచ రెడ్‌క్రాస్ , రెడ్ క్రెసెంట్ దినోత్సవం సందర్భంగా జగిత్యాల టిఆర్ నగర్ లో బస్తీ దవాఖాన వద్ద రెడ్‌క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ దినోత్సవ వేడుకలు నిర్వహించడంతో పాటుగా మొబైల్ మెడికేర్ యూనిట్ వైద్య శిబిరం నిర్వహించారు. జగిత్యాల జిల్లా ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటి ద్వారా బుధవారం ఉదయం 11-30 గంటల ప్రాంతంలో జరిగిన ఈ కార్యక్రమంలో పూర్వ జిల్లా సంక్షేమశాఖ అధికారి, వెటర్నరీ ఎడి డా.బోనగిరి నరేష్, ఎస్ సి కార్పొరేషన్ ఈడి కుందారపు లక్ష్మీనారాయణ, రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా కమిటీ సెక్రటరీ మంచాల కృష్ణ జిల్లా కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మరియు మస్తీ దవాఖాన వైద్యులు డా.సందీప్, వైద్య సిబ్బంది, ఏఎన్ ఎం, ఆశా వర్కర్లు, ఉమెన్ ఎంపోవర్ మెంట్ ఉద్యోగులు, సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రపంచ రెడ్‌క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ దినోత్సవం ను పురస్కరించుకుని కేక్ కట్ చేసి వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...రెడ్ క్రాస్ ద్వారా పేద ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటుగా అత్యవసర పరిస్థితులలో ప్రాణాలు కాపాడడానికిగాను రక్తదాన శిబిరాలు నిర్వహిస్తూ, పలు సామాజిక కార్యక్రమాలు జరుపుతున్నందుకుగాను హర్షం వ్యక్తం చేశారు. రెడ్ క్రాస్ కమిటీ సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్ మాట్లాడుతూ...ఇంటర్నేషనల్ కమిటీ ఆఫ్ రెడ్‌క్రాస్‌ను ప్రారంభించి నోబెల్ శాంతి బహుమతిని గెలుచుకున్న మొదటి వ్యక్తి హెన్రీ డ్యూనాంట్‌ను స్మరించుకోవడానికి గాను ప్రతి సంవత్సరం మే 8 న ప్రపంచ రెడ్‌క్రాస్ మరియు రెడ్ క్రెసెంట్ దినోత్సవం జరుపుకుంటారని వివరించారు జిల్లా కమిటీ చైర్పర్సన్ గా కలెక్టర్ షేక్ యాస్మిన్ బాషా ఆధ్వర్యంలో జిల్లా రెడ్ క్రాస్ ద్వారా రక్తదాన శిబిరాలు, వైద్య శిబిరాలు నిర్వహిస్తున్నామని శ్రీనివాస్ వివరించారు.

# జీవన్ రెడ్డి గెలుపు కోసం 16వ వార్డులో ఇంటింటా ప్రచారం....









కోరుట్ల మే 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు బుధవారం కోరుట్ల పట్టణ 16వ వార్డులో స్థానిక వార్డు కౌన్సిలర్ బలిజ పద్మ రాజారెడ్డి ల ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారం నిర్వహించి ఈ నెల 13వ తేదిన జరగనున్న పార్లమెంట్ ఎన్నికల్లో చేతి గుర్తుకు ఓటు వేయాలని ఓటర్లకు విజ్ఞప్తి చేశారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను అమలు చేస్తున్నారని తెలిపారు మిగిలిన హామీలు కూడా ఎన్నికల తర్వాత కచ్చితంగా అమలు చేస్తారన్నారు కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే దేశంలో అందరికి సమన్యాయం జరిగిందని తెలిపారు రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో జీవన్ రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించి పార్లమెంటుకు పంపి రేవంత్ రెడ్డి రాహుల్ గాంధీ లకు బహుమతిగా ఇద్దామని ప్రజలను కోరారు బిజెపి 10 సంవత్సరాల కాలంలో సామాన్యులకు ఇలాంటి సంక్షేమాన్ని అందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు బడా బాబులకు లక్షలాది కోట్ల రుణమాఫీ మోడీ ప్రభుత్వం చేసిందన్నారు మతాల మధ్య చిచ్చుపెట్టి బిజెపికి రాబోయే పార్లమెంటు ఎన్నికల్లో ప్రతి ఒక్కరు బుద్ధి చెప్పి కాంగ్రెస్ పార్టీని గద్దినేకించాలని కోరారు ఈ ప్రచారంలో చిట్యాల సందీప్ గురువంతుల సత్తయ్య ఉయ్యాల శేఖర్ మైస నవీన్ ఉయ్యాల శోభన్ తదితరులు పాల్గొన్నారు

# పులికల్ గ్రామంలో కార్నర్ మీటింగ్ నిర్వహించిన బిజెపి



అలంపూర్ మే 8 (వుదయం ప్రతినిధి)జోగులాంబ గద్వాల జిల్లా అయిజ మండలం పులికల్ గ్రామంలో కార్నర్ మీటింగ్ మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బిజెపి జిల్లా అధ్యక్షులు ఎస్ రామచంద్ర రెడ్డి మాట్లాడుతూ గ్రామాలలో మన ప్రియతమ నేత ప్రధాని నరేంద్ర మోడీ చేసిన సంక్షేమ అభివృద్ధి పథకాలను వివరిస్తూ ఉచిత బియ్యం పంపిణీ, వైకుంఠ ధామాలు, 100 రోజుల ఉపాధి హామీ పథకం, గ్రామ పంచాయతీలకు వచ్చే ప్రతి బడ్జెట్ కూడా కేంద్రం బడ్జెట్ అని తెలిపారు. ఉచిత విద్య, ఉచిత వైద్యం, పిఎం కిసాన్ పథకం ద్వారా ప్రతి రైతుకు 6000 రూపాయలు అందిస్తున్నాడు. మోడీజీ ఇలాంటి మరెన్నో పథకాలు అందిస్తున్న ప్రభుత్వం బిజెపి ప్రభుత్వం అని తెలిపారు. కాబట్టి రాబోయే పార్లమెంట్ ఎలక్షన్లలో మే 13 తారీకున బిజెపి మన నాగర్ కర్నూల్ అభ్యర్థి భారత్ ప్రసాద్ కిఓటు వేసి వేయించి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అదేవిధంగా ముచ్చటగా మూడోసారి మన నరేంద్ర మోడీ జీ ని ప్రధానిని చేయాలని కచ్చితంగా కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం ఏర్పడుతుందని తెలియజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిజెపి మండల అధ్యక్షులు గోపాలకృష్ణ, పట్టణ అధ్యక్షులు నరసింహ శెట్టి, బూత్ అధ్యక్షులు రాజశేఖర్, హుసేని, మహేష్, బిజెపి కార్యకర్తలు, గ్రామ ప్రజలు, రైతులు, యువకులు పాల్గొనడం జరిగింది.

# మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో భారీ చేరికల పర్వం



జయశంకర్ భూపాలపల్లి మే 8(వుదయం ప్రతినిధి) రాష్ట్ర మంత్రి శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లో రోజు రోజుకు భారీ చేరికల పర్వం కొనసాగుతూనే ఉంది దానిలో భాగంగా బుధవారం నియోజకవర్గంలోని కమాన్ పూర్ లో కెన్ ఫంక్షన్ హాల్ లో కమాన్ పూర్ మండల బిఆరెస్ పార్టీ సీనియర్ నాయకుడు ఇనగంటి రామారావు ,పాలకుర్తి మండలము నుండి పీట్ల గోపాల్ మరియు మల్క రామస్వామి కమాన్ పూర్ మరియు పాలకుర్తి మండలాల నుండి సుమారు 600 మంది బిఆరెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు రాష్ట్ర మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. వారికి మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ పెద్దపల్లి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి గడ్డం వంశీకృష్ణ గెలుపుకై అందరూ కృషి చేయాలని కోరారు.

కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి అందరూ సహకరించుకుంటూ ముందుకెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కమాన్ పూర్ రామగిరి మండల కాంగ్రెస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు పండించిన వరి ప్రతీ గింజను కొనుగోలు చేస్తాం

## పౌరసరఫరాల కమీషనర్ డి.ఎస్. చౌహాన్





జగిత్యాల మే 8( వుదయం ప్రతినిధి):రైతులు పండించిన వరి ధాన్యం ప్రతీ గింజ ను కొలుగోలు చేస్తామని పౌరసరఫరాల కమీషనర్ డి.ఎస్. చౌహాన్ అన్నారు. బుధవారం రోజున మల్యాల మండలం రామన్న పెట్ గ్రామంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, రైతులు పండించిన వరి ప్రతీ గింజను కొనుగోలు చేస్తామని, రైతులకు సహకరిస్తామని, భరోసా కల్పిస్తామని తెలిపారు. గత రెండు మూడు రోజుల నుండి పలు జిల్లాల్లో పర్యటిస్తున్నామని, అకాల వర్షాల వలన రైతులు భయపడాల్సిన అవసరం లేదని, ఎలాంటి అపోహలు పెట్టుకోవద్దని, ప్రతీ గింజను కొంటామని తెలిపారు. ఎండ ఉన్న సమయంలో ధాన్యం తూకం వేసి సంచుల్లో నింపాలని అన్నారు. ధాన్యం తేమ శాతం ఆయన పరిశీలించారు. కల్లాల లో ఉన్న ధాన్యం రైతుల వివరాలు అడిగి తెలుసుకున్నారు. గన్నీ సంచులు, టార్పాలిన్ అవసరం మేరకు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. అనంతరం కేంద్రంలో నిర్వహిస్తున్న రికార్డులను పరిశీలించారు. ధాన్యం కొనుగోలు చేసిన రైతుకు డబ్బుల చెల్లింపు విషయం రైతుకు ఫోన్ చేసి స్వయంగా మాట్లాడారు.

ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ రాంబాబు, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి సంపత్ రావు, జిల్లా వ్యవసాయ అధికారిణి వాణి, జిల్లా పౌర సరఫరాల అధికారి వెంకటేశ్వర్ రావు, పౌర సరఫరాల జిల్లా మేనేజర్ హతిరాం, తదితరులు, రైతులు పాల్గొన్నారు.

# మోడీ నేతృత్వంలో.......

## అవినీతి రహిత, అభివృద్ధి,సుస్థిర పాలన

## 10 న పేటలో మోడీ సభ



నారాయణపేట జిల్లా మేం 08(వుదయం ప్రతినిధి)ప్రధాని నరేంద్ర మోడీ 10 ఏళ్ల పాలనలో అవినీతి రహిత,అభివృద్ధి,సుస్థిర పాలన సాగిందని బిజెపి జాతీయ ప్రధాన కార్యదర్శి మురళీధర్ రావు అన్నారు.గత అరవై ఏళ్ల కాంగ్రెస్ పాలనలో అవినీతి ప్రజల మధ్య విభజన విద్వేషాలు,కుటుంబ పాలన సాగిందని విమర్శించారు .బుధవారం నారాయణపేట కు వచ్చిన ఆయన 10న జరగబోయే ప్రధాని నరేంద్ర మోడీ సభ ఏర్పాట్లను పరిశీలించారు.అనంతరం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మురళీధర్ రావు మాట్లాడుతూ కాంగ్రెస్ కుటుంబ పాలన ,విద్వేష పాలనలో దేశం అనగారిపోయిందన్నారు.నాటు పాకిస్తాన్ విభజనకు కాంగ్రెస్ ఉప్పుకొక పోయి ఉంటే యుద్దాలు వచ్చేవి కావని అన్నారు.దేశం అంతా ఐక్యంగా ఉండేదని అన్నారు.కుటుంబ పాలన సాగించి అవినీతికి పాల్పడి దేశాన్ని అధోగతి పాలు చేశారని అన్నారు.కానీ ప్రధాని నరేంద్ర మోడీ చానిక్యంతో దేశ ఆర్థిక పరిస్థితిని చక్కదిద్దరని అన్నారు.నేడు భారత్ ఆర్థిక పరిస్థితిలో ప్రపంచంలో 5వ స్థానంలో నిలబెట్టాలని ఆస్థానాన్ని 3 వరకు తగ్గించి విశ్వగురు గా దేశాన్ని నిలిపే దిశలో చర్యలు తీసుకుంతున్నారని అన్నారు.ఇండియా కూటమి అవినీతి పార్టీలకు సారథ్యం వహిస్తుంటే ఎన్డీఏ కూటమి దేశ హితం,అభివృద్ధి కోసం సారథ్యం వహిస్తున్నది అన్నారు.బిజెపి నేడు దేశంలోనే కాక ప్రపంచం లోనే అతిపెద్ద రాజకీయ పార్టీగా అవతరించిందని అన్నారు.మూడో సారి ప్రధానిగా నరేంద్ర మోడీని చేసేందుకు దేశ ప్రజలు సంసిద్ధులుగా ఉన్నారని చెప్పారు. ఈ నెల 10న నారాయణపేట జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోడీ ఎన్నికల సభలో పాల్గొంటారని అనంతరం హైద్రాబాద్ ఎల్ బి స్టేడియంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారని తెలిపారు.ప్రధాని సభలను విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో ఎమ్మెల్సీ ఈ వి ఎన్ రెడ్డి, బిజెపి రాష్ట్ర జిల్లా నాయకులు నాగురావు నామాజీ,కే. రతంగ్ పాండురెడ్డి,బంగారు శృతి,పవన్ కుమార్,పి.శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# పట్నం సునీత మహేందర్ రెడ్డిని భారీ మెజారిటీతో గెలిపించాలి..

## : కాంగ్రెస్ ఇంచార్జి కోలన్ హన్మంత్ రెడ్డి



కుత్బుల్లాపూర్, మే 8,(వుదయం ప్రతినిధి ),కుత్బుల్లాపూర్ నియోజకవర్గం 125 డివిజన్ గాజులరామారం న్యూ సిటీ ప్యాలస్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన బూత్ స్థాయి ఇంచార్జిల సమావేశానికి ముఖ్య అతిధిగా ఏఐసీసీ ఆబ్జర్వర్, తమిళనాడు ఎంపీ జోతి మణి, నియోజకవర్గ ఆబ్జర్వర్ బంద్రు శోభారాణి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కొలన్ హన్మంత్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే కూన శ్రీశైలం గౌడ్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శులు భూపతి రెడ్డి, జ్యోత్స్నా శివారెడ్డి, పున్నారెడ్డి, మాజీ జడ్పీ వైస్ చైర్మన్ బొంగునూరి ప్రభాకర్ రెడ్డి, జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆర్. లక్ష్మి పాల్గొన్నారు. ఈ సందర్బంగా హన్మంత్ రెడ్డి మాట్లాడుతూ రానున్న నాలుగు రోజులు ఏంతో కీలకమని బూత్ స్థాయిలో ఓటరును కలిసి చేతి గుర్తుకు ఓటేసి కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సునీత మహేందర్ రెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ఐ ఎన్ టీ యూ సి రాష్ట్ర నాయకులు, గుంజ శ్రీనివాస్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అవిజె జేమ్స్, డీసీసీ ఉపాధ్యక్షులు శ్రావణ్ కుమార్, ఏ బ్లాక్ అధ్యక్షులు బండి శ్రీనివాస్ గౌడ్, బి బ్లాక్ అధ్యక్షులు బొంగునూరి శ్రీనివాస్ రెడ్డి, దుండిగల్ అధ్యక్షులు నవీన్ రెడ్డి, కొంపల్లి అధ్యక్షులు బైరి ప్రశాంత్ గౌడ్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు సంజీవ్ రెడ్డి, జహంగీర్ భాయ్, డివిజన్ అధ్యక్షులు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, మహిళా నాయకులు, మైనారిటీ నాయకులు, బూత్ ఇంచార్జిలు తదితరులు పాల్గొన్నారు.

# బిల్డర్ నిర్లక్ష్యం, నాణ్యతలోపమే ప్రమాదానికి కారణం...

## : కాంగ్రెస్ నాయకులు



కుత్బుల్లాపూర్, మే 8,(వుదయం ప్రతినిధి ),మంగళవారం కురిసిన భారీ వర్షానికి బాచుపల్లి రేణుక ఎల్లమ్మ కాలనీలో నిర్మాణంలో ఉన్న భవనం రిటైనింగ్ వాల్ (అడ్డ గోడ) కూలి పక్కనే ఉన్న కార్మికులు నివసిస్తున్న రేకుల షెడ్స్ పై పడి 7 మంది మృతి చెందిన విషయం తెలుసుకుని దిగ్భ్రాంత్రి, తీవ్ర విచారం వ్యక్తం చేస్తూ సంఘటన స్థలానికి చేరుకుని అక్కడి పరిస్థితులను మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి పట్నం సునీత మహేందర్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ కోలన్ హనుమంత్ రెడ్డి, కుత్బుల్లాపూర్ కాంగ్రెస్ పార్టీ కో ఆర్డినేటర్ బంద్రు శోభారాణి, మేయర్ కోలన్ నీలా గోపాల్ రెడ్డితో కలిసి టిపిసిసి ప్రధాన కార్యదర్శి, కుత్బుల్లాపూర్ నియోజకవర్గ కాంగ్రెస్ నాయకులు నర్సారెడ్డి భూపతిరెడ్డి పరిశీలించారు.

ఈ సందర్భంగా నర్సారెడ్డి భూపతిరెడ్డి మాట్లాడుతూ బిల్డర్ నిర్లక్షం, నాణ్యతా ప్రమాణాలు పాటించకుండా నిర్మాణం చేపట్టడం వల్లనే ప్రమాదం జరిగిందని తెలిపారు. మృతులకు, క్షతగాత్రులకు పరిహారం వచ్చేలా కృషి చేసి,బిల్డర్ పైన కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు.

ఈ కార్యక్రమంలో ఎన్ఎంసీ కాంగ్రెస్ అధ్యక్షుడు కోలన్ రాజశేఖర్ రెడ్డి, స్థానిక డివిజన్ కార్పొరేటర్ కోలన్ వీరేందర్ రెడ్డి, ఫ్లోర్ లీడర్ కార్పొరేటర్ ఆగం పాండు ముదిరాజ్, మహిళా అధ్యక్షురాలు కడియాల ఇందిర, తదితరులు పాల్గొన్నారు.

## వీ.ఎఫ్.సి సెంటర్లలో ఈ నెల 10 వరకు పోస్టల్ బ్యాలెట్ సదుపాయం సద్వినియోగం చేసుకోవాలి : రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక.



రంగారెడ్డి జిల్లా ,మే 08(వుదయం ప్రతినిధి): ప్రస్తుత పార్లమెంటు ఎన్నికలకు సంబంధించి ఓటరు ఫెసిలిటేషన్ సెంటర్ల (వీ.ఎఫ్.సి) ద్వారా పోస్టల్ బ్యాలెట్ ను వినియోగించుకునేందుకు వీలుగా ఎన్నికల సంఘం ఈ నెల 10 వ తేదీ వరకు గడువును పొడిగించిందని చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, కలెక్టర్ శశాంక తెలిపారు. వాస్తవానికి బుధవారం ( ఈ నెల 8 ) నాటితో గడువు ముగియగా, ఈ.సీ మరో రెండు రోజుల పాటు గడువు పొడిగించిందని అన్నారు. ఎన్నికల విధులలో పాల్గొంటున్న సిబ్బంది ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ సూచించారు.

చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గం పరిధిలోని మహేశ్వరం, రాజేందర్ నగర్, చేవెళ్ళ శేరిలింగంపల్లి, పరిగి, వికారాబాద్, తాండూర్ సహాయ రిటర్నింగ్ అధికారుల కార్యాలయాలలో ఏర్పాటు చేసిన ఓటరు ఫెసిలిటేషన్ కేంద్రాలలో ఈ నెల 07 వ తేదీ (మంగళవారం సాయంత్రం) వరకు 16,088 మంది పోస్టల్ బ్యాలెట్ ద్వారా తమ ఓటు హక్కును వినియోగించుకున్నారని తెలిపారు. చేవెళ్ళ పార్లమెంటు సెగ్మెంట్ పరిధిలో 1115 మంది 85 సంవత్సరాలకు పైబడిన సీనియర్ సిటిజన్లు, దివ్యంగులు ఓట్ ఫ్రమ్ హోమ్ లో భాగంగా ఇంటి నుండే ఓటు హక్కును వినియోగించుకునేందుకు వీలుగా దరఖాస్తులు చేసుకుని అర్హులుగా నిర్ధారించబడగా, ప్రత్యేక ఓటింగ్ బృందాలు వారి ఇళ్లకు వెళ్లి గోప్యతను పాటిస్తూ 994 మంది ఓటర్ల నుండి ఓటును సేకరించడం జరిగిందని కలెక్టర్ తెలిపారు.

## హస్తం వీడి గులాబీ కండువాలు కప్పుకున్న కార్యకర్తలు



వెల్దండ: మే 8 (వుద యం ప్రతినిధి) మండల పరిధిలోని అజిలాపూర్ గ్రామానికి చెందిన కాంగ్రెస్ నాయకులు రమేష్ గౌడ్ తో పాటు గ్రామ స్థులు బుధవారం బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ వెంకట్ రెడ్డి మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్,ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి జడ్పీటిసి విజితా రెడ్డి ఆధ్వర్యంలో బీ ఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ మేరకు వీరందరికీ గులాబీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అనంతరం విలేకరుల సమా వేశంలో వారు మాట్లాడారు.పార్ల మెంట్ ఎన్నికలలో బీఆర్ఎస్ పార్టీ విజయం సాధి స్తుందని,నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ప్రవీణ్ కుమార్ లక్ష మెజార్టీ తో విజయం సాధిస్తారని అన్నారు. ఈ కార్య క్రమంలో మాజీ ఎంపీ పుట్ట రాంరెడ్డి వైస్ ఎంపిపి అనిల్ కుమార్ నాయకులు శేఖర్ మధు సూదన్ రెడ్డి నిరంజన్ యాదగిరి రవికుమార్ గౌడ్ కరుణాకర్ రెడ్డి చంద్ర మోహన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆలయ నూతన కమిటీ ఎన్నిక



రామకృష్ణాపూర్ /మే 08(వుదయం ప్రతినిధి) రామకృష్ణాపూర్ పట్టణం లోని శ్రీ విజయ గణపతి దేవాలయం నూతన కమిటీని బుధవారం రోజున గాదిరాజు కృష్ణమూర్తి గురుస్వామి ఆధ్వర్యంలో ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులుగా గాదిరాజు కృష్ణమూర్తి, ఉపాధ్యక్షులుగా హనుమాన్ల శ్రీధర్ రెడ్డి, ఊడుగుల సురేందర్, సంయుక్త కార్యదర్శిలు గా ఆకినపల్లి సురేష్,వేముల హరిప్రసాద్,ఆర్గనైజింగ్ సెక్రటరీగా తేజావత్ రామకృష్ణ, బోనాల మునుస్వామి, కోశాధికారిగా సీతారాంరెడ్డి, కొట్టాల రాజయ్య కార్యదర్శులుగా ముక్కెర రమేష్,ముద్దసాని శ్రీనివాస్,అడ్వైజర్స్ గా శఠగోపం కిష్టయ్య, బండి మల్లేష్, లక్కిరెడ్డి రాజిరెడ్డి,నూనె శ్రీనివాస్, గోనెల సతీష్, చంద్రగిరి రమేష్, మీడియా ఇన్చార్జిగా అరింద వెంకటస్వామి, కార్యవర్గ సభ్యులుగా నరెడ్ల వెంకన్న, నల్లగొని కుమారస్వామి, తదితరులను ఎన్నుకోవడం జరిగింది.

## రైతులు ఎవరు అధైర్య పడవద్దు

- ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య
- ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ఇబ్బందులు పడకుండా చూడాలి
- అధికారులకు ఆదేశాలు జారీ చేసిన ఇచ్చిన ప్రభుత్వ విప్ బిర్లా



యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : ఆలేరు నియోజకవర్గంలోని పలు మండలాల్లో ఆకాల వర్షం వల్ల ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద ధాన్యం తడిసి పోవడం చాలా బాధాకరమనీ ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య సానుభూతి వ్యక్తం చేశారు. బుధవారం ఉదయం యాదాద్రి జిల్లా జాయింట్ కలెక్టర్ కు ప్రభుత్వ విప్ బిర్లా ఐలయ్య ఫోన్ చేసి మిల్లర్లు ఇబ్బందులు పెట్టకుండా చూడాలని, లారీలను కేంద్రాలకు పంపించి వడ్లు కొనుగోలు చేయాలన్నారు. రైతులకు ధైర్యం నింపి ఎక్కడ ఇబ్బందులు తలెత్తకుండా చూడాలని అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని పూర్తిస్థాయి మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని ఆదేశించారు.

## ఎంసిఎంసి కేంద్రాన్ని, కంట్రోల్ రూమ్ ను సందర్శించిన పరిశీలకులు



రంగారెడ్డి జిల్లా,మే 08(వుదయం ప్రతినిధి): చేవెళ్ళ పార్లమెంటు ఎన్నికలను పురస్కరించుకుని సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో ఏర్పాటు చేసిన మీడియా సర్టిఫికేషన్ అండ్ మానిటరింగ్ కమిటీ (ఎంసిఎంసి) సెంటర్ ను, కంట్రోల్ రూమ్ ను ఎన్నికల వ్యయ పరిశీలకులు రాజీవ్ చాంద్రాలు బుధవారం పరిశీలించారు. చేవెళ్ళ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నిక సందర్భంగా ఎంసిఎంసి ద్వారా చేపడుతున్న కార్యకలాపాల గురించి అడిగి తెలుసుకున్నారు. ఎంసిఎంసి కేంద్రంలోని రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించారు. అనంతరం ఐ.డి.ఓ.సిలో నెలకొల్పిన కంట్రోల్ రూంను సందర్శించారు. 1950 టోల్ ఫ్రీ ద్వారా వస్తున్న ఫిర్యాదులు, వాటిని పరిష్కరిస్తున్న తీరుతెన్నులు గమనించారు. చెక్ పోస్ట్ ల వద్ద ఎస్.ఎస్.టీ బృందాల పని తీరును, అలాగే ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాల పనితీరును కంట్రోల్ రూంలో జీపీఆర్ఎస్ విధానం ద్వారా పర్యవేక్షిస్తున్న విధానాన్ని పరిశీలించారు. అబ్జర్వర్ల వెంట జిల్లా రెవెన్యూ అధికారి సంగీత, సంబంధిత అధికారులు తదితరులు ఉన్నారు.

# సేవాదళ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ విస్తృత ప్రచారం....

## ఇంటింటా ప్రచారం నిర్వహించిన సేవాదళ్ నేతలు...



కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ జువ్వాడి నర్సింగరావు ఆదేశాల మేరకు నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి జీవన్ రెడ్డి గెలుపును కాంక్షిస్తూ మల్లాపూర్ లో బుధవారం ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించి సేవాదళ్ నేతలు అనంతరం వారు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అమలు పరుస్తున్న ఆరు గ్యారంటీ లపై ప్రజలకు ఇంటింటికి ప్రచారం చేస్తూ అవగాహన కల్పించారు పార్లమెంటు ఎన్నికలు ముగిసిన తర్వాత మహాలక్ష్మి పథకం ద్వారా ప్రతి మహిళకు 2500 ఇస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడిన వెంటనే ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు 200 యూనిట్లకు ఉచిత విద్యుత్ ప్రతి మహిళకు ఉచిత బస్సు సౌకర్యం ఆరోగ్యశ్రీ 10 లక్షలకు పెంపు వంటి పథకాలను అమలు చేసిందన్నారు రానున్న రోజుల్లో మరెన్నో ప్రజలకు ఉపయోగపడే విధంగా అభివృద్ధి సంక్షేమ పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభిస్తుందన్నారు జీవన్ రెడ్డి చేతి గుర్తు పై ఓటు వేసి భారీ మెజార్టీతో గెలిపించాలని కోరారు ఈకార్యక్రమంలో కాంగ్రెస్ సేవాదళ్ పార్లమెంట్ ఇంచార్జ్ శ్రీగద్దె నరహరి మల్లాపూర్ పట్టణ సేవాదళ్ అధ్యక్షులు ఉప్పులుటి నగేష్ సురేష్ వనతడుపుల వెంకటేష్ మల్లాపూర్ కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## ఉపాధి హామీ కూలీలను కలిసి ఓట్లు అభ్యర్థించిన జువ్వాడి నర్సింగరావు



కోరుట్ల మే 08 (వుదయం ప్రతినిధి) మల్లాపూర్ మండలం ముత్యంపేట గ్రామంలో ఉపాధి హామీ కూలీలను కలిసి రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో నిజామాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని అభ్యర్థించిన కోరుట్ల నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ జువ్వాడి నర్సింగరావు అనంతరం ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఏర్పడితే ఉపాధి హామీ కూలీలకు పనికి తగిన వేతనం అందిస్తామన్నారు కావున ఈనెల 13న జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నిజామాబాద్ పార్లమెంట్ అభ్యర్థి తాటిపర్తి జీవన్ రెడ్డి చేతి గుర్తుపై ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు అనంతరం వారికి మజ్జిగ ప్యాకెట్లను పంపిణీ చేశారు ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వివిధ హోదాల నాయకులు కార్యకర్తలు యువకులు ఉపాధి హామీ కూలీలు తదితరులు పాల్గొన్నారు

## అయిజ 19 వార్డులో ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న కాంగ్రెస్ నేతలు



అలంపూర్ మే 8 (వుదయం ప్రతినిధి) పార్లమెంటు ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని నాగర్ కర్నూల్ పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి డాక్టర్ మల్లు రవి గెలుపు కోసం బుధవారం అయిజ పట్టణం 19 వార్డు కౌన్సిలర్ మాస్టర్ షేక్షావలి ఆచారి సూచన మేరకు 19 వ వార్డులో ఇంటిఇంటికి తిరుగుతూ హస్తం గుర్తుపై ఓటు వేసి, వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని నాయకులు కోరారు. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పొందుపరిచిన ఐదు గ్యారంటీలను, రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీల సంక్షేమ పథకాలను ప్రజలకు వివరిస్తూ ప్రతి గడపను తట్టుతూ ప్రచారాన్ని జిల్లా జనరల్ సెక్రెటరీ ఎన్.సాంబశివుడు, నాయకులు, కార్యకర్తలు తదితరులు ప్రచారం చేశారు.

## ఉర్సు ఉత్సవాల్లో పాల్గొన్న టి జె యు జిల్లా అధ్యక్షులు షానూర్



యాదాద్రి భువనగిరి / యాదగిరిగుట్ట మే వుదయం ప్రతినిధి : మండలం లోని మహబూబ్ పేట గ్రామంలో ప్రసిద్ధి చెందిన హజరత్ సయ్యద్ అక్రముల్ల షా ఖాద్రి ఉర్ఫ్ ఉజాలేశా ఖాద్రి రహమతుల్లాలై ఉర్సు ఉత్సవాల్లో భాగంగా దర్గాలో ప్రత్యేక ప్రార్థన చేసిన తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా అధ్యక్షులు మొహమ్మద్. షానూర్. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజల సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో దర్గా ముత్తవల్లి మొహమ్మద్ అబ్దుల్ కరీం ఖాద్రి, హాఫిజ్ మహమ్మద్ మస్తాన్ అలీ నిజామి యాకూబి, మొహమ్మద్ అజిజ్, మొహమ్మద్ చాన్ తదితరులు పాల్గొన్నారు.

## మృతి ని కుటుంబానికి విరాళం అందజేత....



కోరుట్ల మే 08 (వుదయం ప్రతినిధి) కోరుట్ల మండలం మాదాపూర్ గ్రామానికి చెందిన మహమ్మద్ నబి ఇటీవలే సౌదీలో మరణించడం జరిగింది వారి కుటుంబాన్ని పరామర్శించి వారి కుటుంబానికి అండగా ఉండాలని మాదాపూర్ గ్రామానికీ చెందిన ఆదర్శ యూత్ వారు మహమ్మద్ నబి కుటుంబానికి 85,016 /- (అక్షరాల ఎనభై ఐదు వేల పదహారు రూపాయల) విరాళాలను స్థానిక మాజీ సర్పంచ్ భారత రాష్ట్ర సమితి పార్టీ కోరుట్ల మండల అధ్యక్షులు దారిశెట్టి రాజేష్ ప్యాక్స్ చైర్మన్ గడ్డం ఆదిరెడ్డి యూత్ ప్రెసిడెంట్ బాధినేని కాశిరెడ్డి ఆదర్శ యూత్ సభ్యులు అందచేయడం జరిగింది

# కాంగ్రెస్ పార్టీలో చేరిన మాజీ సర్పంచ్ మెడపట్ల దుబ్బయ్య



ధర్మపురి మే 08(వుదయం విలేకరి):తెలంగాణ రాష్ట్ర మాదిగ జేఏసీ వ్యవస్థాపకులు పిడమర్తి రవి ఆదేశాల మేరకు బుధవారం తెలంగాణ రాష్ట్ర ఐటీ,పరిశ్రమల శాఖా మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు సమక్షంలో రామయ్యపల్లె తాజా మాజీ సర్పంచ్ మెడపట్ల దుబ్బయ్య కాంగ్రెస్ పార్టీలో చేరగా సాధరంగా ఆహ్వానించి పార్టీ కండువా కప్పారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళితులు సామాజికం ఆర్థికంగా, రాజకీయంగా అభివృద్ధి చెందాలంటే కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమని అన్నారు. ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నీ గెలిపించాలని కోరారు.

# 10వ బూత్ ధర్మపురంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం

యాదాద్రి భువనగిరి / మే 8 వుదయం ప్రతినిధి : మోత్కూరు మున్సిపాలిటీ పరిది లోని ధర్మపురం గ్రామంలో 10వ బూత్ లో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఇంటింటి ప్రచారం నిర్వహించారు.

భువనగిరి పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి నీ భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ ఆదేశాల మేరకు ఇంటింటి ప్రచారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జినుకల కనకయ్య, వర్రే లింగయ్య,



అంకర్ల రమేష్, జినుకల లింగయ్య, వర్రే మధు, అంబటి నాగరాజు, వర్రే సురేష్, ఏనుగుల నర్సింహా, జటంగి నరేందర్, జినుకల సంజీవ, జీనుకల రాములు, ఎల్లంల మదర్, అంబటి సాయి, జీనుకల నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.

# అయ్యప్ప దేవాలయంలో అమావాస్య ప్రత్యేక పూజలు



నారాయణపేట జిల్లా మే08(వుదయం ప్రతినిధి)అమావాస్య సందర్భంగా పట్టణం లోని యాద్గీర్ రోడ్ లో గల అయ్యప్ప స్వామి దేవాలయంలో రాజు ఆధ్వర్యంలో భక్తులకు
అన్నదానకార్యక్రమంనిర్వహించారు. అంతకు ముందు స్వామివారి మూల విరాట్ విగ్రహానికి విశేష పంచామృతాభిషేకం అలంకర పంక్తి నైవేద్యం ప్రత్యేకపూజలు నిర్వహించారు. ఆలయ అధ్యక్షులు మనోహర్ ప్రసాద్ గౌడ్ మాట్లాడు తు అమావాస్య రోజున భక్తుల
కు అన్నదానం చేయదలచిన వారు స్వచ్ఛందంగా ముందు కురావాలని అన్నదానం చేయడం వలన ఇతరుల ఆకలిని తీర్చిన
వారావుతారని కోరారు. కార్యక్రమంలో సుధాకర్ ప్రసాద్ గౌడ్, శేఖర్ రెడ్డి, సూరి, సైదప్ప, శంకర్ ,మహిళ లు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# వచ్చేది ఇందిరమ్మ రాజ్యమే:

## ఇంటింటి ప్రచారంలో పాల్గొన్న మాజీ ఎమ్మెల్యే సంపత్ కుమార్

అలంపూర్ మే 8 (వుదయం ప్రతినిధి) రాబోవు పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం అలంపూర్ నియోజకవర్గంలోని ఉండవెల్లి మండల కేంద్రంలో ఏఐసీసీ కార్యదర్శి మాజీ శాసనసభ్యులు డాక్టర్ ఎస్ ఏ. సంపత్ కుమార్ ఇంటింటి ప్రచారంలో పాల్గొని పార్లమెంట్ అభ్యర్థి అయిన మల్లు రవి ని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన వలు సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా సంపత్ కుమార్ మాట్లాడుతూనాగర్ కర్నూల్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి అయిన మల్లు రవి రెండుసార్లు ఎంపీగా కొనసాగి ప్రజల పట్ల ఎంతో అవగాహన ఉన్న పెద్ద మనిషి గనుక తప్పకుండా హస్తం గుర్తుపై మీ అమూల్యమైన ఓటు వేసి అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. పదేళ్లుగా పాలించిన బిజెపి దేశంలో



ఎలాంటి అభివృద్ధి సాధించలేదని కేవలం కుల మతాల మధ్య చిచ్చులు పెట్టి దేవుని పేరు చెప్పి ఓట్లను దండుకునే ప్రయత్నం చేస్తుందని ,ప్రస్తుతం ఉన్న బిజెపి పార్లమెంట్ అభ్యర్థి వాళ్ళ నాయన ఒక పార్టీలో ఎంపీగా ఉ ండి మరో పార్టీకి కొడుకు టికెట్ ఇప్పించుకొని కుల మతాల మధ్య విషపూరిత ప్రచారాన్ని కొనసాగిస్తున్నారని బిజెపి పై ఎద్దేవా చేశారు. అదేవిధంగా టిఆర్ఎస్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ బహుజనుల పక్షాన నిలబడి అభివృద్ధి సాధిస్తానని చెప్పి ఐదేళ్లుగా అవినీతి పాలన సాగించిన కేసీఆర్ బినామీగా పనిచేసి ప్రస్తుతం టిఆర్ఎస్ లో కొనసాగుతూ మరోసారి అవినీతి పాలనకు పునాదులు వేయడానికి ప్రయత్నం చేస్తున్నాడని ఆరోపించారు. గతంలో కాంగ్రెస్ పార్టీ ఇందిరమ్మ రాజ్యంలో సాధించిన అభివృద్ధి మరోసారి రేవంత్ రెడ్డి నాయకత్వంలో ఏర్పడిన ప్రభుత్వం ఇందిరమ్మ ఇండ్లను ,ఉ చిత విద్యుత్తును, 500 కే గ్యాస్ సిలిండర్ను ,ఉచిత బస్సు సౌకర్యాన్ని కల్పిస్తూ, తెలంగాణ రాష్ట్ర పునర్ నిర్మాణ అభివృద్ధికి శ్రీకారం చుడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ నాయకులు, కార్యకర్తలు, పెద్ద సంఖ్యలో ఉన్నారు.

# కొనసాగుతున్న కాంగ్రెస్ లో చేరికల పర్వం

## మెల్ల మెల్లగా ఖాళీ అవుతున్న బి. ఆర్. ఎస్



చెన్నరావుపెట. మే. 8 (వుదయం న్యూస్ ప్రతినిధి)మాట ఇస్తే ఇచ్చిన మాట తప్పని పార్టీ కాంగ్రెస్ పార్టీ.
దేశం లోనే మొట్ట మొదటి సారిగా ఏకకాలం లో రుణమాఫీ చేసిన ఘనత కాంగ్రెస్ పార్టీదే.. లిఆగస్టు 15 తరువాత కచ్చితంగా రుణమాఫీ చేస్తాం....ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డిలి బిఆర్ఎస్ పార్టీ నుండి సొసైటీ డైరెక్టర్ యూత్ ప్రెసిడెంట్ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఈ రోజు కోనాపురం గ్రామం నుండి మహబూబాబాద్ పార్లమెంటు ఎన్నికల భాగంగా నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి గారి ఆధ్వర్యంలో అమీనాబాద్ సొసైటీ డైరెక్టర్ అనుముల రవి కోనాపురం గ్రామ టిఆర్ఎస్ పార్టీ యూత్ అధ్యక్షుడు గోనె నరేష్ టిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండి శ్రీనివాస్,రాజేశ్వరరావు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు కళ్లెపు రాజశేఖర్,మాజీ ఎంపిటిసి ఆవుల రాములు,మాజీ ఉపసర్పంచ్ మండల నరసింహా రాములు,సొసైటీ డైరెక్టర్ వీరా రెడ్డి,గ్రామ కాంగ్రెస్ నాయకులు ఉప్పునూతల లింగమూర్తి చారి,యువ నాయకులు మైదం రాకేష్, అనుముల రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు

# ఎన్ ఎస్ యు ఐ పట్టణ కార్యదర్శిగా షేక్ అబేద్



యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : ఎన్ ఎస్ యు ఐ భువనగిరి పట్టణ కార్యదర్శిగా షేక్ అబేద్ ను నియమిస్తూ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్, పట్టణ అధ్యక్షులు ఎండీ. షరీఫ్ బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా అబేద్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి పదవి ఇచ్చినందుకు జిల్లా, అసెంబ్లీ, పట్టణ కమిటీకి కృతజ్ఞతలు తెలియజేశారు.

# మృతు రాలి కుటుంబానికి 5 వేల ఆర్థిక సహాయం అందజేత

## రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి



వెల్దండ మే 8 (వుద యం ప్రతినిధి) మండల పరిధిలోని ఈదమ్మ బండ తండా లో బుధవారం అనారోగ్యంతో నేనావత్ ఉంగ్లి మృతి చెందింది ఈ విషయం తెలుసుకున్న రాష్ట్ర ఫుడ్ కమిషన్ చైర్మన్ గోలి శ్రీనివాస్ రెడ్డి గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5వేల ఆర్థిక సహాయం అందజేశారు. మాజీ ఎంపిపి పుట్ట రామ్ రెడ్డి,మాజీ వైస్ ఎంపిపి అనిల్ కుమార్, నాయకులు భాస్కర్ రావు,వెంకట్ రెడ్డి తిరుమల్ రావు,రాజు నాయక్, శేఖర్,నిరంజన్, సింగల్ విండో డైరెక్టర్ నాగులు నాయక్,శంకర్ నాయక్,శ్రీనివాస్,మహేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రభ విలేకరికి ఘన నివాళి.



లక్షెట్టిపేట మే 8:( వుదయం విలేకరి ):మున్సిపాలిటీలో ఆంధ్రప్రభ దినపత్రిక పాత్రికేయుడైన వేల్పుల తిరుమలేష్ మృతికి సంతాపంగా బుధవారం లక్షెట్టిపేట ప్రెస్ క్లబ్ ఆధ్వర్యంలో చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ప్రెస్ క్లబ్ అధ్యక్షుడు భువనగిరి కుమార్ మాట్లాడుతూ.... ఆంధ్రప్రభ సీనియర్ పాత్రికేయుడు వేల్పుల తిరుమలేష్ భౌతికంగా లేకున్నా ఆయన చేసిన సేవలు మరువలేనిమని అన్నారు. గతంలో వివిధ దినపత్రికల్లో తన సేవలను అందించారు. ఈ కార్యక్రమంలో చేరుకు వేణుగోపాల్, నంది తిరుపతి, జావిద్ హుస్సేన్, సంతోష్, శశిధర్ రెడ్డి, నరేష్, కిరణ్, తదితరులు పాల్గొన్నారు.

# గడపగడపకు బిఆర్ఎస్ ఎన్నికల ప్రచారం



జన్నారం,మే 8(వుదయం ప్రతినిధి) మండలంలోని కిష్టాపూర్ గ్రామంలో టీఆర్ఎస్ పార్టీ నాయకులు లోక్ సభ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. పార్లమెంట్ ఎన్నికల ప్రచారంలో భాగంగా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సక్కు కారు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలంటూ గడప గడపకు ప్రచారం చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు ఆడేపు లక్ష్మీనారాయణ,వాసాల రవి, గట్టు మహేష్, వాసాల అశోక్ ,చింతల శివ, ఐరగడ్డ దత్తు, మందపెల్లి రాజు , గొట్ల రాజేష్, ముల్కాల రమేష్, మూగల భాస్కర్, సోగాల రాజన్న, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రాజోలి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీ ఎంపిక

దేవరకద్ర, మే 8(ఎ.ఎం.ఎస్): దేవరకద్ర నియోజకవర్గంలోని కౌకుంట్ల మండలం రాజోలి కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని బుధవారం ఏర్పాటు చేశారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యం రాఘవేందర్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి కిషన్ రావు ఆధ్వర్యంలో ఎంపిక చేశారు.
అధ్యక్షులుగా వి. తిరుపతిరెడ్డి, ఉపాధ్యక్షులుగా పి. రామాంజనేయులు, ప్రధాన కార్యదర్శిగా టి. రాజు, కోశాధికారిగా పి. నరేష్ లతో పాటు కార్యవర్గ సభ్యులను ఎంపిక చేశారు.

# భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని

## భారత రాజ్యాంగాన్ని రక్షించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉంది... ప్రజా గాయకుడు గద్దర్ కూతురు వెన్నెల...

అచ్చంపేట 2024 మే08 (వుదయం ప్రతినిధి) నాగర్ కర్నూల్ జిల్లా...భారత రాజ్యాంగం ప్రమాదంలో ఉందని రాజ్యాంగాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందని దివంగత ప్రజా గాయకుడు యుద్ధ నౌక గద్దర్ కుమార్తె వెన్నెల అన్నారు. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా బుధవారం నాగర్ కర్నూల్ జిల్లా అచ్చంపేట పట్టణంలో నిర్వహించిన మహిళా సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె మహిళలను ఉద్దేశించి మాట్లాడుతూ బిజెపి ప్రభుత్వం ఈసారి వస్తే రాజ్యాంగం రద్దయి తీరుతుందని మన బ్రతుకులు ప్రమాదంలో పడతాయని ఆమె గుర్తు చేశారు. మనువాదాన్ని అమలు చేయడమే



వారు లక్ష్యంగా హిందూ దేశం కోసం బిజెపి ప్రయత్నం చేస్తుందని వారు విమర్శించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా రాజ బాన్సి దేవి, ఎంఎల్ఏ డాక్టర్ వంశీకృష్ణ , డిసిసి వైస్ ప్రెసిడెంట్ అడ్వకేట్ కొయ్యల శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

# ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ ఓటు వేయాలి - జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే



యాదాద్రి భువనగిరి / మే వుదయం ప్రతినిధి : ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో ప్రజలందరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి ఓటు వేయాలని, అందుకోసం అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టరు హనుమంతు కే.జెండగే అన్నారు. బుధవారం నాడు రాయగిరిలో పోలీసు ఫ్లాగ్ మార్చ్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ.... ఈనెల 13న ఓటు హక్కు ఉన్న ప్రతి ఒక్కరూ పోలింగ్ కేంద్రాలకు వచ్చి తమ ఓటును వినియోగించుకోవాలని, ప్రశాంతంగా, పారదర్శకంగా ఓటు వేసే ప్రక్రియకు అన్ని ఏర్పాట్లు చేయడం జరిగిందని, ఎలాంటి ప్రలోభాలకు లొంగకుండా స్వేచ్ఛాయుత వాతావరణంలో తమకు నచ్చిన అభ్యర్థికి ఓటు వేయాలని, ఓటు వేయడం మన బాధ్యత అని, అలాంటి బాధ్యతను విస్మరించవద్దని కోరారు. ఎన్నికల కమీషన్ పోలింగ్ రోజున పోలింగ్ సమయం ఒక గంట అదనంగా పొడిగించడం జరిగిందని, ఉదయం 7.00 గంటల నుండి సాయంత్రం 6.00 వరకు పోలింగ్ జరుగుతుందని, పోలింగ్ కేంద్రాలలో అన్ని వసతులు కల్పించడం జరిగిందని, వృద్ధులు, దివ్యాంగులకు కోసం వీల్ చైర్స్ ఏర్పాటు చేయడం జరిగిందని, మెడికల్ కిట్లతో, ఓఆర్ఎస్ ప్యాకెట్లతో, త్రాగునీరు, నీడ కోసం టెంట్లు, టాయ్లెట్స్ వసతులు కల్పించడం జరిగిందని తెలియచేస్తూ ప్రతి ఒక్కరూ ఓటింగ్ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు. డిప్యూటీ పోలీసు కమీషనర్ రాజేశ్ చంద్ర మాట్లాడుతూ.. ఎన్నికల ప్రవర్తన నియమావళి అమలులో ఉ న్నదని, ఎవరైనా ప్రలోభాలకు గురిచేసినా, మద్యం, డబ్బులు, తదితర బహుమతులు ఇవ్వజూపినా, ఎన్నికల నిబంధనలను అతిక్రమించినా "సి" విజిల్ యాప్ ద్వారా, అలాగే 1950 ద్వారా ఫిర్యాదులు చేయాలని, అది తమ బాధ్యతగా గుర్తించాలని, ఎన్నికల ప్రక్రియలో భాగంగా ప్రతి స్థాయిలో పూర్తి బందోబస్తు ఏర్పాట్లు చేశామని, ఎలాంటి భయాలు లేకుండా ప్రజలు తమ ఓటు హక్కును స్వేచ్ఛాయుతంగా వినియోగించుకోవాలని కోరారు. కార్యక్రమలో రెవిన్యూ డివిజనల్ అధికారి అమరేందర్, అడిషనల్ డిసిపి లక్ష్మినారాయణ, ఎసిపి రవికిరణ్ రెడ్డి, సిఐ ప్రభాకరరెడ్డి, %హానూ% సంతోష్, సిఐఎస్ఎఫ్, ఏఆర్, సివిల్ పోలీసులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ తెచ్చిందే కాంగ్రెస్ పార్టీ

## హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రణవ్ బాబు.

కమలాపూర్ మే 8 (వుదయం ప్రతినిధి)కమలాపూర్, గూడూరు, నేరెళ్ల, గ్రామాలలో జరుగుతున్న ఉ పాధి హామీ పథకం కింద పనిచేస్తున్న కూలీల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ హుజూరాబాద్ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ బాబు ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజల ఆర్థిక పరిస్థితిని దృష్టిలో ఉంచుకొని గ్రామాల్లో పనిచేసే ఉపాధి హామీ పనులను అమలులోకి తెచ్చిన ప్రభుత్వమే కాంగ్రెస్ ప్రభుత్వం అని, రాహుల్ గాంధీ ప్రధానమంత్రి కాగానే ఉపాధి కూలీల ధరలు 400 రూపాయలకు పెంచేలా చర్యలు తీసుకుంటారని అన్నారు. కరీంనగర్ లోక్ సభ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి వెలిచాల రాజేందర్ రావు కి ఓటు వేసి గెలిపించాలని కోరారు. బిఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి పింఛన్లు ఇవ్వలేదని, కొత్త రేషన్ కార్డులు ఇవ్వలేదని ఇప్పుడు ఏ మొఖం పెట్టుకొని ఓట్లు అడగడానికి వస్తారని వారిని నిలదీయాలని ప్రజలను కోరారు. పదేళ్లు కేంద్రంలో



అధికారంలో ఉన్న బిజెపి పార్టీ పేద ప్రజల అభ్యున్నతి కోసం చేసింది ఏమీ లేదని, ఎంపీగా ఉన్న బండి సంజయ్ సైతం వారి ప్రభుత్వంలో కేంద్ర మంత్రి తో మాట్లాడి కమలాపూర్ కు బ్రిడ్జిని ఎందుకు త్వరితగతిన పూర్తి చేయలేదని ప్రశ్నించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజా పాలనలో సంక్షేమ పథకాలు అందరికీ అందుతాయని, రెండు రోజుల క్రితమే రైతుబంధును అందరి ఖాతాలో వేయడం జరిగిందని, ఇచ్చిన మాట ప్రకారం ఆగస్టు 15 లోపు రెండు లక్షల రుణమాఫీ కూడా చేయడం జరుగుతుందన్నారు. ఎన్నికలు పూర్తికాగానే కొత్త రేషన్ కార్డులు, పెన్షన్లు ఇచ్చేలా చర్యలు కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకుంటుందని హామీ ఇచ్చారు. దేవుడు ఫోటోలు పెట్టి అక్షింతలు పంపించుకుంటూ ఓట్లు అడిగే నాయకులకు తగిన గుణపాఠం చెప్పాలని ప్రజలను కోరారు. రామరాజ్యం, ఇందిరమ్మ రాజ్య స్థాపనకై కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని ఉపాధి కూలీలను కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు తౌటం రవీందర్, బాలసాని రమేష్,చరణ్ పటేల్, దేశిని ఐలయ్య, పోడేటి బిక్షపతి, పర్శురాములు, కృష్ణమూర్తి,గంధసిరి బిక్షపతి,పుల్ల మహేందర్, మాట్ల మనోజ్, మాట్ల రాజేష్, జన్ను బిక్షపతి, శనిగరపు రమేష్,షాడో వెంకీ తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్‌ను నమ్మొద్దు, బిఆర్ఎస్ మాయలో పడొద్దు - తడిసిన మల్లారెడ్డి



యాదాద్రి భువనగిరి / ఆత్మకూరు(ఎం) : మే వుదయం ప్రతినిధి : భువనగిరి పార్లమెంట్ బిజెపి అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్ ని గెలిపించాలని బిజెపి నాయకులు తడిసిన మల్లారెడ్డి కోరారు. మండలంలోని లింగరాజు పల్లి గ్రామంలో ఇంటింటి ప్రచారం మరియు ఉపాధి కూలీలను కలిసి కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ సందర్భంగా మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రజలను మభ్యపెట్టి.. ఉత్తమాటలు.. ఉద్దెరహామీలు ఇచ్చిన కాంగ్రెస్‌ను మరోసారి నమ్మి మోసపోవద్దని, తొమ్మిది సంవత్సరాల పాలనలో తెలంగాణకు అన్యాయం చేసిన బిఆర్ఎస్ మాయలో పడొద్దన్నారు. ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొట్టు అబ్బయ్య,సోషల్ మీడియా పార్లమెంట్ కో కన్వీనర్ గాడిపల్లి ఉదయ్ కుమార్, మాజీ మండల ప్రధాన కార్యదర్శి నాతి బిక్షపతి, మండల నాయకులు తుమ్మల మల్లారెడ్డి, పిక్క పరుశరాము, బూత్ అధ్యక్షులు మెట్టు కృష్ణారెడ్డి, గ్రామ యువకులు మత్స్యగిరి, మహిళ నాయకురాలు ఎడ్ల అనిత సత్తిరెడ్డి, దేవినేని శైలజ, తుమ్మల ప్రేమలత, బద్దం అనిత, నాతి వాణి, మెట్టు భారతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# సినిమా

## కార్తికేయ భజే వాయు వేగం నుంచి ఐశ్వర్యమీనన్ లుక్



ఆర్ఎక్స్ 100 ఫేం కార్తికేయ నటిస్తోన్న తాజా చిత్రం భజే వాయు వేగం కార్తికేయ 8గా వస్తోన్న ఈ మూవీని డెబ్యూ డైరెక్టర్ ప్రశాంత్ రెడ్డి డైరెక్ట్ చేస్తున్నాడు. సంఘటనల సుడిగుండంతో జీవితం తలకిందులుగా మారినప్పుడు ఏమి జరుగుతుందో తెలుసుకోవడానికి వేచి ఉండండి.. అంటూ మేకర్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచేస్తున్నారు. కార్తికేయ బ్యాట్ పెట్టుకొని పరుగులు పెడుతున్న స్టిల్‌ను షేర్ చేస్తూ.. అతడు పార్క్ నుండి తన అదృష్టాన్ని ఛేజ్ చేస్తూ వస్తున్నాడు. మిమ్మల్ని మీ సీట్ల అంచున ఉంచే రేసీ థ్రిల్లర్‌గా సినిమా ఉండబోతుందంటూ ఇప్పటికే లాంఛ్ చేసిన టైటిల్, ఫస్ట్ లుక్ పోస్టర్ నెట్టింట హల్ చల్ చేస్తోంది. తాజాగా ఈ మూవీ నుంచి సెట్ అయ్యిందే సాంగ్ అప్‌డేట్ అందించారు. ఈ పాటను రేపు ఉదయం 9:09 గంటలకు లాంఛ్ చేయబోతున్నట్టు ప్రకటించారు. ఇక మరోవైపు ఐశ్వర్యమీనన్‌కు బర్త్ డే విషెస్ తెలియజేస్తూ.. ఆమె ప్రజెంటేషన్ మీ మనసును దోచేయడం పక్కా అని రిలీజ్ చేసిన లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. యూవీ క్రియేషన్స్ సమర్పణలో యూవీ కాన్సెప్ట్ బ్యానర్‌లో వస్తోన్న ఈ మూవీలో కార్తికేయ యూనిక్ రోల్‌లో కనిపించబోతున్నాడని ఇన్‌సైడ్ టాక్. సాలిడ్ కంటెంట్‌తో వస్తోన్న ఫుల్ ఎంటర్‌టైనర్ మూవీలో మలయాళ భామ ఐశ్వర్యమీనన్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. హ్యాపీ డేస్ ఫేం రాహుల్ టైసన్ కీలక పాత్రలో నటిస్తున్నాడు. ఈ మూవీకి రాధన్ సంగీతం అందిస్తుండగా.. కపిల్ కుమార్ బీజీఎం సమకూరుస్తున్నాడు. ఆర్‌డీ రాజశేఖర్ సినిమాటోగ్రఫర్ కాగా.. పీ అజయ్ కుమార్ రాజు సహనిర్మాతగా వ్యవహరిస్తున్నారు.



## రవితేజ "మిస్టర్ బచ్చన్" అప్‌డేట్

మాస్ రాజా రవితేజ ప్రస్తుతం వరుస సినిమాలు చేస్తూ బిజీ గా వున్నారు.ధమాకా సినిమాతో సూపర్ హిట్ అందుకున్న రవితేజ ,వాల్తేరు వీరయ్య సినిమాతో మరో హిట్ ను అందుకున్నారు.అయితే ఆ తరువాత నటించిన రావణాసురుడు,టైగర్ నాగేశ్వరరావు సినిమాలు డిజాస్టర్ గా నిలిచాయి.అయితే రవితేజ నటించిన రీసెంట్ మూవీ "ఈగల్" కూడా ప్రేక్షకులను అంతగా ఆకట్టుకోలేదు..కానీ రవితేజ యాక్షన్ కు మాత్రం ప్రేక్షకుల నుండి అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ప్రస్తుతం రవితేజ నటిస్తున్న లేటెస్ట్ మూవీ 'మిస్టర్ బచ్చన్'. 'నామ్‌తో సునాహెూగా' అనేది ఈ సినిమా ట్యాగ్ లైన్. ఈ సినిమాలో రవితేజ సరసన భాగ్యశ్రీ బోర్సే హీరోయిన్ గా నటిస్తుంది. టాలీవుడ్ స్టార్ డైరెక్టర్ హరీశ్‌శంకర్ ఈ సినిమాను తెరకెక్కిస్తున్నాడు. పీపుల్ మీడియా ఫ్యాక్టరీ పతాకంపై టీజీ విశ్వప్రసాద్ సినిమాని ఎంతో గ్రాండ్ గా నిర్మిస్తున్నారు.మిస్టర్ బచ్చన్ మూవీ షూటింగ్ ఇటీవల దర్శకుడు హరీశ్‌శంకర్ ఈ సినిమాకు సంబంధించి మేజర్ టాకీ పార్ట్ షూటింగ్ ఉత్తరప్రదేశ్ మరియు హైదరాబాద్ లో పూర్తి చేశారు. ఇక సాంగ్స్ మాత్రమే బ్యాలెన్స్ వున్నాయి.సాంగ్స్ షూటింగ్ కోసం ఈ వారం చిత్రయూనిట్ అమెరికా వెళ్లనుందని సమాచారం. ప్రస్తుతం హరీశ్‌శంకర్ అమెరికాలోనే ఉన్నారని సమాచారం. లొకేషన్ సెర్చింగ్ కోసం ఆయన అక్కడ బసచేసినట్టు తెలుస్తున్నది.ఈ సినిమాకు మిక్కీ జె.మేయర్ మ్యూజిక్ అందిస్తున్నారు.

## రూమర్‌పై స్పందించిన దేవర బ్యూటీ



బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీ కపూర్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పని లేదు.అతిలోక సుందరి శ్రీదేవి కూతురిగా ఈ భామ హీరోయిన్ గా ఎంట్రీ ఇచ్చింది.తన అందం ,నటనతో బాలీవుడ్ లో ఈ భామ వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను ఎంతగానో మెప్పించింది.ప్రస్తుతం ఈ భామ వరుస సినిమాలతో బిజీబీజీగా వుంది.మ్యాన్ ఆఫ్ మాసెస్ జూనియర్ ఎన్టీఆర్ హీరోగా నటిస్తున్న దేవర చిత్రంతో ఆమె టాలీవుడ్?లో ఎంట్రీ ఇస్తున్నారు.ఈ చిత్రంలో పల్లెటూరి అమ్మయి తంగం పాత్రను ఆమె పోషిస్తున్నారు. గ్లోబల్ స్టార్ రాంచరణ్ తో కూడా జాన్వీ కలిసి నటించనున్నారు. రాంచరణ్ బుచ్చిబాబు కాంబోలో తెరకెక్కనున్న మూవీ "ఆర్సి 16 " లో జాన్వీ హీరోయిన్?గా నటించనున్నారు.బాలీవుడ్?లో ఈ భామ ప్రస్తుతం మిస్టర్ అండ్ మిసెస్ మహీ, ఉల్జాతో పాటు మరో మూవీ కూడా చేస్తుంది. ఇదిలా ఉంటే శిఖర్ పహారియాతో ఆమె ప్రేమలో ఉన్నారని కొంతకాలంగా రూమర్లు వస్తున్నాయి.జాన్వీ, శిఖర్ కలిసి ఎన్నోసార్లు బయట కనిపించారు. అయితే తిరుపతిలో శిఖర్ పహారియనాను జాన్వీ కపూర్ పెళ్లి చేసుకోనున్నారనే రూమర్ తెగ వైరల్ అయింది.ఆ రూమర్ పై తాజాగా జాన్వీ స్పందించారు.జాన్వీ కపూర్ ,శిఖర్ పహారియా వివాహం తిరుపతిలో జరగనుందంటూ ఓ ఫొటోను ఓ యూజర్ ఇన్‌స్టాగ్రామ్‌లో పోస్ట్ చేయడం జరిగింది.అయితే దీనికి జాన్వీ స్పందించారు. 'కుచ్ బీ' అంటూ ఆ పోస్ట్‌కు జాన్వీ కామెంట్ చేసారు. ఏదైనా రాసేస్తారా అని ఆమె మండిపడ్డారు. తన పెళ్లి గురించి వస్తున్న వార్తల్లో ఎలాంటి నిజం లేదని జాన్వీ తెలిపారు.

## ఫరియా హాట్ కామెంట్స్



జాతి రత్నాలు ఫేమ్ ఫరియా అబ్దుల్లా గురించి ప్రత్యేక పరిచయాలు అవసరం లేదు.. ఒక్క సినిమాతోనే ఇండస్ట్రీని ఓ ఊపు ఊపేసింది.. ఆ సినిమా సూపర్ హిట్ అవ్వడంతో ఆ తర్వాత వరుస సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇస్తూ వచ్చింది.ఈ క్రమంలోనే తాజాగా అల్లరి నరేష్ హీరోగా తెరకెక్కిన 'ఆ ఒక్కటి అడక్కు' చిత్రంతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది.. ఆ సినిమా మంచి హిట్ టాక్ ను సొంతం చేసుకుంది.. ప్రస్తుతం థియేటర్లలో దూసుకుపోతుంది..ఈ సినిమా ఒకవైపు మిక్స్డ్ టాక్ ను అందుకున్నా కూడా మరోవైపు కలెక్షన్లను కురిపిస్తుంది.. ఇక ఈ సినిమా సక్సెస్ టాక్ ను అయితే అందుకుంది.. ఇదిలా ఉండగా.. ఈ ముద్దుగుమ్మ తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్నది.. ఈ సందర్భంగా ఎన్నో విషయాలను అందరికీ చెప్పింది.. అలాగే తనకు పెళ్లిపై హెూప్ లేదు కానీ.. పిల్లలు మాత్రం కావాలంటూ చెప్పుకొచ్చింది.. ఇటీవల ఇంటర్వ్యూ లో పాల్గొన్న ఈమె మాట్లాడుతూ.. 'నా మ్యారేజ్ పైన నాకు హెూప్ కూడా లేదు. ఒకవేళ అయితే అవ్వోచ్చు. కానీ కచ్చితంగా నేను పెళ్లి చేసుకోవాలి అని అయితే నాకు లేదు. కానీ నాకు పిల్లలు అంటే మాత్రం చాలా ఇష్టం.. అయితే అమ్మ అవుతాను.. పెళ్లి గురించి ఆలోచించాలి అని చెప్పుకొచ్చింది.. అయితే తండ్రి బాధ్యతలు కూడా ఉండాలి. ఒక చైల్డ్‌ని తల్లీతండ్రి ఇద్దరు కలిసే పెంచాలి. దాంట్లో నాకు డౌట్ లేదు.. కానీ పెళ్లి అనేది ఆలోచించాలి అని చెప్పింది.. ఆ వీడియో కూడా సోషల్ మీడియాలో తెగ వైరల్ అవ్వడంతో నెటిజన్లు కామెంట్ల వర్షం కురిపిస్తున్నారు..

# కౌంటౌ డౌన్ మొదలైంది

-మొదటి పేజి తరువాయి

ఇలాంటి పరిస్థితుల్లో మీరేం చేయాలి? ఏపీలో కూడా ఎన్డీయే డబుల్ ఇంజిన్ సర్కారు తీసుకురావాలి. ఏపీలో ప్రజలు అనేక ఆకాంక్షలతో వైసీపీ ప్రభుత్వాన్ని తెచ్చుకున్నారు. కానీ వైసీపీ ప్రభుత్వం ప్రజల నమ్మకాలను వమ్ము చేసింది. విశ్వాస ఘాతుకానికి పాల్పడింది. పేదలను అభివృద్ధిలోకి తీసుకురాకుండా, మాఫియాను అభివృద్ధి చేసింది. వైసీపీ మంత్రులు గూండాయిజం చేస్తున్నారు, ఇక్కడొక రౌడీరాజ్యం నిర్మించడం మీరందరూ చూస్తున్నారు.

ఇక్కడ ఇసుక మాఫియా కారణంగా అన్నమయ్య డ్యాం కొట్టుకుపోయింది. దాదాపు 30 గ్రామాలు కొట్టుకుపోగా, 12 మంది మరణించారు. ఈ ఘటనతో నేను దిగ్భ్రాంతికి గురయ్యాను. ఇలాంటి మాఫియాలకు స్థానిక ప్రభుత్వం నుంచి మద్దతు లభిస్తోంది. ఈ సభ నుంచి మాఫియాకు చెబుతున్నా... మీ కౌంటౌ డౌన్ మొదలైంది. ఎన్డీయే ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇక్కడ ప్రతి మాఫియాకు తగిన రీతిలో చికిత్స చేస్తుంది. అవినీతికి పాల్పడిన ఒక్కొక్కరికి తగిన ట్రీట్ మెంట్ ఇవ్వడం ఖాయం.

ఇంటింటికీ స్వచ్ఛమైన తాగునీరు అందించాలన్నది మా సంకల్పం. కానీ ఇక్కడి ప్రభుత్వం జల్ జీవన్ మిషన్ కు సహకరించడంలేదు. పోలవరం ప్రాజెక్టు పట్ల ఈ ప్రభుత్వ వైఖరి ఎలా ఉందో మనం చూస్తున్నాం. రాయలసీమకు సాగునీటి సౌకర్యం కల్పించడంలేదు. ఎన్డీయే సర్కారు వస్తే ప్రాజెక్టులన్నీ త్వరితగతిన పూర్తి చేస్తాం. దృఢమైన ప్రభుత్వం ఉంటే దృఢమైన దేశం ఏర్పడుతుంది. ఇవాళ భారత్ శక్తిమంతంగా ఉందా, లేదా?

ఇక్కడ్నించి అనేకమంది ప్రజలు గల్ఫ్ దేశాల్లో ఉన్నారు. మనవారికి గల్ఫ్ దేశాల్లో గౌరవం పెరిగిందా, లేదా? విదేశాల్లో ఉన్న మన పౌరులకు ఎలాంటి కష్టం వచ్చినా, మేం వెంటనే పరిష్కరిస్తున్నాం. ఈ మధ్య ఖతార్ లో చిక్కుకున్న మన సోదరులను కాపాడగలిగాం. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉండుంటే ఇది సాధ్యమయ్యే పనేనా? కానీ మేం ఖతార్ నుంచి భారతీయులను సురక్షితంగా వెనక్కి తీసుకురాగలిగాం. ఇది ఎలా సాధ్యమైందంటే... ఎన్డీయే ఒక శక్తిమంతమైన ప్రభుత్వాన్ని తయారుచేసింది కాబట్టి. అందుకే



మీ ఓటు ఎన్డీయే కూటమికే వేయండి.

దేశాన్ని ముక్కలు చేయాలని కాంగ్రెస్ ఆలోచిస్తోంది. దేశ మూలాలను నాశనం చేయాలన్నది ఆ పార్టీ లక్ష్యం. భారతదేశం ఒక జాతి కాదు, విభిన్న జాతుల సమూహం అనేది ఆ పార్టీ సిద్ధాంతం. దేశ విభజనకు కారణమైన పార్టీ కాంగ్రెస్. ఉత్తరాది రాష్ట్రాలు, దక్షిణాది రాష్ట్రాలు అని విభజించి మాట్లాడుతున్నారు.

దేశంలో పారిశ్రామిక కారిడార్ల నిర్మాణానికి ఎన్డీయే ప్రభుత్వం పెద్దపీట వేస్తోంది. దేశంలో అనేక రకాలుగా ఎక్స్ ప్రెస్ హైవే లేన్లు నిర్మాణం అవుతున్నాయి. నంద్యాల-ఎర్రగుంట్ల రైల్వే లైన్ పనులు పూర్తయ్యాయి. కడప-బెంగళూరు మధ్య కొత్త రైల్వే లైనుకు ఆమోదం లభించింది. కడప ఎయిర్ పోర్టులో కొత్త టెర్మినల్ నిర్మాణంలో ఉంది. దక్షిణాది రాష్ట్రాలకు కూడా బుల్లెట్ రైలు రావాలని బీజేపీ ఆకాంక్షిస్తోంది.

రాయలసీమలో రైతుల జీవితాన్ని మార్చగలిగేది ఎన్డీయే ప్రభుత్వమే. రాబోయే ఐదేళ్లలో ఇక్కడ టమాటా, ఇతర కూరగాయల పంటల కోసం కోల్డ్ స్టోరేజి క్లస్టర్లు ఏర్పాటు చేస్తాం. పులివెందులలో అరటి ప్రాసెసింగ్ క్లస్టర్ ఏర్పాటు వల్ల రైతులకు, యువతకు లబ్ధి చేకూరుతుంది.

ఎన్డీయే కూటమి తరఫున ఏపీలో పోటీ చేస్తున్న అందరు అభ్యర్థులకు ప్రజలు ఓటేసి గెలిపించాలి. రాజంపేట లోక్ సభ స్థానానికి బీజేపీ అభ్యర్థిగా ఉన్న నా మిత్రుడు కిరణ్ కుమార్ రెడ్డికి, చిత్తూరు లోక్ సభ స్థానం టీడీపీ అభ్యర్థి ప్రసాదరావుకు, తిరుపతి లోక్ సభ స్థానం బీజేపీ అభ్యర్థిగా వరప్రసాద్ కు, కడప లోక్ సభ స్థానం టీడీపీ అభ్యర్థి భూపేశ్ రెడ్డికి మీరంతా ఓటేసి వారిని ఎంపీలుగా గెలిపించి ఢిల్లీకి పంపండి" అని ప్రధాని మోదీ పిలుపునిచ్చారు.

**మాఫియా కోసం జగన్ సర్కార్ పనిచేస్తోంది: ప్రధాని మోదీ**

పేదల వికాసం కోసం కాదు.. మాఫియా వికాసం వైసీపీ సర్కార్ పనిచేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ విరుచుకుపడ్డారు. ఆంధ్రప్రదేశ్‌లో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాల్సిన అవసరం ఉందని అభిప్రాయ పడ్డారు. అన్నమయ్య జిల్లా కలికిరిలో జరిగిన బహిరంగ సభలో ప్రధాని మోదీ మాట్లాడారు. ఐదేళ్లలో రైతులు ఎక్కువగా ఇబ్బందులు పడుతున్నారని వివరించారు. రాష్ట్రంలో మాఫియా రాజ్యం నడుస్తోందని.. వైసీపీ మంత్రులు గుండాగిరి చేస్తున్నారని విరుచుకుపడ్డారు. ఇక వారి ఆటలు సాగవని, వైసీపీ ప్రభుత్వానికి కౌంటౌ డౌన్ మొదలయ్యిందని చెప్పారు. పోలవరం ప్రాజెక్టు నిర్మించడానికి రాష్ట్ర ప్రభుత్వం ముందుకు రాలేదని విమర్శించారు. ప్రధాని మోదీకి తెలుగుదేశం పార్టీ యువ నేత నారా లోకేశ్ వెంకటేశ్వర స్వామి ప్రతిమను బహుకరించారు.

జల్ జీవన్ మిషన్‌కు జగన్ సర్కార్ సహకరించలేదని ప్రధాని మోదీ నిప్పులు చెరిగారు. శాండ్ మాఫియాతో అన్నమయ్య డ్యామ్ కొట్టుకుపోయిందని గుర్తుచేశారు. రాయలసీమలో అపార ఖనిజ సంపద ఉందన్నారు. పర్యాటక రంగానికి అవకాశం ఉందని ప్రధాని మోదీ వివరించారు. పులివెందులలో అరటి రైతుల కోసం క్లస్టర్స్ ఏర్పాటు చేస్తామని ప్రకటించారు. ఏపీకి బుల్లెట్ ట్రైన్ ఇస్తామని స్పష్టం చేశారు.

గత పదేళ్లలో చేపట్టిన మంచి పనులను కాంగ్రెస్ పార్టీ రద్దు చేస్తానని చెబుతోందని ప్రధాని మోదీ గుర్తుచేశారు. రామమందిర నిర్మాణంపై సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పును కూడా వెనక్కి తీసుకుంటానని చెబుతోంది. రామ మందిరానికి తాళం వేస్తానని అంటుందని ఆయన మండిపడ్డారు. కాంగ్రెస్ నేతలు దేశాన్ని విభజిస్తూ మాట్లాడుతున్నారు. గత పదేళ్లలో తమ ప్రభుత్వం చేపట్టిన పనులతో భారతదేశానికి గల్ఫ్ దేశాల్లో గౌరవం పెరిగిందని ప్రధాని మోదీ స్పష్టం చేశారు.

# నారా భువనేశ్వరి నా సోదరి...

-మొదటి పేజి తరువాయి

ఓటు బాలశౌరి(జనసేన)కి వేసి, ఎమ్మెల్యే ఓటు నాకు వేయండి అని వల్లభనేని వంశీ గన్నవరం ఓటర్లను అడుగుతున్నట్టు నాకు తెలిసింది. అయితే, ఓటర్లు ఆ సూచనను పాటించకూడదు. జనసేన పార్టీ కూడా కూటమిలో ఉన్నందున అది సమంజసం కాదు.

టీడీపీ వ్యవస్థాపకుడు నందమూరి తారకరామారావు అంటే నాకు చాలా ఇష్టం. ఎన్టీఆర్ పై అభిమానంతో ఆయన పాటలను కూడా నేను నా సినిమాల్లో పెట్టుకున్నాను. కానీ, అటువంటి మహనీయుడి కుమార్తె (నారా భువనేశ్వరి) గురించి వల్లభనేని వంశీ అసెంబ్లీలో మాట్లాడిన తీరు నాకు చాలా బాధ కలిగించింది. చంద్రబాబుతో, లోకేశ్ తో విభేదాలు ఉండడం వేరు... కానీ భువనేశ్వరి గారిని కించపరిచేలా మాట్లాడడం నాకు బాధ కలిగించింది. భువనేశ్వరి గారిని అంటే నా సోదరిని అన్నట్టే. మహిళలకు ఎంతో గౌరవం ఇచ్చే పార్టీ జనసేన. నాయకుల మధ్య ఎన్నో విభేదాలు ఉండొచ్చు... జగన్ తోనూ విభేదాలు ఉన్నాయి... కానీ వారి అర్ధాంగిని మాత్రం ఎప్పుడూ తప్పుగా మాట్లాడలేదు. వల్లభనేని వంశీకి జనసేన మద్దతుదారులు ఓటేస్తే... స్త్రీని అగౌరవపరిచిన వ్యక్తికి, మన సోదరిని అగౌరవపరిచిన వ్యక్తికి మనం మద్దతు తెలిపినట్టే. అక్కడెక్కడో జరిగింది మనకు కాదు కదా అనుకోవద్దు. ఒకచోట ఆడవాళ్లను అగౌరవపరిచన వాళ్లు ఎక్కడైనా ఆడవాళ్లను



అలాగే కించపరుస్తారు. అందుకే ఎన్నికల్లో సరైన వ్యక్తిని ఎంచుకోవడం చాలా ముఖ్యం" అని పవన్ కల్యాణ్ వివరించారు.

**మా ఇద్దరి మధ్య గొడవ అందంగా ఉంటుంది**

కృష్ణా జిల్లా గన్నవరం నియోజకవర్గం హనుమాన్ జంక్షన్ లో నిర్వహించిన వారాహి విజయభేరి సభకు జనసేనాని పవన్ కల్యాణ్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన ప్రసంగిస్తూ, ఏపీ దిశ దశ మార్చే ఎన్నికలు మే 13న రాబోతున్నాయని అన్నారు. గన్నవరం టీడీపీ అభ్యర్థిగా యార్లగడ్డ వెంకట్రావు, మచిలీపట్నం ఎంపీ స్థానం జనసేన అభ్యర్థిగా బాలశౌరి పోటీ చేస్తున్నారని వెల్లడించారు. వాళ్లిద్దరూ వైసీపీలో బానిసలుగా ఉండలేక ఆ పార్టీ నుంచి బయటికి వచ్చేశారని... వెంకట్రావు టీడీపీలో చేరారని, బాలశౌరి జనసేన పార్టీలో చేరారని వివరించారు. పైకి సున్నితంగానే కనిపించినా, కార్యకర్తలకు కష్టం వస్తే బాలశౌరి ఎంతో బలంగా నిలబడతారని, ఆ విషయం మొన్న మచిలీపట్నంలో స్పష్టమైందని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వేదికపైకి వచ్చిన దెందులూరు టీడీపీ అభ్యర్థి చింతమనేని ప్రభాకర్ గురించి ప్రత్యేకంగా ప్రస్తావించారు. తనకు బాగా ఇష్టమైన నాయకుడు చింతమనేని ప్రభాకర్ అని పవన్ వెల్లడించారు. ఆయనతో తాను గొడవ పెట్టుకున్నానని తెలిపారు.

"ఎవరు స్నేహితులు అవుతారు? గొడవ పెట్టుకున్న వాళ్లే స్నేహితులు అవుతారు. దెందులూరు నుంచి పవన్ కల్యాణ్ పోటీ చేస్తానంటే నేను గెలిపిస్తాను అని చెప్పిన వ్యక్తి చింతమనేని. అందుకు మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలుపుకుంటున్నాను. ఆయనతో గొడవ పెట్టుకోవడం కూడా నాకు అందంగా ఉంటుంది... ప్రేమ ఉన్న చోటే గొడవ ఉంటుంది. ఏమంటారు ప్రభాకర్ గారూ? మా ఇద్దరికీ ఆ సామరస్యం కుదిరింది. గొడవతో మొదలైన స్నేహం చాలా బలంగా ఉంటుందని చెబుతారు" అంటూ పవన్ వివరించారు.

# ప్రధానిపై ఏపీ కాంగ్రెస్ చార్జిషీట్ విడుదల

-మొదటి పేజి తరువాయి

ఆరోపించారు. కేంద్రంలో మోదీ పాలనలో ఏపీ తీవ్రంగా నష్టపోయి అన్నివిధాలుగా నాశనమైందని తీవ్ర విమర్శలు చేశారు. నాడు చంద్రబాబు, నేడు జగన్ కేంద్రంలోని బీజేపీకి అంటకాగుతూ విభజన చట్టంలో పేర్కొన్న హామీలను అమలుపరచడంలో విఫలమయ్యారని చెప్పారు. కుమారుడి కోసం చంద్రబాబు.. కేసుల భయంతో జగన్.. రాష్ట్ర ప్రయోజనాల కోసం బీజేపీని నిలదీసే ప్రయత్నం చేయలేదని ఆరోపించారు. గడిచిన రెండు పర్యాయాలు ఒక్కొక్కరితో దోస్తీ చేసిన బీజేపీ ఈసారి మాత్రం తెరపైన చంద్రబాబుతో, తెరవెనుక జగన్ తో చేతులు కలిపి సిగ్గుమాలిన రాజకీయం చేస్తున్నారని షర్మిల విమర్శించారు. "పదేళ్లుగా అన్నివిధాలుగా ఆంధ్రప్రదేశ్ వినాశనంలో ఇక్కడి పాలక, ప్రధాన ప్రతిపక్షాలతో కలిసి, కీలక పాత్ర పోషించిన మోదీ గారిపై, రాష్ట్రానికి సంబంధించి పది అతిముఖ్య వైఫల్యాలపై చార్జిషీట్ విడుదల చేశాము. మీ మన్ కీ బాత్ కాదు మోదీజీ, ఇది మా రాష్ట్ర ప్రజల మన్ కి బాత్, ఇది స్పష్టంగా ఘోషిస్తోంది మీరు నేరస్తులని" అంటూ ట్వీట్ చేశారు. ఆంధ్రప్రదేశ్ గడ్డ మీద అడుగుపెట్టిన ప్రతిసారీ రాష్ట్ర ప్రజలకు మోదీ క్షమాపణ చెప్పాల్సిందేనని షర్మిల పేర్కొన్నారు.

**పది అంశాలతో చార్జిషీట్.. ,**

పార్లమెంట్ సాక్షిగా ఆంధ్రప్రదేశ్ కు ప్రత్యేక హోదా అని హామీ ఇచ్చారు.. ఆ తర్వాత మాట మార్చి మా రాష్ట్రానికి వెన్నుపోటు పొడిచారు. జగన్ రివర్స్ టెండరింగ్ ను అడ్డుకోకపోగా పోలవరం ఎత్తు తగ్గించే కుట్రలు చేస్తూ ప్రాజెక్టు వినాశనానికి నాంది పలికారు. నాడు మీరు భూమి పూజ చేసిన 'అమరావతి' పదేళ్ల తర్వాత కూడా నేటికీ



నిర్మాణం పూర్తికాలేదు. ప్రజా పోరాటాలు, ప్రాణత్యాగాల ద్వారా సాధించుకున్న విశాఖ ఉక్కును అమ్మేద్దామని ప్రయత్నిస్తూ మళ్లీ విశాఖపై దొంగ ప్రేమను ఒలకబోస్తున్నారు. విభజన చట్టంలో కాంగ్రెస్ ఇచ్చిన హామీలు.. కడప స్టీల్ ప్లాంట్, విశాఖ రైల్వే జోన్ తదితర హామీలను అమలు చేయకుండా ఏపీకి తీరని అన్యాయం చేశారు. మీ దత్తపుత్రుడు మద్యం సిండికేటు నడుపుతూ కల్తీ మద్యంతో మనుషుల ప్రాణాలు తీస్తున్నా మీలో చలనం లేదు. ఢిల్లీలో కేజ్రీవాల్ ను అరెస్టు చేశారు కానీ ఏపీలో ఎలాంటి చర్యలు తీసుకోలేదేం? దేశంలో ఎస్సీ ఎస్టీల రిజర్వేషన్లను అంతం చేయడానికి ప్రయత్నిస్తున్నారు.. రాష్ట్రంలో దళితులపై దాడులు జరుగుతున్నా, మహిళలపై అత్యాచారాలు జరుగుతున్నా పట్టించుకోవడంలేదు. ఫిర్యాదులపై ఉలుకూ పలుకు లేకుండా ఏపీ సర్కారును ప్రశ్నించకుండా, చర్యలు తీసుకోకుండా మౌనం వహిస్తున్నారు. ఇసుక, మద్యం, ఖనిజాలు, అక్రమ కాంట్రాక్టులు, దొడ్డిదారిలో ఏపీ సర్కారు చేస్తున్న అప్పులపైనా ఎలాంటి హెచ్చరికలూ లేవు. రాష్ట్రంలో అవినీతి రాజ్యమేలుతున్నా కేంద్రం నుంచి ఎలాంటి చర్యలు తీసుకోవడంలేదు. అవినాశ్ రెడ్డిని అరెస్టు చేసేందుకు కర్నూలు వచ్చిన సీబీఐ బృందం.. శాంతిభద్రతల సమస్య పేరుతో వెనుదిరిగినా కేంద్ర ప్రభుత్వం మిన్నకుండిపోవడం యావత్ దేశానికే అవమానం. దేశంలో ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామంటూ మాటిచ్చి, అధికారంలోకి వచ్చిన తర్వాత ఆ హామీనే మరిచిపోయారు. నిరుద్యోగులను ఘోరంగా మోసం చేశారు.

## ఏబీ వెంకటేశ్వరరావుకు ఊరట...

ఏపీ ఇంటెలిజెన్స్ మాజీ చీఫ్ ఏబీ వెంకటేశ్వరరావుకు క్యాట్ (కేంద్ర పరిపాలనా ట్రైబ్యునల్) ఊరట కలిగించింది. ఆయనను ఏపీ ప్రభుత్వం రెండోసారి సస్పెండ్ చేస్తూ ఇచ్చిన ఉత్తర్వులను క్యాట్ కొట్టివేసింది. ఏబీ వెంకటేశ్వరరావుపై సస్పెన్షన్ ఎత్తివేయాలం టూ ఏపీ ప్రభుత్వాన్ని ఆదేశించింది. ఆయనను వెంటనే



విధుల్లోకి తీసుకోవాలని, సర్వీస్ పరంగా ఆయనకు రావాల్సిన బకాయిలు చెల్లించాలని క్యాట్ స్పష్టం చేసింది. ఈ సస్పెన్షన్ చట్ట విరుద్ధమని, ఈ విషయంలో సుప్రీంకోర్టు చెప్పిన తర్వాత కూడా మరోసారి సస్పెండ్ చేయడం ఒక ఉద్యోగిని వేధించడం కిందికే వస్తుందని క్యాట్ అభిప్రాయపడింది. గత టీడీపీ ప్రభుత్వ హయాంలో నిఘా విభాగం అధిపతిగా పనిచేసిన కాలంలో ఏబీ వెంకటేశ్వరరావు అవినీతికి పాల్పడ్డారని వైసీపీ సర్కారు ఆరోపించి సస్పెండ్ చేసింది. ఇజ్రాయెల్ నుంచి నిఘా పరికరాల కొనుగోలులో అవినీతికి పాల్పడ్డారన్నది ఆయనపై ఆరోపణ. అయితే ఆయన సుప్రీంకోర్టు వరకు వెళ్లి న్యాయ పోరాటం చేసి గెలిచారు. దాంతో ప్రభుత్వం ఆయనను ప్రింటింగ్, స్టేషనరీ, స్టోర్స్ విభాగం కమిషనర్ గా నియమించింది. ఈ నియామకం 2022లో జరగ్గా... కేవలం రెండు వారాల వ్యవధిలోనే ప్రభుత్వం ఆయనను మళ్లీ సస్పెండ్ చేసింది. తనను రెండోసారి సస్పెండ్ చేసిన నేపథ్యంలో, ఏబీ వెంకటేశ్వరరావు మరోసారి న్యాయ పోరాటం ప్రారంభించారు. క్యాట్ ను ఆశ్రయించడంతో, ఇటీవల వాదనలు ముగియగా, తీర్పును క్యాట్ రిజర్వ్ లో ఉంచింది. నేడు ఏబీ వెంకటేశ్వరరావుకు అనుకూలంగా తీర్పు వెలువరించింది.

## యువతను నిర్వీర్యం చేసేశారు

-మొదటి పేజి తరువాయి

పెడతామని చంద్రబాబు చెప్పారు. నరేంద్రమోదీ మళ్లీ మూడోసారి ప్రధానమంత్రి కావడం ఖాయమని, ఆంధ్రప్రదేశ్ పునర్నిర్మాణంలో కేంద్రం సహకారం చాలా కీలకమని బాబు వెల్లడించారు. జగన్ పరిపాలనకు ఏపీ ప్రజలు భయపడిపోయారని, జగన్ పాలనలో రాజకీయ నాయకులు గానీ, సామాజిక కార్యకర్తలు గానీ పనిచేసే పరిస్థితి లేదని చెప్పారు. జగన్ పరిపాలన తెలుగు జాతి మనుగడకే ప్రశ్నార్థకంగా మారిందని ఆరోపించారు. ఆంధ్రప్రదేశ్ లో ఉద్యోగులు సైతం పనిచేసే పరిస్థితి లేదన్నారు. ఇటీవల జరిగిన పోస్టల్ ఓటింగ్ లో ప్రభుత్వ వ్యతిరేకత వారిలో స్పష్టంగా కనిపించిందన్నారు. వైసీపీ తరఫున పోటీచేసి గెలిచిన ఎంపీ రఘురామ కృష్ణరాజును జగన్ ప్రభుత్వం చాలా ఇబ్బంది పెట్టిందని ఇన్నేళ్ల దేశ ప్రజాస్వామ్య చరిత్రలో ఒక ఎంపీని ఆ విధంగా ఇబ్బందులు పెట్టడం ఏ ప్రభుత్వమూ చేయలేదని చంద్రబాబు తెలిపారు. ఆయనపై తప్పుడు కేసులు పెట్టి పోలీస్ స్టేషన్లో ఆయనను టార్చర్ చేయడాన్ని ఒక ముఖ్యమంత్రి చూడటం దేశంలో ఎక్కడా జరగలేదని చంద్రబాబు వివరించారు. జగన్ తన ఐదేళ్ల పాలనలో 13 లక్షల కోట్ల రూపాయలను అప్పులు చేయడమే కాకుండా రాష్ట్రంలోని సచివాలయాలను, కలెక్టరేట్లను, ఆసుపత్రులను, రైతు బజార్లను కూడా తాకట్టు పెట్టేశారని చంద్రబాబు చెప్పారు. రాష్ట్రంలో సంపద సృష్టించే మార్గాలన్నింటినీ జగన్ పూర్తిగా మూసి వేశారని ఆరోపించారు. తాను అధికారంలోకి వస్తే సంపదను సృష్టించి రాష్ట్ర ఆదాయాన్ని పెంచుతానని చంద్రబాబు ధీమా వ్యక్తం చేశారు. ప్రభుత్వానికి వచ్చిన ఆదాయంతో ప్రజల సంక్షేమం కోసమే ఖర్చుపెడతానని చంద్రబాబు చెప్పారు.

## విదేశాలకు వెళ్లాలి... అనుమతి ఇవ్వండి

ఏపీ సీఎం జగన్ త్వరలోనే బ్రిటన్, స్విట్జర్లాండ్, ఫ్రాన్స్ దేశాలకు వెళ్లనున్నారు. ఈ మేరకు విదేశాలకు వెళ్లేందుకు అనుమతి ఇవ్వాల్సిందిగా ఆయన హైదరాబాదులోని సీబీఐ కోర్టుకు దరఖాస్తు చేసుకున్నారు. అక్రమాస్తుల అభియోగాల నేపథ్యంలో సీఎం జగన్ పై అనేక సీబీఐ కేసులు ఉండడం తెలిసిందే. ప్రస్తుతం ఆయన షరతులతో కూడిన బెయిల్ పై బయట ఉన్నారు. అనుమతి లేకుండా దేశం విడిచి వెళ్లరాదని కోర్టు బెయిల్ షరతుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో, తాను విదేశాలకు వెళ్లేందుకు వీలుగా బెయిల్ నిబంధనలు సడలించాలని సీబీఐ కోర్టును కోరారు. సీఎం జగన్ పిటిషన్ ను విచారణకు స్వీకరించిన నాంపల్లి సీబీఐ న్యాయస్థానం... కౌంటర్ దాఖలు చేయాలంటూ సీబీఐని ఆదేశించింది. అనంతరం తదుపరి విచారణను రేపటికి వాయిదా వేసింది. కాగా, ఈ నెల 17 నుంచి జూన్ 1 మధ్యన తాను విదేశాలకు వెళ్లాల్సి ఉందని సీఎం జగన్ తన దరఖాస్తులో పేర్కొన్నారు.

## మా అక్కలు ఎన్ని ఇబ్బందులు పెట్టినా నిలబడతా: వైఎస్ అవినాష్




**వైఎస్సార్:** టీడీపీ అధినేత చంద్రబాబు కుట్రలో సునీత, షర్మిల పావులుగా మారారు. వీరితో పోరాడే శక్తిని ప్రజలే నాకు ఇస్తారని అన్నారు వైఎస్సార్‌సీపీ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి. ప్రతీరోజు నన్ను తిట్టడమే పనిగా పెట్టుకుని పచ్చ మీడియాకు వత్తాసు పలుకుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కాగా, వైఎస్ అవినాష్ రెడ్డి బుధవారం ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా అవినాష్ రెడ్డి మాట్లాడుతూ.. 2021 తర్వాత చంద్రబాబు కుట్రలో సునీత, షర్మిల పావులుగా మారారు. ఉదయం లేచినప్పటి నుంచి రాత్రి పడుకునే వరకు నోటికి ఎంత మాట వస్తే అంత వరకు తిట్టడమే పనిగా పెట్టుకున్నారు. వాళ్లు అలా మాట్లాడుతుంటే కోపం కంటే ఎక్కువగా బాధేస్తోంది. వాళ్లే నన్ను టార్గెట్ చేస్తున్నారు. రెండున్నరేళ్లు ఎవరూ మాట్లాడలేదు. వాచ్‌మెన్ రంగన్నకు నార్కో అనాలసిస్ టెస్ట్ చేసినా ఏమీ మాట్లాడలేదు. రెండున్నరేళ్ల తర్వాత రంగన్న మాట్లాడుతున్నాడు. ఓవైపు తానే చంపానని చెబుతున్న దస్తగిరి గురించి వీరద్దరూ ఏమీ అనడం లేదు. అతను ఇప్పుడు ఎమ్మెల్యేగా పోటీ చేసి బయట తిరుగుతున్నాడు. అన్నీ తప్పుడు వాంగ్మూలాలు, తప్పుడు మాటలు చెబుతున్నారు. వైఎస్ భాస్కర్ రెడ్డి అందరికీ అందుబాటులో ఉండి ఏ పని కావాలన్నా చేసే వ్యక్తి. అలాంటి వ్యక్తిని జైల్లో పెట్టించారు. నా తప్పు లేకపోయినా నన్ను ఇబ్బంది పెడుతున్నారు. ఎవరెన్ని ఇబ్బందులు పెట్టినా గట్టిగా నిలబడతాం. మీ అందరి మద్దతుతో గెలిచి తీరుతాను. ఇప్పుడు తిట్టిన వాళ్లే మళ్లీ క్షమాపణలు చెప్పాలి.. అది నేను వినాలి. వివేకం చిన్నాన్నను చంపిన వాస్తవం వెలుగులోకి వస్తుంది. ఈ కుట్రలు ఎవరో చేశారో తప్పకుండా బయటకు వస్తుంది. దివంగత వైఎస్సార్ తాను బ్రతికినంత కాలం.. టీడీపీ, ఈనాడుతో పోరాడారు. అటువంటి వారితో ఇప్పుడు వీరిద్దరూ చేతులు కలిపారు. మీరు వాళ్ల వారసులా.. లేక వైఎస్సార్ వారసులా?. నన్ను కనుమరుగు చేయాలంటే దేవుడు ఒప్పుకోడు. మా అక్కలతో పోరాడే శక్తిని ప్రజలే ఇస్తారు. వైఎస్సార్‌సీపీ ఓట్లు చీల్చి టీడీపీకి లబ్ధి చేకూర్చాలనేది షర్మిలకు కాంగ్రెస్ పెట్టిన టాస్క్. ప్రజలు అన్నీ గమనిస్తున్నారు. ఎవరిది నాటకమో.. ఎవరు నిజమో ప్రజలే నిర్ణయిస్తారు అని కామెంట్స్ చేశారు.

Printed, Published & Owned by SIRIKONDA MARIA, Printed at Sai Sree Offset Printers, # 7-17-166, 3rd line, Srinagar, Guntur - 522002 and Published from : H. No. 25-17-343/18, 60 Feet Road, Srinivasa Thota, Guntur - 522004, Andhra Pradesh. Editor : SIRIKONDA MARIA, RNI No. APTEL/2014/57702. E-mail : voodayam2007@gmail.com Cell : 9247698676.